www.jagritiweekly.com
సంపుటి : 77 సంచిక : 41 పుటలు : 52

# జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు శ్రావణ శుద్ధ దశమి
04-10 ఆగస్ట్ 2025
వెల : ₹20/-

BMS 70
విశ్వాన్ని ఐక్యం చేసే శ్రమశక్తి నిర్మాణం
1955 - 2025

26లో..



నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి కూటమితో కలసి కృషి చేద్దాం!



బీజేపీకి అవకాశం ఇవ్వండి, తెలంగాణ రాష్ట్రాన్ని మార్చండి!

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బీజేపీ శాఖల కొత్త అధ్యక్షులతో ముఖాముఖి..

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# బృహదీశ్వరుని సన్నిధిలో..













ప్రధాని నరేంద్ర మోదీ జులై 27న తమిళనాడులోని గంగైకొండ చోళపురంలో బృహదీశ్వర దేవస్థానాన్ని సందర్శించారు







# నాగపంచమినాడే దర్శనమిచ్చే నాగచంద్రేశ్వరుడు



మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో కొలువైన నాగచంద్రేశ్వరుడు ప్రతియేటా అత్యంత పవిత్రమైన నాగపంచమి రోజున మాత్రమే భక్తులకు దర్శనమిస్తాడు. ఈ ఏడాది జులై 29న నాగపంచమి వచ్చింది. మూలవిరాట్టును దర్శించుకోవడానికని నాలుగు లక్షలకు పైగా భక్తులు ముందు రోజునే నాగచంద్రేశ్వర మందిరానికి చేరుకున్నారు. భారీగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తమ వంతు కోసం వేచి ఉన్నారు. నాగపంచమి రాగానే ఆబాలగోపాలం అత్యంత భక్తిశ్రద్ధలతో మందిరంలోకి అడుగుపెట్టారు. మూలవిరాట్టును మనసారా కొలుచుకున్నారు. అభిషేకాలు చేశారు. ముడుపులు చెల్లించుకున్నారు. 'వచ్చే ఏడాది నాగపంచమికి నీ దర్శన భాగ్యాన్ని మాకు కలిగించు నాగచంద్రేశ్వరా!' అని వేడుకుంటూ స్వస్థలాలకు తిరుగుముఖం పట్టారు.





Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | 9959991304 |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

**బ్యాంకు ఖాతా వివరాలు**

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

**జూ**లై 28న పార్లమెంట్ ప్రాంగణం ఓ విచిత్ర సన్నివేశానికి వేదికయింది. అఖిల భారత ఇమామ్‌ల సంఘం అధ్యక్షుడు మౌలానా సాజిద్ రషీద్ చేసిన వ్యాఖ్యలు ఇందుకు తెర లేపాయి. ఆ వ్యాఖలు నీచమైనవి. అత్యంత వివాదాస్పదమైనవీ కూడా. సమాజ్‌వాదీ పార్టీ నుంచి మెయిన్‌పురి లోక్‌సభ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న డింపుల్ యాదవ్‌ను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలవి. సాజిద్ రషీద్ ఆ వ్యాఖ్యలు ఎందుకు చేశాడు? జూలై 24 ప్రాంతంలో సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుతం కనౌజ్ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న అఖిలేశ్ యాదవ్ పార్లమెంట్ భవనానికి సమీపంలో ఉన్న మసీదుకు డింపుల్‌తో కలసి వెళ్లాడు. ఆ ఇద్దరు భార్యాభర్తలన్న సంగతి తెలిసిందే. కానీ డింపుల్ మసీదులో ప్రవేశించినప్పుడు కూడా తల మీద ముసుగు వేసుకోకపోవడం సాజిద్ రషీద్‌కు తీవ్ర ఆగ్రహమే తెప్పించింది. అక్కడితో ఆగితే అతడు వివాదాస్పద మౌల్వీ ఎందుకవుతాడు? 'ఆమె వీపు భాగం (ఫోటోలు లేదా వీడియోలో) చూడండి! అనాచ్ఛాదితంగా ఉంది.' అని కూడా నోరు పారేసుకున్నాడు. నిజానికి ఫోటోలో ఆమె వేషధారణ ఈ మౌల్వీ చెప్పినంత విపరీతంగా ఏమీ లేదు. ఆ వేషధారణ కూడా ఇస్లాంకు పూర్తి వ్యతిరేకం అని ప్రకటించాడు. ఏదో ఒక మూల కూర్చుని మత నిబంధనలు వల్లించే క్రమంలో అతడు ఈ మాటలు అనలేదు. ఒక టీవీ చానెల్‌లో జూలై 27న జరిగిన చర్చలో ఎలుగెత్తి చాటాడు. తన వ్యాఖ్యలకు కట్టుబడే ఉన్నానని మరునాడు కూడా సవాలు విసిరాడు. అది స్త్రీ జాతి గౌరవ ప్రతిష్టల మీద విసిరిన సవాలేనన్నది మరచిపోరాదు. చీమూ, నెత్తురు కాస్తయినా ఉంటే ఇలాంటి వ్యాఖ్యలు చేసినవాడు ఎవడైనా వాడి పట్ల జనం కనీస నిరసన వ్యక్తం చేయాలి.

చాలామంది ఎంపీలు పార్లమెంట్ బయటకు వచ్చి ప్లకార్డులు పట్టుకుని సాజిద్ రషీద్ వ్యాఖ్యలకు తీవ్ర నిరసన ప్రకటించారు. వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్త్రీ గౌరవమర్యాదలకు భంగం కలిగిస్తే సహించబోమని హెచ్చరించారు. అయితే ఆ ఎంపీలందరూ ఎన్డీయేకు చెందినవారు కావడమే అసలు విషయం. ఇండీ కూటమిలో భాగస్వామి సమాజ్‌వాదీ పార్టీ. కానీ ఆ కూటమి మాత్రం సాజిద్ రషీద్ మనసు

**శాలివాహన 1947 శ్రీ విశ్వావసు శ్రావణ శుద్ధ దశమి**

## లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం

**నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి కూటమితో కలసి కృషి చేద్దాం!**

**బీజేపీకి అవకాశం ఇవ్వండి, తెలంగాణ రాష్ట్రాన్ని మార్చండి!**

6లో



ప్రత్యేక వ్యాసం

**మానవాళి నడుమ ఏకాత్మ బంధం**

20లో

ఆధ్యాత్మికం

**'విశ్వమాత' విశిష్ట వ్రతం**

22లో



# జాగృతి

## సంపాదకీయం

నొప్పించే పనేదీ పెట్టుకోలేదు. ఇండీ కూటమి కూడా ఖాళీగా లేదు. బిహార్‌లో ఓటర్ల జాబితాల సవరణ, ఓటర్ల తొలగింపు మీద పార్లమెంట్ ప్రాంగణంలోనే నిరసన ప్రదర్శన చేస్తోంది. ఎన్నికల కమిషన్‌ను విమర్శించే పనిలో తలమునకలై ఉంది. వీళ్లంతా మకర ద్వారం దగ్గర నిరసన కార్యక్రమంలో నిమగ్నమై పోయారు. అటు ఎన్డీయే, ఇటు ఇండీ కూటమి కూడా ఒకే సమయంలో నిరసనలకు దిగడంతో కాస్త ఉద్రిక్త వాతావరణం కూడా కనిపించింది.

లక్నో పోలీసులు సాజిద్ రషీద్ మీద కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో కొందరు సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలు కూడా తమకు అంతో ఇంతో చీమూ

## బుజ్జగింపు బురద

నెత్తురు ఉన్నాయని నిరూపించుకుంటూ కాస్త ఆవేశపడ్డారు. ఇంతకీ ఇండీ కూటమి బిహార్ ఓట్ల తొలగింపు నిరసన కార్యక్రమంలోనే అఖిలేశ్ కూడా ఉన్నాడు. అయితే సాజిద్ రషీద్ మనసు నొప్పించడం ఆయనకి ఏమాత్రం ఇష్టం లేదు. తన భార్య వీపు భాగం అనాచ్ఛాదితంగా ఉందంటూ టీవీ చానల్‌లో నీచమైన వ్యాఖ్యలు చేసినా ఈ వీర విక్రమ సెక్యులరిస్టు చలించలేదు. ఆయనకు తగ్గ ఇల్లాలు డింపుల్. ఇద్దరిదీ సరైన సెక్యులర్ జోడీ. సాజిద్ వ్యాఖ్యల గురించి ఏమీ మాట్లాడకుండా, ఆపరేషన్ సిందూర్ గురించి వెల్లడించిన మహిళా సైనికాధికారిపై బీజేపీ సభ్యుడు చేసిన వ్యాఖ్యను మొదట వారు గుర్తు చేసుకుంటే మంచిదని డింపుల్ మౌల్వీ పట్ల పెద్ద మనసే ప్రదర్శించారు. కానీ సమాజ్‌వాదీ మహిళా ఎంపీ ఇక్రా హసన్ మాత్రం సరిగా స్పందించారు. ఇలాంటి వ్యాఖ్యలు దారుణమనీ, ఆ మౌల్వీపై చర్యలు తీసుకోవాలనీ ఒక ప్రకటన అయినా ఇచ్చారు. మహిళల వస్త్రధారణ మీద వ్యాఖ్యలు చేయడం సరికాదనీ, ఇలాంటి వ్యాఖ్యలు చేసినవారు సామాజిక బహిష్కరణ ఎదుర్కొనాలనీ హెచ్చరించారు. సాజిద్ వ్యాఖ్యపై పోలీసులకు ఫిర్యాదు చేసిన పర్వేశ్ యాదవ్ అనే వ్యక్తి, ఇది ఆ మౌల్వీ జాతి వ్యతిరేక ధోరణికి నిదర్శనమని తీవ్రంగానే విమర్శించారు. ఆ వ్యాఖ్యలు మహిళల గౌరవ ప్రతిష్ఠలను దిగజార్చేవి మాత్రమే కాదు, దేశ సమైక్యతకు, శాంతిభద్రతలకు భంగకరమని పర్వేశ్ అభిప్రాయపడ్డారు. అయినా ఎఫ్ఐఆర్ దాఖలు చేసే సమయంలో సాజిద్, తన వ్యాఖ్యలలో ఎలాంటి దోషం లేదనే ప్రకటించాడు. అఖిలేశ్ బృందంతోటే మసీదుకు వచ్చిన మరో సమాజ్‌వాదీ ఎంపీ మొహిబ్బుల్లా నద్వీ, నాయకుడి ఎదుట 'చేతులు కట్టుకుని బానిసలా' కూర్చోవడం కూడా సాజిద్‌కు ఏమాత్రం నచ్చలేదు. సమాజ్‌వాదీ బృందానికి మసీదులో తేనీరు ఇవ్వడం ఇస్లాంకు వ్యతిరేకంగానే పరిగణించారు.

నిజానికి డింపుల్ మీద సాజిద్ చేసిన వ్యాఖ్యలు ఓ వివాదానికి పరాకాష్ట. అఖిలేశ్, డింపుల్, ఇంకొందరు సమాజ్‌వాదీ ఎంపీలు కలసి జూలై 24 ప్రాంతంలో ఆ మసీదుకు వెళ్లి మంతనాలు జరపడం గురించి ఎందరో మౌల్వీలు ఆలస్యం లేకుండా దుమ్మెత్తి పోశారు. మసీదులు రాజకీయ కార్యకలాపాలకు ఉన్నాయా అంటూ మండిపడ్డారు. కాబట్టి ముస్లింల ఓట్లు కావాలంటే వాళ్లు కూర్చోమంటే కూర్చోవాలి. కూర్చోమన్నట్టు కూర్చోవాలి కూడా. ఓట్లు కావాలంటే వాళ్లు చేయమన్న ప్రతి విన్యాసం చేయాలి. విన్యాసాలు చేస్తాం, వాళ్లు తమ స్త్రీలని ఏమన్నా పడతాం అన్న ధోరణిలోనే అఖిలేశ్ ప్రవర్తించారు. ఇదీ భారత్‌లో సెక్యులరిజం అసలు రూపం. ఆ పార్టీకి చెందిన ఇక్రా హసన్‌ను చూసి డింపుల్ నేర్చుకోవాలని సాజిద్ అన్నాడు కానీ, నిజానికి ఇక్రాను చూసి అఖిలేశ్ యాదవ్ నేర్చుకోవలసిందే ఎక్కువ. మతమేదైనా స్త్రీని అవమానించడం కుసంస్కారమని ఇక్రా గ్రహించారు. కానీ అఖిలేశ్ బుజ్జగింపు మత్తులో కాస్త కూడా విజ్ఞత చూపలేకపోయాడు. ★

4 ఆగస్ట్ 2025, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



38లో

కథ

**ముంచెత్తే ముప్పు**

– మీనాక్షి శ్రీనివాస్





| | | |
|---|---|---|
| బీఆర్ఎస్ విలీన రాజకీయాలు!? (తెలంగాణ) | - | 16 |
| ఆశనిరాశల నడుమ ఖరీఫ్ సాగు (ఆంధ్రప్రదేశ్) | - | 18 |
| సుంకాలకు పాతర.. అవకాశాల జాతర..! (అంతర్జాతీయం) | - | 24 |
| విశ్వాన్ని ఐక్యం చేసే శ్రమశక్తి నిర్మాణం (ప్రత్యేక వ్యాసం) | - | 26 |
| కులగణనపై కాంగ్రెస్ కాకి లెక్కలు (చర్చ) | - | 29 |
| పంటలకు శాశ్వత మిత్రుడు పరాశరుడు (గళమెత్తిన గతం) | - | 32 |
| స్వతంత్రత.. నిబద్ధత (మహిళ) | - | 34 |
| 'భారతీయతకు ఆటపట్టు ఆలయం' (కళ) | - | 44 |
| క్రీడావ్యవస్థ ప్రక్షాళనకు బిల్లు...! (క్రీడ) | - | 43 |
| హైందవ ధర్మ రక్షకుడి కథతో 'హరిహర వీరమల్లు' (సినిమా) | - | 50 |



ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి సాధించిన చరిత్రాత్మక విజయం తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలైంది. ఈ కీలక సమయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ బాధ్యతలు స్వీకరించారు. కేంద్రంలోని ఎన్డీయే కూటమిలో ప్రధాన పాత్ర వహిస్తున్న, రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న పార్టీకి అధ్యక్షుడిగా, ఆయన ముందు అనేక సవాళ్లు, అవకాశాలు ఉన్నాయి. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని పెంపొందించడం, వైఎస్ఆర్ సీపీ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులను పునరుద్ధరించడం, విశాఖ, అమరావతి వంటి కీలక ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు సాధించడం వంటి అంశాలపై ఆయన దృష్టి సారించనున్నారు. ఈ నేపథ్యంలో, పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడం, సంస్కృతి, భాషా పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం, కూటమి ప్రభుత్వంలో ఒక కీలక భాగస్వామిగా ఆయన ఎలా వ్యవహరించబోతున్నారు వంటి అంశాలపై కొత్త అధ్యక్షునితో జరిపిన ప్రత్యేక ముఖాముఖి ఇది.

# నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి కూటమితో కలసి కృషి చేద్దాం!

వివరాలు 12లో



## పెహల్గావ్ ఉగ్ర దాడి సూత్రధారి హతం

పెహల్గావ్ ఉగ్రదాడిలో ప్రత్యక్షంగా పాల్గొనడంతో పాటు దాడికి సూత్రధారిగా వ్యవహరించిన సులేమాన్‌ను భద్రతాబలగాలు జమ్మూకశ్మీర్‌లో మట్టుపెట్టాయి. జులై 28న శ్రీనగర్‌కు సమీపంలో భద్రతాబలగాలకు, టెర్రరిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు టెర్రరిస్టులు హతమయ్యారు. వారిని అబూ హమ్జా అలియాస్ హ్యారిస్, సులేమాన్ అలియాస్ హసీమ్ ముస్సా సులేమాన్‌గా గుర్తించారు. ఉగ్రదాడికి పాల్పడినవారిలో యాసిర్ కూడా ఉన్నాడని భద్రతావర్గాలు వెల్లడించాయి. టెర్రరిస్టుల ఏరివేత కోసం చేపట్టిన ఈ కార్యక్రమానికి ఆపరేషన్ మహదేవ్ అని నామకరణం చేశారు. ఆపరేషన్ మహదేవ్‌ను సైన్యం, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టారు. లష్కరే తోయిబా టెర్రరిస్టు అయిన సులేమాన్ పాకిస్తాన్ సైన్యంలో పని చేశాడు. సులేమాన్ గురించి సమాచారం ఇచ్చినవారికి రూ.20 లక్షల రివార్డు ఇస్తామని జమ్మూకశ్మీర్ పోలీసులు ప్రకటించారు. ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారం మేరకు హర్వాన్‌లోని ముల్నార్ అటవీ ప్రాంతం వద్ద ఆపరేషన్ మహదేవ్ చేపట్టిన బలగాలకు టెర్రరిస్టుల ఆచూకీ తెలిసింది. అదే సమయంలో అప్రమత్తమైన ముష్కరులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో పరస్పర కాల్పుల్లో ముగ్గురు టెర్రరిస్టులు హతమయ్యారని సైనిక వర్గాలు వెల్లడించాయి. సంఘటనాస్థలి నుంచి కార్బన్, ఏకే-47 రైఫిళ్లను, 17 రైఫిల్ గ్రనేడ్‌లను స్వాధీనం చేసుకున్నారు.

భారతీయ జనతాపార్టీ వ్యక్తుల ఆధారంగా కాకుండా, సిద్ధాంతం ఆధారంగా నడిచే దేశంలోనే అతి పెద్ద పార్టీ అని అందరికీ తెలుసు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసేవాళ్లకు, నిబద్ధతతో ఉండేవాళ్లకు సముచిత స్థానం కల్పించే పార్టీ. ఆ పరంపరలోనే తెలంగాణ కమల దళపతిగా నారపరాజు రాంచందర్‌రావు  అవకాశం పొంది, బాధ్యతలు స్వీకరించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకుడిగా రాజకీయ జీవితం ఆరంభించి, బీజేపీలో పలు పదవులను నిర్వహించి, శాసనమండలి వరకు వెళ్లిన రాంచందర్‌రావు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడు తెలంగాణలో కీలక రాజకీయ పరిస్థితులు ఉన్నాయి. రాష్ట్రంలో బీజేపీకి స్పష్టమైన దారి ఉందని విశ్లేషణలు వస్తున్న నేపథ్యంలో రాంచందర్‌రావుకు అధిష్టానం అధ్యక్ష బాధ్యతలు భుజానకెత్తింది. న్యాయవాది, పార్టీలో సీనియర్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పార్టీ నిర్మాణాన్ని ఎలా వేగవంతం చేస్తారో, అధికార పీఠానికి చేరువగా తెస్తారో అన్న అంశాలే ఇప్పుడు ఆసక్తి కలిగిస్తున్నాయి.  పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి అవకతవకల మీద, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాచాలత మీద రాంచందర్‌రావు తనదైన శైలిలో నిర్మొహమాటంగా విమర్శలు కురిపించారు. కొత్త అధ్యక్షునితో జాగృతి  జరిపిన ముఖాముఖిలోని కొన్ని అంశాలు:



# బీజేపీకి అవకాశం ఇవ్వండి, తెలంగాణ రాష్ట్రాన్ని మార్చండి!




**నమస్కారం. కొత్తగా అధ్యక్షులైన సందర్భంలో జాగృతి తరపున శుభాకాంక్షలు. దేశాన్ని నడిపిస్తున్న ప్రధాన రాజకీయ పార్టీ తెలంగాణ శాఖకు అధ్యక్షుడిగా నియమితులయ్యారు. శుభాకాంక్షలు. మీ అనుభూతి ఏమిటి?**

బాధ్యతతో కూడిన పెద్ద లక్ష్యాన్ని అధిష్టానం నాకు అప్పగించింది. రెండోది నా మీద నమ్మకం పెట్టుకుంది. దీనిని అవకాశం అని కాకుండా బాధ్యతగా స్వీకరించి పార్టీని బలోపేతం చేయడానికి, రాష్ట్రంలో అధికారం చేపట్టే దిశలో నడపటానికి శాయశక్తులా ప్రయత్నిస్తాను. అందరినీ కలిసి, కలుపుకొని సమగ్ర నాయకత్వంతో పార్టీని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాను.

**పార్టీలో గతంలో ఎప్పుడూ లేనంత పోటీ తత్త్వం ఇప్పుడు ఉంది. అధిష్టానం మీకే బాధ్యతలు అప్పగించింది. మీకున్న సానుకూల అంశం ఏమిటి?**

నాకు ఇచ్చినంత మాత్రాన ప్లస్, రానివాళ్లకు మైనస్ కాదు. నా కన్నా పెద్ద నాయకులు కావచ్చు. నా కన్నా శక్తిసామర్థ్యాలు కలిగిన వారూ కావచ్చు. అధిష్టానం ఇలా ఆలోచించి ఉండొచ్చు. ఒక పదవి ఉంది. పదిమంది అడుగుతారు. అందులో నేనొక్కణ్ణి. నేను ఇప్పుడు మరొక పదవిలో లేను. అంటే ఎంఎల్ఏగానీ, ఎంపీగానీ. ఆ పదవిలో ఉన్నవాళ్లు నియోజకవర్గం గురించి, ప్రజల సమస్య గురించి పట్టించుకోవాలి. నేను గతంలో బీజేపీ లీగల్ సెల్ అధ్యక్షునిగా, పార్టీ నగర శాఖ అధ్యక్షుడిగా, ఎమ్మెల్సీగా, ఎన్నికలలో పోటీ చేసిన అనుభవం నాకున్నాయి. సంస్థాగతంగానూ అనుభవం ఉన్నది. వీటిని దృష్టిలో పెట్టుకొని పార్టీ ఎదుగుదల కోసం నాకీ అవకాశం ఇచ్చారని భావిస్తాను.

**బాధ్యతలు స్వీకరించగానే రంగంలోకి దిగారు. నల్లగొండలో రెండు రోజులు పర్యటించారు. అధ్యక్షునిగా మొదటి పర్యటన అనుభవాలు ఎలా ఉన్నాయి?**

ఒకటి–నాకు కళ్లల్లో నీళ్లు తెచ్చే అనుభవమది. మా స్వంత ఊరుకి వెళ్లాను. రాజకీయాలకు అతీతంగా ఊరంతా కలసి వచ్చింది. అక్కడ ఒక ఎస్సి కుటుంబం ఇంట్లో భోజనం చేసి, రాత్రి బస చేశాను. ఆ ఊరి ప్రజలు నేను వస్తుంటే కన్నీటి పర్యంతమయ్యారు. నా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని చాలా భావోద్వేగానికి గురైనారు. రెండోది నా జన్మభూమి. కాబట్టి నా స్వంత ఊరికి వెళ్లి నేనొక సందేశమిచ్చాను. రాబోయే రోజులలో ఇదే నల్లగొండ జిల్లాలో భారతీయ జనతాపార్టీ అన్నీ సీట్లు గెలిపించుకునే స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి ప్రయత్నం చేస్తానని చెప్పాను.

**మీరు రాజకీయాలలోకి రావడానికి ప్రేరణ ఎవరు?**

విద్యార్థి దశలోనే. 1977లో డిగ్రీలో చేరాను. అపుడు కేవీపీ సెంట్రల్ స్కూల్‌లో మాకు సీబీఎస్ సిలబస్ ఉండేది. లెవెంత్ తర్వాత నేరుగా డిగ్రీ. అప్పుడే ఎమర్జెన్సీ ఎత్తేశారు. తరువాత ఏబీవీపీ వారు పరిచయమయ్యారు. నేను కాలేజీలో 3 సంవత్సరాలు అధ్యక్షుడిగా గెలిచాను. ఆర్ట్స్ కాలేజీలో నక్సలైట్లకు వ్యతిరేకంగా పోరాడాను, లా కాలేజీలో గెలిచాను. అడ్వకేట్స్ అసోసియేషన్‌లో, బార్ అసిసోయేషన్‌లో గెలిచాను. ఈ విధంగా రాజకీయ ప్రయాణానికి బీజం పడింది. రాజకీయాలలోకి వచ్చే అవకాశం అత్యవసరపరిస్థితి ఎత్తెయ్యగానే విద్యార్థి ప్రతినిధి రూపంలో వచ్చింది. విద్యార్థి పరిషత్ ఇచ్చిన రాజకీయ జీవితమిది. ఆ సిద్ధాంతాన్ని నమ్మి ముందుకు అడుగులు వేస్తున్నాను.

**విద్యార్థి దశలో మీరు ఏబీవీపీకి అసెట్‌గా ఉన్నారని చెప్పుకుంటున్నారు. ఎన్ని ఒత్తిడులు వచ్చినా, దాడులు జరిగినా మీరు వెనక్కు తగ్గలేదు. ఉస్మానియా విశ్వవిద్యాలయం లైబ్రరీలో కూడా మీ మీద దాడి జరిగింది. ఆ సమయంలో మీరు మరచిపోలేని ఏదైనా ఒక సంఘటన గురించి చెబుతారా?**

దాడులు చాలా జరిగాయి. ఏ హాస్టల్, బి హాస్టల్ మధ్యన కొట్లాట జరిగింది. పొద్దున చూసేసరికి రక్తం మడుగులు ఉన్నాయి. చాలామందికి గాయలైనాయి. అది భయంకరమైన రాత్రి. అందరూ పారిపోయి ఎక్కడెక్కడో దాక్కున్నారు. ఎప్పుడో, ఎక్కడో, ఎవర్నో పొడిస్తే నామీద అటెమ్ట్ టు మర్డర్ కేసు పెట్టారు. మాకు సంబంధం కూడా లేదు. నేను ఓడినా నాకు విశ్వవిద్యాలయంలో గుర్తింపు ఉండేది. ఆర్ట్స్ కాలేజీ దగ్గర ఉన్నప్పుడు పీడీఎస్‌యూ, ఆర్ఎస్‌యూ వారు దాడి చేశారు. అయినా ఆర్ట్స్ కాలేజీ ముందు నా మొదటి ఉపన్యాసం ఇచ్చాను. మైక్ లేదు, వేలమంది ఏబీవీపీ విద్యార్థులున్నారు. వాళ్లందరినీ ఎక్కడికీ పోవద్దని, ఇక్కడే ఉండి పోరాడుదామని పిలుపు నిచ్చాను. మొదటిసారిగా కమ్యూనిస్టులకు దీటుగా ఏబీవీపీ గట్టిగా నిలబడింది. ఇప్పుడు కూడా ఓయు క్యాంపస్‌లో ఏబీవీపీకి గట్టి పట్టు ఉన్నది. నాడు ఆర్ట్స్ కాలేజీలో గెలవటం చాలా కష్టంగా ఉండింది. అయినా మేము గెలిచాము. క్యాంపస్ అంతా ఏబీవీపీ మయమైయింది. 1982లో అది టర్నింగ్ పాయింట్. ఎన్నికలలో నేను ఓడిపోయినా క్యాంపస్ అంతా ఏబీవీపీ విస్తరించింది. ఎన్నో కొట్లాటలు జరిగాయి. ఒక ఇన్సిడెంట్ ఏమిటంటే, సయ్యద్ హాషీం అలీ వైస్‌ఛాన్సలర్. మేం వారి దగ్గరికి వెళ్లి శ్రీరాములు కమిషన్ రిపోర్టు విడుదల చేయాలని కోరాం. ఆయన చేయనన్నారు. అప్పుడు ఆనంద గజపతి విద్యాశాఖ మంత్రి. ఈయన వస్తే ఘెరావ్ చేశాం. దాని తర్వాత రోజే వైస్‌ఛాన్సలర్ మా ఇంటికి వచ్చాడు. మా తండ్రి



**రేవంత్ సర్కారు మీద మీ అభిప్రాయం? ఏకంగా ముఖ్యమంత్రే ఖజానా దివాలా తీసింది అన్నారు. అసలు దీని మీద మీ అంచనా ఏమిటి?**

ఖజానా దివాలా తీయడం అంటే పర్లేదనుకోవచ్చు. అసలు వాళ్లు అన్నింట్లో దివాలా తీసినారు. వాళ్లు చెప్పినవన్నీ కూడా అమలుకు సాధ్యం కానివే. మేనిఫెస్టోలో పెట్టినదేదీ అమలు పరచలేదు. డిక్లరేషన్‌లు చేశారు, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఆ డిక్లరేషన్ ఈ డిక్లరేషన్ చేశారు. చివరికి ప్రభుత్వం ఏమీ చేయలేదని చేతులెత్తేస్తారు. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి. నా దగ్గరికి ఒక వ్యక్తి వచ్చాడు, 'సార్, నేను ఆత్మహత్య చేసుకుంటా' అంటూ. ఎందుకంటే, 18 నెలల నుంచి పెన్షన్ రావట్లేదు సార్, నాకు అప్పులెక్కువయి నాయి, ఈఎంఐలు కట్టలేకపోతున్నా, మీరు ప్రభుత్వానికి రాయండి సార్ అన్నాడు. నేను రాయడానికి సిద్ధమే. కానీ ప్రభుత్వం ఇచ్చే పరిస్థితిలో ఉన్నదా? కౌన్సెలింగ్ చేసి, ఆత్మహత్య చేసుకోవద్దు. అని చెప్పాను. ఇటువంటివి ఎన్ని! ఎంతమంది ఆ పరిస్థితులలో ఉన్నారో! దానికి ఈ ప్రభుత్వం కారణం. రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. రైతు బంధు ఇస్తానన్నారు. ఇంతవరకు ఇయ్యలేదు. రూ. 6000 ఇచ్చేసి, చేతులు దులుపుకుంటే ప్రజల్ని తప్పుదారి పట్టిం చినట్టే. వారు అధికారంలో వచ్చిందే అబద్ధాలతో. ఇంకా నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరు.

యూనివర్సిటీ ప్రొఫెసర్. కాళ్లు, చేతులు పట్టుకొని మీ అబ్బాయికి చెప్పండి, బాగా గొడవ చేస్తున్నాడు, మమ్మల్ని పని చేయనీయట్లేదని చెప్పాడు. మా ఫాదర్ ఒకే మాట చెప్పాడు, ఆయన (కొడుకు) మేజర్. ఒక సిద్ధాంతాన్ని నమ్మిండు. నేను వదిలేసాను. చెప్పను అని అన్నాడు.

**సరిగా ఆలోచిస్తారని ఆయనకు నమ్మకం కాబోలు!**

తప్పకుండా. మా ఇంట్లో రాజకీయాల్లో ఎవరు లేరు. మా ఫాదర్ మా తమ్ముడు కూడా ప్రొఫెసర్‌లే. తమ్ముడు ఎన్ఐటి డైరెక్టర్. మా సిస్టర్ గైనకాలజిస్ట్. ఇంకో తమ్ముడు అమెరికాలో మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్. ఒక బావగారు బ్యాంక్ మేనేజర్.. ఇట్లా. ఒక్కడినే రాజకీయాల్లోకి వచ్చాను. మా అబ్బాయిని కూడా రాజకీయాల్లో తీసుకురాలేదు. అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేసుకుంటున్నాడు. మా అమ్మాయి కూడా సాఫ్ట్‌వేర్. ఆమె ఆస్ట్రేలియాలోఉంది.నాకు కుటుంబ పాలన ఇష్టం లేదు. వ్యక్తిగత ఆశలు ఏం లేవు. ఒకటే ఆశ– భారతీయ జనతా పార్టీ తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. ఆ దిశలో కృషి చేయాలని నా సంకల్పం.

**మీరు ప్రతిపక్ష ం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టగానే ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు. దానికి స్పందన వచ్చిందా?**

రాలేదుగానీ, దాని మీద కచ్చితంగా చర్చ జరుగుతుంది. ప్రభుత్వంలో ఉన్న వాళ్ల ఎమ్మెల్యేలు కూడా చర్చిస్తున్నారు. ప్రభుత్వంలో ఉన్న కొంతమంది నాకు ఫోన్ చేశారు. 'అన్న! మంచిగా అడిగినవు, మాకు అదే అనిపిస్తుంది. మా ప్రభుత్వమే వైఫల్యం చెందింది' అంటూ ముఖ్యమంత్రిని బాగా అడిగారు అన్నారు. తర్వాత దాని మీద పొన్నం ప్రభాకర్ స్పందించారు, ఎట్లా రాస్తాడు ఉత్తరం అని చెప్పేసి. ఎట్లా రాసాడు అంటే.. కవిత తండ్రికి రాయగలదా? ఆ ఉత్తరం రాయించింది మీరే కదా ఆమెతోని!

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలు ఎలా ఉండాలి? కేంద్రంలో మీ పార్టీ అధికారంలో ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్. సమన్వయం ఎలా?**

సర్కారియా కమిషన్ సూత్రాలు, నియమాల ప్రకారమే కేంద్రంలో ఉన్న బీజేపీ రాష్ట్రాలతో సత్సంబంధాలు నెరపుతుంది. ఆ మేరకు అవకాశాలు ఇస్తుంది. అలాగే సపోర్ట్ చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ, ఇతర ఇండి అలయన్స్ ప్రభుత్వాలు మాత్రం బీజేపీని అప్రతిష్ట పాల్జేసేందుకు కేంద్రం సవతి ప్రేమ అంటున్నాయి. అన్ని రాష్ట్రాలని మేము టీం ఇండియా కింద భావిస్తాం. అదే నిజమైన ఫెడరలిజం. ఈరోజు ఆ ఫెడరలిజం టీమ ఇండియా సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా ప్రయాస్ సబ్‌కా విశ్వాస్ అని మేము చెప్తున్నది వ్యక్తులకే కాదు వర్గాలకి కాదు.. రాష్ట్రాలకీ వర్తిస్తుంది. మమతా బెనర్జీ, ఆమె టీఎంసీ, బెంగాల్లో బీభత్సం చేస్తున్నారు. కానీ ఆమె వచ్చి హోమ్ మినిస్టర్‌ను కలుస్తుంది, ప్రధానినీ కలుస్తుంది. ఎందుకు? ఆ రాష్ట్ర అవసరాల కోసమే. ఆ రాష్ట్ర అవసరాలు తీర్చడం మా బాధ్యత. కాబట్టి మేం ఫెడరలిజం స్ఫూర్తితోనే వ్యవహరిస్తున్నాం.

**బీజేపీ, బీఆర్ఎస్‌కు అండగా ఉందన్న వాదన లేవనెత్తుతున్నారు.**

ఎవరి పార్టీ వాళ్లకి ఉంది. అసలు ఆ పార్టీ ఉంటే కదా ఇప్పుడు. మొన్న ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థే దొరకలేదు. ఇలా ఎట్లా ఆలోచిస్తారు వాళ్లు?

**బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ అత్యంత వివాదాస్పదమైంది. దానితో సంబంధం ఉన్నవాళ్లని అరెస్టు చేస్తున్నారు. వాళ్ల ఆస్తులు కుప్పలు తెప్పలుగా బయటపడుతున్నాయి. దాని మీద ఏసీబీ దృష్టి పెట్టింది. ఇప్పుడు ఈడీ కూడా. దాని గురించి మీ అభిప్రాయం!**

అధికారుల దగ్గరకే అంత వచ్చిందంటే, ముఖ్యమంత్రి దగ్గరకు ఎంత వెళ్లి ఉండాలి? ఇరిగేషన్ మినిస్టర్ దగ్గరకి ఎంత చేరి ఉండాలి? మంత్రుల దగ్గర ఎంత చేరి ఉండాలి? ఒకసారి ఊహించుకుందాం. మేం మొదటి నుంచి చెబుతున్నాం, కాళేశ్వరం ఓ ఏటీఎం. ఆ ప్రాజెక్ట్ మంచిదా? చెడ్డదా? తర్వాత చర్చ. మొదట మేము మంచిది అన్నాం, కొంతమంది సపోర్ట్ చేశాం. ఇప్పుడు అలా కాదు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఆ ప్రభుత్వానికి ఏటీఎం అయింది.

**రాంచందర్‌రావుగారంటేనే సిద్ధాంత నిబద్ధతతో పనిచేసే వ్యక్తి. వివాదాలకు అతీతులని ఒక అభిప్రాయం. సిద్ధాంత నిబద్ధతతో పనిచేసే మీరు సంఘటన చాతుర్యాన్ని అనుసరించాల్సిన సమయం వచ్చింది. మీరు తెలంగాణలో పార్టీని ఎలా బలోపేతం చేయబోతున్నారు?**

కార్యకర్తలు పార్టీకి బలం. సిద్ధాంతాన్ని ప్రజల్లో తీసుకుపోతూనే, పార్టీని పెంచాలి. పార్టీలోకి కొత్త వాళ్లు రావాలి. వారు సిద్ధాంతాన్ని అంటిపెట్టుకోవాలి. వేరే పార్టీల నుంచి కొంతమంది రావడానికి సిద్ధంగా ఉన్నారు. వారిని ఆహ్వానించాలి. ఎందుకంటే పునాది బలోపేతం కావాలి. మనం అంటుంటాం, సర్వవ్యాపి, సర్వస్పర్శి. బీజేపీ అన్ని వర్గాల్లో, అన్ని రంగాల్లో, అన్ని ప్రాంతాల్లో విస్తరించాలి. అన్ని వర్గాలను పార్టీలో తీసుకునే ప్రయత్నం చేయాలి. వ్యక్తులు కావచ్చు. ఇతర పార్టీల వారు కావచ్చు.

**తెలంగాణలో హైడ్రా పెద్ద చర్చనీయాంశమైంది. వివాదస్పదంగానూ ఉంది. దాని మీద మీ అభిప్రాయం?**

హైడ్రాను పెద్ద హైడ్రామా లాగా తీసుకొచ్చారు. దాన్ని మనం చూసాం. ఒక పేదవాడి ఇల్లు కూలగొడితే, ఒక మధ్య తరగతి కుటుంబీకులు రుణం తీసుకుని, కట్టుకున్న ఇంటిని గృహప్రవేశం తరువాతి రోజే కూలగొడితే మనుషులేం కావాలి? కొంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారు. కానీ హైడ్రా కొన్ని పరిధులలో ఓకే. పర్యావరణ రక్షణ కోసమైతే బీజేపీ మద్దతు ఇస్తుంది. కానీ పర్యావరణ రక్షణ, మానవతావాదం అని చెప్పి ఫాతిమా కాలేజీని ముట్టుకోవట్లేదు. అక్కడ వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వాళ్ల చదువు పాడైపోతుంది. పరీక్షల తరువాత కూలగొడతాం అన్నారు. ఇప్పుడు ఏమంటున్నారు? మానవతా దృష్టితో కూలగొట్టడం లేదంటున్నారు. ఆ మానవతా దృష్టి బీదవాడిపై లేదేం? నిన్న గృహప్రవేశం చేస్తే ఇవాళ కూల గొట్టారు? ఇది మానవతావాదమా? ప్రభుత్వం ఎంపిక చేసినవారిపైనే హైడ్రాను ప్రయోగిస్తున్నది. ప్రభుత్వం హైడ్రా అమలులో వివక్ష చూపుతోంది. ఒక వర్గానికి చెందిన అక్రమ నిర్మాణాల జోలికి పోవడంలేదు.



లేకుంటే బీజేపీ తోనూ, నరేంద్ర మోదీ గారితోనూ ప్రేరణ పొంది, రాజకీయాలలోకి వచ్చి చేరవచ్చు. పార్టీ పునాది పెరగాలి. ఇది నా ప్రధాన ఆలోచన. ఇటు గ్రామీణ ప్రాంతంలో, అటు పట్టణ ప్రాంతంలో పెరగాలి. ఇంతకుముందు బీజేపీ హైదరాబాద్‌లోనే ఉందనేవారు. ఇప్పుడు అట్లా కాదు. బీజేపీ విస్తృత పునాది ఏర్పరుచుకుంది. ఆ ధోరణిలోనే పార్టీ ముందుకు పోవాలి.

**యువతరాన్ని ఆకర్షించేందుకు మీరు చేపట్ట బోయే కార్యాచరణ ప్రణాళిక!**

పార్టీలోకి రావాల్సింది యువత, మహిళలు. ఎందుకంటే సీట్లలో 33% రిజర్వేషన్ వారిదే. ఇక భారత్, యువత అధికంగా ఉన్న దేశం. 60, 70% యువతరం ఉన్నదే భారత్. నరేంద్ర మోదీ గారి కార్యక్రమాల ద్వారా, దేశభక్తి సిద్ధాంతం ద్వారా, త్యాగధనులైన మహానీయుల ఆశయాలు నేరవేర్చేందుకు, సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికుల త్యాగాలను గౌరవిస్తూ, దేశ సమగ్రతను కాపాడాలన్న ఆశయంతో ఉండే యువకులందరూ బీజేపీలోకి రావాలని నేను కోరుతున్నాను. మన దేశాన్ని రక్షించాలంటే బీజేపీ ద్వారానే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారు. ఆపరేషన్ కార్గిల్ కావచ్చు, ఆపరేషన్ సిందూరు కావచ్చు. ఇవన్నీ కూడా బీజేపీ దేశాన్ని ఒక సమగ్రంగా ఉంచాలన్న లక్ష్యంతో చేసింది. దేశం మరొకసారి విడిపోకుండా, ఇతర దేశాలను ఎదురొడ్డి నిలిచే శక్తితో బలోపేతం కావాలి. కాబట్టే యువకులు ముందుకు వచ్చి బీజేపీని బలపరచాలి.

**జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక ఉంది. తరువాత జీహెచ్‌ఎంసీ ఎన్నికలు. వీటికి మీ కార్యాచరణ ఏమిటి?**

ఇవి నిశ్చయంగా సవాళ్లే. రాజకీయ పార్టీ అంటే ఎలక్షన్లో పోటీ చేయాలి, గెలవాలి. రాజకీయ పార్టీ ఒక చారిటబుల్ ట్రస్ట్ కాదు. ఒక రాజకీయ పార్టీగానే పోటీ చేస్తాం. గెలుపు దిశలో వెళతాం.

**జీహెచ్‌ఎంసీ పరిధిలో ఒక విచిత్రమైన పరిస్థితి ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో అసెంబ్లీకి ఎమ్మెల్యేలు గెలుస్తారు. అక్కడ కార్పొరేటర్లు గెలవరు. ఎక్కువ ప్రాంతాల్లో కార్పొరేటర్లు గెలుస్తారు. కానీ అసెంబ్లీకి వచ్చేసరికి ఎమ్మెల్యే అభ్యర్థులు గెలవరు. దీన్ని విశ్లేషిస్తారా?**

ఎన్నికలలో సరళి మారడం సహజం. స్థానిక


శ్రీ ఆంజనేయ స్మాల్ అగ్రి టూల్స్
కలుపు పరికరాలు, కూరగాయల పంటలు, టెర్రస్ గార్డెన్‌లో వాడే పరికరాలు
1) అయ్యన్న వీడర్ రూ.1200/-
2) అన్నమయ్య వీడర్ రూ. 2000/-
3) ఒంగోలు గిత్త ప్లోయింగ్ వీడర్ రూ. 3000/-
4) రామయ్య వీడర్ రూ. 1500/-


Visit Youtube Link:
- Agriculture Implements at low cost - Rythu Nestham
- Low Cost agriculture machines to farmers - HMTV
Contact Number : 9849140465



SUDHAKAR
WIRES AND CABLES
50+ years OF LEGACY SUDHAKAR GROUP
సుధాకర్ వైర్స్ & కేబుల్స్‌తో
మీ ఇంటిని
సురక్షితం చేసుకోండి


Toll Free : 1800 120 000 066
sudhakarind.com
info@sudhakarind.com

అంశాలు, రాష్ట్ర అంశాలు, జాతీయ అంశాలు ఆయా ఎన్నికలను ప్రభావితం చేస్తాయి. జీహెచ్ఎంసీ, అసెంబ్లీ.. అసలు పార్లమెంట్ ఎన్నికలకు కూడా ఓటింగ్ సరళి మారిపోతుంది. ప్రతి ఎలక్షన్స్‌ని ఒకే రకంగా చూడలేం. రాజకీయాలలో యథాతథ స్థితి ఉంది. రాజకీయాలు మారుతూనే ఉంటాయి. ప్రజల ఆలోచన మారుతుంది, ఎవరికి ఓటు వేయాలి అనే ఆలోచన రెండు నిమిషాల్లో మారొచ్చు.

**కొన్నేళ్లుగా దేశంలో ఉన్న ధోరణి చూస్తే మోదీ వల్లనే బీజేపీకి ఓటు వేస్తున్నారన్న అభిప్రాయం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా మోదీని చూసే ఓటు వేస్తారా?**

మీకు ముందే చెప్పాను. స్థానిక ఎన్నికల్లో స్థానిక సమస్యలు, స్థానిక నాయకత్వం ప్రధానం. అవి మా కార్యవర్గం ఏర్పడ్డాక చర్చిస్తాను. ఇది కూడా బాగుంది. మంచి సూచన. అన్నామలై చేపట్టిన పద్ధతిలో మేము చేసే ప్రయత్నం చేస్తాం.

**ఏపీ, తెలంగాణలలో ఒకేసారి రాష్ట్ర అధ్యక్షులను నియమించారు. పార్టీ వ్యవహారాలలో రెండు తెలుగు రాష్ట్రాలకు ఉన్న ఒక తేడా ఏంటి?**

అక్కడ రాజకీయ పరిస్థితి వేరే, ఇక్కడ రాజకీయ పరిస్థితి వేరే. అక్కడ అంశాలు వేరే, ఇక్కడ వేరే. ప్రజల ఆకాంక్షలు కూడా అంతే. రెండు తెలుగు రాష్ట్రాలే అయినా రాజకీయాలు భిన్నంగా ఉన్నాయి. ఆ రాజకీయాలు అనుకూలంగా అక్కడ భారతీయ జనతా పార్టీ, టీడీపీతో కలిసింది. ఇక్కడ పరిస్థితులను బట్టి బీజేపీ ఒంటరిగా ప్రయాణిస్తుంది.

**బనకచెర్ల ఇప్పుడు వార్తలలో ఉంది. కేంద్రంలో** పెడితే వ్యతిరేకించట్లేదు. 42% పెడితే దానికి కూడా మేము సపోర్ట్ చేసినాం. వారు ఎప్పుడైనా మాట ఇచ్చిన తర్వాత అమలు పరచట్లేదు అంటున్నాను.

**తెలంగాణ కమల దళపతిగా మీరు ప్రజలకు ఇచ్చే సందేశం!**

గతంలో మీరు బీఆర్ఎస్‌కు అవకాశంఇచ్చారు.

**రోహిత్ వేముల విషయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడితే, లీగల్ నోటీస్ పంపించారు. అసలు ఆ వివాదం గురించి కొద్దిగా...**

రోహిత్ వేముల ఒక విద్యార్థి. పాపం ఆత్మహత్య చేసుకున్నాడు, సెంట్రల్ యూనివర్సిటీలో. దురదృష్టకర సంఘటన. అబ్బాయి మీద, ఆ అబ్బాయి కుటుంబం పట్ల మాకు సానుభూతి ఉంది. కానీ వాస్తవాలు వేరు. రోహిత్ వేముల దళితుడు కాదు. రాహుల్ గాంధీకి ఈ వాస్తవం తెలిసి వచ్చినా, తెలియక వచ్చినా లోతుపాతులు ఆయనకేం తెలుస్తాయి? ఆ అబ్బాయి వడ్డెర. ఆయన తప్పుడు పత్రాలతో యూనివర్సిటీలో చేరాడు. రోహిత్ వేముల చేసిన పని ఏమిటి? అఫ్జల్ గురు – ఒక దేశద్రోహి. అఫ్జల్‌కి కోర్టులు మరణ శిక్ష విధిస్తే అతడికి మద్దతుగా ఈ అబ్బాయి పోస్టర్ వేశాడు. దాన్ని ఏబీవీపీ వారు వ్యతిరేకించి, వీళ్లను కొట్టారు. సుశీల్ కుమార్ అనే పరిశోధక విద్యార్థి హాస్పిటల్‌లో పడితే నేను వెళ్లాను. అంతే. మరి రోహిత్ మరణంతో నాకు ఏం సంబంధం ఉంటది? ఆ అబ్బాయి ఆత్మహత్యను కాంగ్రెస్‌వారు నా మీద పెడుతున్నారు. నాకు సంబంధమే లేదు. ఆ తర్వాత పోలీసే కేస్ క్లోజ్ చేసింది కదా! వాళ్ల పోలీసే కదా, మూసేసింది!



బలపడతాయి, బలపడాలి. మోదీని చూసి ఓటు అంటే బీజేపీకే. బీజేపీకి ఓటు వేస్తున్నప్పుడు ఓటర్ తాను మోదీకి ఓటు వేస్తున్నాననే అనుకుంటాడు. ఇక్కడ మోదీ గారు వచ్చి చెప్పడం ఉండదు. అయినా బీజేపీ అంటేనే మోదీ గారి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోయే పార్టీ.

**బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా పథకాలు ప్రవేశపెట్టింది. ముద్రా లోన్స్, జన ఔషధి కేంద్రాలు, ప్రధానమంత్రి మాతృవందన యోజన వంటి కార్యక్రమాలు. అన్నీ కేంద్ర నిధులతో చేసే కార్యక్రమాలు. కానీ వాటిని రాష్ట్ర ప్రభుత్వాలు తమవి చెప్పుకుంటున్నాయి. తమిళనాడులో అన్నామలై గారు కేంద్ర పథకాలతో లబ్ధి పొందిన వారందరినీ ఒకే వేదిక పైకి తీసుకొచ్చి ప్రజల్లో చైతన్యం కల్పించారు. మీరు కూడా తెలంగాణలో అట్లాంటి కార్యక్రమం ఏదైనా చేస్తారా?**

**బీజేపీ, ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ-టీడీపీ కూటమి ఉంది. కాబట్టి వారికి అనుకూలంగా వ్యవహరించే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతున్నది. దాన్ని మీరు ఎలా చూస్తారు?**

ఇవన్నీ ప్రచారాలు. వాస్తవాలు కావు. అనేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. బీజేపీ పెరుగుతున్నది. దీనికి భయపడి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.

**బీసీ రిజర్వేషన్ల మీద బీజేపీ విధానం ఏంటి?**

బీజేపీ బీసీ రిజర్వేషన్‌కు వందశాతం మద్దతు పలుకుతుంది. అయితే తెలంగాణలో కొన్ని చిక్కులు ఉన్నట్టున్నాయి. ఎక్కడైనా ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వం 42% రిజర్వేషన్ అంటే కొద్దిగా వారు దాన్ని కొన్ని అంశాల్లో విభేదిస్తున్నారు. మేము ఒక అంశంపైనే విభేదిస్తున్నాం. ముస్లింలకు పదిశాతం రిజర్వేషన్‌లను వ్యతిరేకిస్తున్నాం. బీసీలకు పథకాలు

కాంగ్రెస్‌కీ ఇచ్చారు. ఒక్కసారి బీజేపీకి ఇచ్చి చూడండి. మార్పు వస్తుంది. తెలంగాణనే మన బంగారు తెలంగాణగా ఒక వికసిత తెలంగాణగా మార్చుకుందాం.

**సంఘ శతాబ్ది ఉత్సవాలు నడుస్తున్నాయి. ఈ సమయంలో మీరు ఇచ్చే సందేశం**

కొంతమందితో మొదలై, ఈరోజు ప్రపంచంలోనే అతి పెద్ద సంస్థగా ఎదిగినది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్. ఆ సంస్థతో అనుబంధాన్ని గర్వంగా భావిస్తున్నాను. ఈ దేశ ప్రజలకే కాదు, రాష్ట్రంలో కూడా ఎవరెవరైతే ఈ న్యూస్ ఛానల్ చూస్తున్నారో ఆ యువతకు చెప్తాను, శాఖకు వెళ్లండి, దేశభక్తి వస్తుంది, దేశభక్తుడిగా మారండి దేశద్రోహుల్ని అంతం చేద్దాం. ఈరోజు దేశాన్ని రక్షించేది అదే.

**ఇంటర్వ్యూ : గోపగోని సప్తగిరి**
**ఎమ్.ఫిల్ (పి.హెచ్‌డి), సీనియర్ జర్నలిస్ట్**

# నవ్యాంధ్రప్ర కూటమితో

**అభినందనలు! రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఈ కీలక సమయంలో బాధ్యతలు స్వీకరించినందుకు మీకు శుభాకాంక్షలు. మీ ముందున్న తక్షణ కర్తవ్యం, ప్రధాన సవాలు ఏమిటని భావిస్తున్నారు? పార్టీని క్షేత్రస్థాయిలో, అంటే గ్రామ, మండల స్థాయిల్లో బలోపేతం చేయడానికి మీ తొలి ప్రాధాన్యం ఏమిటి?**

నమస్కారం! ధన్యవాదాలు. ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఈ కీలక సమయంలో నాకు అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి, జాతీయ అధ్యక్షుడు జె.పి. నడ్డాకి, అలాగే పార్టీ కార్యకర్తలందరికీ నా కృతజ్ఞతలు. ఇది గొప్ప గౌరవంగా భావిస్తున్నా. దేశ రాజకీయాల్లో బీజేపీది ప్రభావవంతమైన పాత్ర. ప్రతి గ్రామానికి పార్టీని తీసుకెళ్లి జెండా ఎగురవేస్తా. ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తా. కేంద్ర రోడ్ మ్యాప్ మేరకు పనిచేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అన్ని అంశాలను అధ్యయనం చేసి సద్విమర్శ చేస్తూ కూటమి బలోపేతం చేసేందుకు కృషి చేస్తా.

**మీ తండ్రి వారసత్వం కారణంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి వచ్చిందని బయట మాట్లాడుకుంటున్నారు. ఈ విషయంలో మీ స్పందన ఏమిటి?**

జనసంఘ్, జనతా, బీజేపీ వరకు మా కుటుంబం సేవ చేస్తోంది. చలపతిరావు, ఆనురాధ దంపతుల కొడుకుగా పుట్టడం గర్వకారణంగా భావిస్తున్నా. మాది వారసత్వాన్ని నమ్మని కుటుంబం. కానీ సిద్ధాంత వారసత్వాన్ని తీసుకుంటాం. మా నాన్న చలపతిరావు గారి బాటలో నడుస్తాను. చిన్నప్పటి నుంచి వివిధ కార్యక్రమాల్లో సంఘ్, పార్టీ మాధ్యమంలో పూర్తి స్థాయిలో పనిచేశా. సంఘ్‌లో ద్వితీయ వర్ష పూర్తిచేశా. కాలేజీ విద్యార్థి నాయకుడిగాను, పార్టీలో వివిధ స్థాయిలో పనిచేస్తూ ఎమ్మెల్సీగా కూడా గెలిచా. మా పార్టీ సిద్ధాంతాల ఆధారంగా, ప్రజాసేవ, నిబద్ధత ఆధారంగానే బాధ్యతలు అప్పగిస్తారు. పార్టీ కోసం నేను చేసిన కృషి, నా అంకితభావం, అలాగే నా కమ్యూనికేషన్ నైపుణ్యాలను గుర్తించి అధిష్టానం ఈ బాధ్యతలు అప్పగించింది.

**ప్రధాని మోదీ అమరావతికి రెండుసార్లు శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం నిర్దేశించుకున్నట్లుగా 2029 నాటికి కీలకమైన ప్రభుత్వ భవనాల నిర్మాణం పూర్తి చేయడం సాధ్యమవుతుందా?**

ఇది ప్రధానమైన అంశం. కూటమి ప్రభుత్వానికి అయిదేళ్ల సమయం ఉంటుంది. అమరావతితో పాటు అపరిష్కృత అంశాలలో ముఖ్యమైన వాటిని నిర్దేశించుకుని పూర్తిచేయాలని మోదీ చెప్పారు. అమరావతి ప్రజల రాజధాని. రెండేళ్లలో అలరారుతుంది.

**వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ హయాంలో విశాఖ అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని, అందిన కాడికి దోచుకున్నారని ఆరోపణలున్నాయి. ఇప్పుడు ఎన్డీయే ప్రభుత్వం ఈ ఆరోపణలపై, విశాఖ అభివృద్ధికి నిర్దిష్టంగా ఎలాంటి చర్యలు తీసుకోబోతోంది? ముఖ్యంగా మెట్రో రైల్, స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, ప్రత్యేక బొగ్గు గనుల కేటాయింపు వంటి అంశాలపై మీ ప్రణాళిక ఏమిటి?**

వైఎస్ఆర్ సీపీ అవినీతికి పరాకాష్టగా నిలిచింది. భూములు బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించారు. అవినీతితో రుషికొండ భవంతులు నిర్మించారు. వాటిని సక్రమంగా, ప్రజోపయోగంగా వినియోగించాలి. ఈ అక్రమాలపై కూటమి ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుంది. విశాఖ సుందర, ప్రగతిశీల నగరం. విశాఖను నిజమైన ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేయడానికి ఎన్డీయే కట్టుబడి ఉంది. స్టీల్‌ప్లాంటు, రైల్వే జోన్ తదితర విషయాల్లో చొరవ చూపి అభివృద్ధి చేస్తాం. విభజన చట్టంలో అన్ని అంశాలు పూర్తిచేస్తాం.

**ఏపీ లిక్కర్ కుంభకోణంపై బీజేపీ వైఖరి ఏమిటి?**

దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో లిక్కర్ స్కాం జరిగింది. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంపై తొలి పోరాటం బీజేపీ చేసింది. డిజిటల్ పేమెంట్ లేకుండా లిక్కర్ సొమ్ము దోచేశారు. ఇదే విషయంపై వైసీపీ ప్రభుత్వం పైన ఆనాడు బీజేపీ పోరాడింది అది నేడు దర్యాప్తులో తేలింది. లిక్కర్ స్కాం దర్యాప్తులో చట్టం తన పని తాను చేసుకువెళ్తుంది. లిక్కర్ స్కాం దర్యాప్తును ఏపీ పోలీసులు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు. అరెస్టులు జరిగాయి.

**మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రోడ్లపై చేస్తున్న ఆందోళనలను, పరామర్శలను మీరు ఎలా చూస్తున్నారు? ఆయన ప్రజా సమస్యలపై పోరాడుతున్నారా లేక శాంతిభద్రతల సమస్యను సృష్టిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారా? కూటమి ప్రభుత్వ వైఖరి ఏమిటి?**



**పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి మీ ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యం ఏమిటి? ఎప్పటిలోగా దీనిని పూర్తి చేయాలని ప్రణాళిక రూపొందించారు? బనకచర్ల పథకం విషయంలో తెలంగాణ ప్రభుత్వంతో ఉన్న వివాదాన్ని ఎలా పరిష్కరించుకుంటారు? ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడానికి కూటమి నేతగా మీ వ్యూహం ఏమిటి?**

పోలవరం ఏపీకి జీవనాడి. ముందుచూపుతో దానికి జాతీయ హోదా సాధించారు. ప్రతినెలా సమీక్ష చేసి నిధులు అందిస్తున్నారు. పోలవరం రూ.13 వేల కోట్ల ప్రాజెక్టు. దానిని పూర్తిచేసేందుకు కృషి చేస్తాం. వైకాపా పోలవరాన్ని జాప్యం చేశారు. పోలవరం కుడి కాలువ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా 24.88 టీఎంసీలు విశాఖ, ఉత్తరాంధ్రకు సాగునీరు, తాగునీరు, విశాఖకు పారిశ్రామిక అవసరాలకు నీటిని సరఫరా చేస్తుంది. పట్టిసీమ వల్ల గోదావరి – కృష్ణ డెల్టాలను స్థిరీకరణ చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై ప్రాంతీయ వివాదాలకు తావులేదు. కృష్ణా గోదావరి బేసిన్‌లో మిగులు జలాలపై అభ్యంతరాలుండవు. బచావత్ ట్రిబ్యునల్, సెంట్రల్ వాటర్ వర్క్స్ అనుమతితో రాయలసీమకు తప్పనిసరిగా వచ్చే నీటిని బనకచర్లద్వారా రాయల సీమకు అందించేలా కృషిచేస్తాం.

# దేశ్ నిర్మాణానికి కలసి కృషి చేద్దాం!

ప్రజలకు జగన్‌పై విశ్వాసం లేదు. అందుకే అయనను 11 సీట్లకు పరిమితం చేశారు. జగన్ మానసిక స్థితి, ఆలోచనా ధోరణి పూర్తిగా తప్పు. కార్యకర్తల్లో ఉత్సాహం నింపడానికి బలవంతంగా ప్రజలను సమీకరించి హడావిడిగా పరామర్శలు చేస్తున్నారు. అమాయక దళితుల ప్రాణాలు పోయే పరిస్థితులు తీసుకువస్తున్నాడు. గత ఐదేళ్లుగా ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ప్రశ్నించిన వారిపై దాడులకు పాల్పడిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ప్రజల సమస్యలపై పోరాడుతున్నారని చెప్పడం హాస్యాస్పదం. ఇది ప్రజలను మభ్యపెట్టడానికి, శాంతిభద్రతల సమస్యలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందడానికి చేస్తున్న ప్రయత్నం.

**రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం తెలుగుదేశం, జనసేన పార్టీలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడానికి మీ వ్యూహం ఏమిటి? ప్రభుత్వ విధానాల రూపకల్పనలో, కీలక నిర్ణయాలలో బీజేపీ పాత్ర ఏ విధంగా ఉండబోతోంది?**

కూటమి మంచి అవగాహనతో ఏర్పడింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ రాష్ట్ర అభివృద్ధి, సుపరిపాలన అనే ఒకే లక్ష్యంతో పనిచేస్తాయి. కూటమిలో బీజేపీ క్రియాశీలకంగా ఉంటుంది. చంద్రబాబు వినూత్న ఆలోచన పి-4 అనేది సమాజంలో చిట్టచివరి పేదవాడికి కూడా అభివృద్ధి ఫలాలు అందించాలనే బీజేపీ లక్ష్యానికి దగ్గరగా ఉంది. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని రాష్ట్ర భాగస్వామ్యంతో దేశంలోనే నంబరు 1 గా నిలబెడతాం.

**రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సహకారం అత్యంత అవసరం. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు, హామీల సాధనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మీరు వారధిగా ఎలా వ్యవహరించబోతున్నారు?**

కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటం ఆంధ్రప్రదేశ్‌కు ఒక గొప్ప వరం. విభజిత సమస్యలపై జరిగిన పలు కార్యక్రమాల్లో నేనూ పాల్గొన్నా. రాష్ట్రానికి అవసరమైన నిధులు, జాతీయ ప్రాజెక్టులు, ఇతర హామీల సాధనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధిగా వ్యవహరిస్తాను. రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తాను. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి సత్యకుమార్‌లకు కేంద్రంతో ఉన్న విస్తృత పరిచయాలతో రాష్ట్రానికి కావాల్సిన నిధులు, ప్రాజెక్టులను తీసుకొస్తా.

**పార్టీకి వెన్నెముక లాంటివి అనుబంధ విభాగాలు. యువ మోర్చా, మహిళా మోర్చా, కిసాన్ మోర్చా, మైనార్టీ మోర్చా, ఎస్సీ మోర్చా వంటి విభాగాలను క్షేత్రస్థాయిలో క్రియాశీలం చేయడానికి, వారిని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారంలో భాగస్వాములను చేయడానికి ఎలాంటి కార్యక్రమాలు చేపడతారు?**

అనుబంధ విభాగాలు పార్టీకి చాలా ముఖ్యం. వాటిని మరింత క్రియాశీలం చేస్తాం. ప్రతి మోర్చాకు ఒక అజెండా ఇచ్చి పార్టీని బలోపేతం చేస్తాం. ఇప్పటికే ఓబీసీ మోర్చా ఆధర్యంలో అనేక బీసీ సదస్సులు నిర్వహించాం. ఆగస్టు 30న సంచార జాతుల సదస్సు విజయవాడలో నిర్వహిస్తాం. వారి సంస్కృతి, పండుగలను వెలుగులోకి తెస్తూ ముందుకు తీసుకెళ్తాం.

**ఎన్నికల విజయం తర్వాత కార్యకర్తల్లో నూతనోత్సాహం ఉంది. ఈ ఉత్సాహాన్ని నిలబెడుతూ, పార్టీ సీనియర్లను, యువతను ఏకతాటిపైకి ఎలా తీసుకువస్తారు? వారిని నిరంతరం ప్రజాసేవ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా ఎలా ప్రేరేపిస్తారు?**

ఎన్నికల విజయం మన కార్యకర్తల కృషికి దక్కిన ఫలితం. ఈ ఉత్సాహాన్ని నిలబెట్టడానికి, నిరంతరం ప్రజలకు సేవ చేసేలా వారిని ప్రోత్సహిస్తాం. సీనియర్ల అనుభవాన్ని గౌరవిస్తూ, యువతలోని నూతన ఆలోచనలకు వేదిక కల్పిస్తాం. పార్టీ కార్యక్రమాల్లో అందరి భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ, ప్రజా సేవకు అంకితమయ్యేలా కార్యాచరణ రూపొందిస్తాం.

**త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు మీకు, పార్టీకి తొలి అగ్నిపరీక్ష వంటివి. ఈ ఎన్నికల్లో కూటమి పక్షాలతో సీట్ల సర్దుబాటు ఎలా ఉండబోతోంది? గెలుపే లక్ష్యంగా మీ వ్యూహం ఏమిటి?**

అసెంబ్లీ ఎన్నికలకు కలసి పోటీ చేశాం. ప్రజలు 94 శాతం విజయం అందించారు. నామినేటెడ్, నీటి సంఘాలు, కో అపరేటివ్ సంస్థ పదవుల్లో కలసి ముందుకెళ్తున్నాం. స్థానిక సంస్థలకోసం పార్టీని బలోపేతం చేసుకుంటూ కూటమి పక్షాలతో కలసి ముందుకెళ్తాం.

**గత దశాబ్ద కాలంగా ఏపీలో బీజేపీ ఓటు బ్యాంకు శాతం ఆశించిన స్థాయిలో పెరగలేదు. ఇప్పుడు కూటమిలో ఉండటం పార్టీ విస్తరణకు అవకాశమా లేక పరిమితం చేస్తుందా? రాష్ట్రంలో బీజేపీని సొంతంగా ఒక ప్రబల శక్తిగా తీర్చిదిద్దడానికి మీ దీర్ఘకాలిక లక్ష్యాలు ఏమిటి?**

అన్ని పరిమితులను దాటుకుని చిట్టచివరి గ్రామం వరకు శక్తి కేంద్రాల ఆధారంగా బూత్‌లను బలోపేతం చేస్తాం. నాయకత్వాన్ని క్షేత్రస్థాయిలో పెంచుకునే ప్రయత్నం చేస్తాం. రాష్ట్రంలో బీజేపీని బలమైన శక్తిగా తీర్చిదిద్దడమే నా దీర్ఘకాలిక లక్ష్యం. యువతను, విద్యావంతులను, మేధావులను పార్టీలోకి ఆకర్షిస్తాం. కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని పార్టీ బలోపేతానికి ఉపయోగించుకుంటాం.





**విజయవాడలోని లెనిన్ సెంటర్ పేరును మార్చి విశ్వనాథ సత్యనారాయణ పేరు పెట్టాలన్న మీ డిమాండ్ గురించి వివరించండి. గుంటూరులో జిన్నా టవర్ పేరు కూడా మార్చాలని గతంలో బీజేపీ డిమాండ్‌తో పాటు ఆందోళనలు చేసింది. ఇలాంటి విదేశీ వ్యక్తుల పేర్లతో ఉన్న ప్రాంతాలపై పేర్లు మార్చాలనే డిమాండ్ ఏదైనా ఉందా? ఈ ప్రతిపాదన ఆంధ్రప్రదేశ్‌లో సాంస్కృతిక, రాజకీయ గుర్తింపును ఎలా బలోపేతం చేస్తుంది?**

పార్టీ పగ్గాలు చేపట్టేముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, విశ్వనాథ సత్యనారాయణ విగ్రహాలకు పూలమాల వేసేందుకు వచ్చాం. కాని విశ్వనాథ విగ్రహం వద్ద పరిస్థితి దారుణంగా ఉంది. ఆయన గురించి అక్కడున్న వారికి తెలియదు. చాలా బాధ కలిగింది. 1956 తర్వాత తెలుగును శాసనభాషగా న్యాయ పరిపాలనగా మార్చాలని విశ్వనాథవారి అధ్యక్షతన కమిటీ ఏర్పాటుచేశారు. విశ్వనాథ వారిని విజయవాడ లేదా తెలుగు వారు ఎవరూ మర్చి పోరాదు. ఆయన రాసిన వేయిపడగలు, రామాయణ కల్పవృక్షం వంటి రచనలు నేటి తరం తెలుసుకోవాలి. లెనిన్‌కు విజయవాడతో సంబంధం ఏమిటి? ఆంధ్రప్రాంత అభిమానంతో ఉన్నవారి పేర్లు ప్రతిప్రాంతానికి పెట్టాలి. అనేక లక్షల మంది భారతీయులను ఊచకోతకు గురిచేసిన వారి తరపున వాదించిన మహమ్మద్ అలీ జిన్నా పేరును గుంటూరులో ఇంకా కొనసాగించడం సరికాదు. దానిని ఆజాదీ టవర్‌గా మార్చాలి. అలాగే కింగ్‌జార్జి ఆసుపత్రి ఇత్యాది పేర్లు బానిసత్వానికి ఉదాహరణ. వాటి పేర్లు మారుస్తాం.

**ప్రస్తుత ప్రభుత్వం 'పారదర్శక పాలన' అందిస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వంలో అవినీతికి, అక్రమాలకు ఆస్కారం లేకుండా చూడటంలో ఒక భాగస్వామ్య పక్షంగా బీజేపీ పాత్ర ఎలా ఉంటుంది?**

సుపరిపాలన, పారదర్శకత అనేది బీజేపీ ముఖ్య లక్ష్యాలు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడటంలో మేము కూటమిలో భాగస్వామిగా క్రియాశీల పాత్ర పోషిస్తాం. ప్రభుత్వంలో అవినీతి లేని పాలన అందించడానికి మా వంతు కృషి చేస్తాం. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి మాత్రమే చేరేలా చూస్తాం.

**ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవలి ఉగ్రవాద సంబంధిత ఆందోళనలపై మీరు లేవనెత్తిన సమస్యల గురించి, ఈ సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎలాంటి చర్యలు సూచిస్తుంది?**

ఇది చాలా ఆందోళన కలిగించే అంశం. డీజీపీని కలిస్తే విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి. విజయనగరంలో ఉగ్రవాది పోలీసు ఉద్యోగిగా కూడా చేరడానికి ప్రయత్నం చేశాడు. బాంబులు తయారు చేసి విస్ఫోటనం చేసి భయోత్పాతం కలిగించే ప్రయత్నం చేశాడు. తమిళనాడు నుంచి రాయచోటికి చేరి కూడా ఉగ్రవాద చర్యలకు పాల్పడ్డాడు. స్థానిక ముస్లిం యువతను ఆకర్షించి పురికొల్పాడు. దీనిపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిఘా పెట్టాలి.

**జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు తెలుగు జాతి గర్వించదగ్గ సాహిత్యమూర్తి. ఆయన పేరు మీద ఆంధ్రప్రదేశ్‌లో ఒక విశ్వవిద్యాలయం లేదా ఉన్నత స్థాయి అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనను మీరు వ్యక్తిగతంగా ముందుకు తీసుకెళ్తారా? ఈ బృహత్తర కార్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మద్దతు కూడగట్టడానికి మీ వంతుగా ఏం చేస్తారు?**

విశ్వనాథతో పాటు తెలుగు సాహిత్యానికి ఎంతో కృషిచేసిన గుర్రం జాషువ, అవధాన ప్రక్రియలో ప్రవీణులైన తిరుపతి వెంకటకవులు, హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు వంటి వైతాళికులకు ప్రాధాన్యత ఇస్తూ అధ్యయన కేంద్రాలు, విద్యాసంస్థలకు పేర్లు పెట్టే ప్రతిపాదనలు చేస్తాం. విశ్వనాథ తెలుగు సాహిత్యానికి గొప్ప నిధి. ఆయన పేరు మీద ఒక విశ్వవిద్యాలయం లేదా ఉన్నత స్థాయి అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను నేను వ్యక్తిగతంగా ముందుకు తీసుకెళ్తాను. ఈ బృహత్తర కార్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పూర్తి మద్దతు కూడగడతాను. తెలుగు భాషాభివృద్ధికి, సాహితీ పరిశోధనలకు ఇదొక గొప్ప ప్రేరణగా నిలుస్తుంది.

**బీజేపీ రాష్ట్ర శాఖఅధ్యక్షులుగా మీరు "తెలుగు సాంస్కృతిక వారసత్వం, వైభవానికి ప్రాధాన్యం ఇస్తాం" అని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ మాటలను ఆచరణలో పెట్టడానికి మీ వద్ద ఉన్న నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళిక ఏమిటి? రాష్ట్రంలో సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టబోతున్నారు?**

రాష్ట్రంలో ప్రాథమిక స్థాయిలో తెలుగు మాధ్యమం లేకపోవడం బాధాకరం. నిరాశకు గురిచేసింది. భాషపట్ల దురభిమానం ఉంటే బాధ కలుగుతుంది. మన సంస్కతి, భాషను రక్షించాలి. పక్క రాష్ట్రాలల్లో అనుసరిస్తోన్న పోరాటాల స్ఫూర్తిగా ఇక్కడ అనుసరించడానికి పనిచేస్తాం. మాతృభాష పరిరక్షణకు మోదీ పనిచేస్తున్నారు. ఆరో తరగతి వరకు మాతృభాషగా ఉండాలి.

**రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు అకాడమీ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించి పోయాయి. గత ప్రభుత్వం దాని పేరును 'తెలుగు-సంస్కృత అకాడమీ'గా మార్చినా, క్రియాశీలత శూన్యం. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో మీరు భాగస్వామిగా ఉన్నారు. ఈ అకాడమీని పూర్తి స్థాయిలో పని చేయించడానికి, నిధులు కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వంపై మీరు ఏ విధమైన ఒత్తిడి తీసుకువస్తారు? దీనికి ఒక కాలపరిమితిని నిర్దేశించుకోగలరా?**

తెలుగు అకాడమీని పూర్తిస్థాయిలో పునరుద్ధరించే ప్రయత్నం జరుగుతుంది. గత ప్రభుత్వం తెలుగు–సంస్కృత అకాడమీ అని పేరు మార్చినా చేసిందేమీ లేదు. అకాడమీకి తగిన నిధులు కేటాయించి, అర్హులైన నిపుణులను నియమించి, అది ఒక క్రియాశీలక సంస్థగా మారేలా చూస్తాం. దీనికి ఒక నిర్దిష్ట కాలపరిమితిని రూపొందిస్తాం.

**'తెలుగును శాసనభాషగా, పరిపాలనా భాషగా పూర్తిస్థాయిలో అమలు చేయడం" అనేది దశాబ్దాల కల. ఈ ప్రభుత్వ హయాంలోనైనా ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి మీరు ఎలాంటి చర్యలు తీసుకో**

**బోతున్నారు? శాసనసభలో బిల్లుల ముసాయిదాలను తొలుత తెలుగులోనే ప్రవేశపెట్టేలా ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తారా?**

తెలుగును శాసనభాషగా, పరిపాలనా భాషగా పూర్తిస్థాయిలో అమలు చేయడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. మా పార్టీ ఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తుంది. బిల్లుల ముసాయిదాలను తొలుత తెలుగులోనే ప్రవేశపెట్టేలా, పరిపాలనా వ్యవహారాలన్నీ తెలుగులోనే జరిగేలా చూడటానికి కృషి చేస్తాం. అన్ని ప్రభుత్వ ఉత్తర్వులు, జీవోలు తప్పకుండా తెలుగులో ఉండేలా చర్యలు తీసుకుంటాం.

**కొత్తగా యువతను, విద్యావంతులను, వివిధ రంగాల నిపుణులను పార్టీ వైపు ఆకర్షించడానికి ప్రత్యేక కార్యాచరణ ఏమైనా రూపొందిస్తున్నారా? సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసే ఆలోచన ఉందా?**

కచ్చితంగా, యువత, విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులను వారిని ఆకర్షించడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాం. నరేంద్ర మోదీ నాయకత్వం, సుపరిపాలనపై విశ్వాసం ఉన్న వారిని పార్టీలోకి ఆహ్వానిస్తాం. యువత కోసం 'యువ మోర్చా' ఆధ్వర్యంలో ఉపాధి శిబిరాలు, కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహిస్తాం. అలాగే, అన్ని జిల్లాల్లోనూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేస్తాం.

**చివరగా, రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది బీజేపీ కార్యకర్తలకు మీరు ఇచ్చే సందేశం ఏమిటి?**

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, బీజేపీ కార్యకర్తలకు నేను ఇచ్చే సందేశం ఒక్కటే. 'భారతమాత కి జై' అనే నినాదంతో, మన సంస్కృతి, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ, ప్రధాని మోదీ నాయకత్వంలో నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి కృషి చేద్దాం. మన కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుంది. ప్రతీ కార్యకర్తా తాను కూడా అధ్యక్షుడిగా భావిస్తూ గర్వపడేలా పార్టీని ముందుకు తీసుకెళ్దాం. సేవ, నిబద్ధత, సుపరిపాలన అనే మూడు మూలస్తంభాలపైనే మన పార్టీ భవిష్యత్తును నిర్మిస్తాం. జై హింద్.

ఇంటర్వ్యూ : **తురగా నాగభూషణం**

## జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీయూఎస్ వ్యవస్థాపక కార్యదర్శి స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక 'నవలల పోటీ- 2025' ఫలితాలు



తెలుగు నవలా సాహిత్యానికి ఘనమైన చరిత్ర ఉన్నది. వీరేశలింగం, విశ్వనాథ, అడివి బాపిరాజు, కొకు నుంచి నేటి వరకు ఎందరో మంచి నవలా రచయితలు వచ్చారు. నవలా ప్రక్రియ అప్రతిహతంగా కొనసాగాలి. అందుకు మా వంతు సేవ చేయాలనే 'జాగృతి' తపన. పోటీకి వచ్చిన ఎక్కువ నవలలు నిరాశ పరిచినా కొన్ని నవలలు మాత్రం ప్రశంసనీయంగానే ఉన్నాయి. నవలను కాపాడుకుందాం. ఈ ఏడాది పోటీ ఫలితాలు ఇవి:



### ప్రథమ బహుమతి

### (రూ.25,000)

## గణపతిదేవుడు

(ఏకైక తెలుగు చక్రవర్తి)

చారిత్రక నవల, **మత్తి భానుమూర్తి**

---



### ద్వితీయ బహుమతి

### (రూ.20,000)

## ఏ వెలుగులకీ ప్రస్థానం?

**గన్నవరపు నరసింహమూర్తి**

విజేతలకు మా అభినందనలు. ఇకపై మేం నిర్వహించే నవలల పోటీలకు కూడా రచయితలు ఇదే విధంగా సహకరిస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాం. సహకరించాలని వారిని కోరుతున్నాం. ప్రథమ బహుమతి పొందిన నవల త్వరలో పాఠకుల ముందుకు వస్తుంది.

– అసోసియేట్ ఎడిటర్

భారత రాష్ట్ర సమితిగా మారిన ఒకప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి దివాళా తీసిందా? చేసిన తప్పుల నుంచి బయటపడేందుకు ఇతర పార్టీలకు దాసోహం అంటోందా? తమ పార్టీ అధినేతను, అధినేత కుటుంబాన్ని మానసిక ఆందోళన, భయం నుంచి బయటపడేసేందుకు భారీ ఆఫరే ఇచ్చిందా? అయినా.. వాళ్లకు ఊహించని పరాభవం ఎదురైందా? తమ ప్రతిపాదన తిరస్కరణతో బీఆర్ఎస్ కీలక నేతల మైండ్ బ్లాంక్ అయిపోయిందా?తాజా పరిణామాలు ఈ ప్రశ్నలన్నింటికీ అవుననే సమాధానాలే ఇస్తున్నాయి. తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర స్థాయిలో చర్చను లేవనెత్తుతున్నాయి.



సీఎం.రమేష్ కేటీఆర్

# బీఆర్ఎస్ విలీన రాజ

తెలంగాణలో పదేళ్ల పాటు అధికారంలో కొనసాగిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు విలీన వివాదంలో చిక్కుకుంది. బీజేపీ లోక్‌సభ సభ్యుడు సీఎం రమేష్ చేసిన సంచలన వ్యాఖ్యలు ఈ చర్చకు దారి తీశాయి. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారకరామారావు తన ఇంటికి వచ్చి 'అవినీతి, అక్రమాలకు సంబంధించిన అభియోగాలను కప్పిపుచ్చేందుకు తమ పార్టీని బీజేపీలో విలీనానికి ప్రతిపాదన చేశారు' అని సీఎం రమేష్ ఆరోపించారు. లిక్కర్ స్కామ్ కేసులో కవితను జైలు నుంచి విడుదల చేయించాలని, ఆ కేసు నుంచి తప్పించాలని కోరుతూ, కేటీఆర్ స్వయంగా తమ ఇంటికి వచ్చి విజ్ఞప్తి చేశారని, ఈ అంశాలపై బీజేపీ అధిష్టానంతో మాట్లాడాలని బతిమిలాడారని ఎంపీ రమేష్ చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు రేపాయి. బీఆర్ఎస్ అవినీతి పాలన అని అప్పటి ప్రభుత్వ పనితీరుపై విపక్షాల విమర్శలు కొత్తేమీ కాదు. అయితే, బీజేపీ ఎంపీ సీఎం రమేష్ నేరుగా కేటీఆర్‌పై చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి. "కేటీఆర్ మా ఇంటికి వచ్చి కాళ్లావేళ్లా పడ్డాడు. సీసీ కెమెరాల ఫుటేజ్ కూడా ఉంది. కవితను లిక్కర్ కేసు నుంచి బయటకు తీసుకురావాలని, బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయడానికి సిద్ధమని బతిమిలాడాడు" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం కేటీఆర్‌కు సంబంధించిన బండారమే కాదు.. బీఆర్ఎస్ హయాంలో రూ. లక్షల కోట్ల విలువైన కాంట్రాక్టులు ఎలా మాఫియా స్టైల్‌లో పంచారో కూడా బయటపెడతానని రమేష్ హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తాను దీనిపై చర్చకు సిద్ధమని, తెలంగాణ భవన్ కానీ, ప్రెస్‌క్లబ్ కానీ ఎక్కడికైనా రావచ్చని సవాల్ విసిరారు.

**కేటీఆర్ ఆరోపణలు బూమరాంగ్**

వాస్తవానికి, కేటీఆర్ చేసిన ఆరోపణలే ఆయనకు బూమరాంగ్ అయ్యాయి. తెలంగాణలో ఫ్యూచర్ సిటీ కాంట్రాక్టుల వ్యవహారంలో చేసిన ఆరోపణలకు బీజేపీ ఎంపీ సీఎం రమేష్ గట్టిగా సమాధానం ఇచ్చారు. హెచ్‌సీయూ భూముల విషయంలో రేవంత్ సర్కారుకు ఎంపీ రమేశ్ రూ. 10 వేల కోట్ల రుణం ఇప్పించారని, ఇందుకు ప్రతిఫలంగా రమేశ్‌కు చెందిన రిత్విక్ కన్‌స్ట్రక్షన్స్‌కు ఫ్యూచర్ సిటీలో రూ. 1,660 కోట్ల విలువైన రహదారుల పనులను రేవంత్ ఇచ్చారంటూ కేటీఆర్ ఆరోపించారు. దానికి సీఎం రమేశ్ ప్రతిస్పందిస్తూ,' పదేళ్ల పాటు ప్రభుత్వంలోనే ఉన్నావు. మంత్రిగా కూడా చేశావు కదా? రూ.5 లక్షలకు మించిన పనులు నామినేషన్ పద్ధతిలో ఇస్తారా? ఇవ్వరా? ఈ నిబంధనలు కూడా తెలియని అజ్ఞానివా?' అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. కేటీఆర్ ఇలా బురదజల్లాలని యత్నించడానికి కుటుంబ సమస్యలే కారణమనిపిస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డికి ఆయన సోదరితో ఎదురవుతున్న ఇబ్బందులే, తెలంగాణలో కేటీఆర్‌కూ తప్పడంలేదని , ఆ అంశం నుంచి జనం దృష్టి మళ్లించడానికి తనపైనా, రేవంత్‌రెడ్డిపైనా కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారని రమేష్ మండిపడ్డారు. రోడ్ వర్క్ టెండర్లు ప్రక్రియ పూర్తిగా సర్వ సామాన్యంగా



జరిగిందని స్పష్టం చేశారు. తాను రిత్విక్ ప్రాజెక్ట్స్‌లో తాను డైరెక్టర్‌ను కూడా కాదని, మేనేజ్‌మెంట్‌లో కూడా లేనని ఆయన చెప్పారు.

ఫ్యూచర్ సిటీలో రోడ్డు కాంట్రాక్ట్‌ను ఆంధ్రా బీజేపీ ఎంపీకి ఇచ్చారని, తెలంగాణ తెచ్చుకున్నది ఇందుకేనా అని కేటీఆర్ అంటున్నారని, 'పదేళ్ల పాటు.. కేటీఆర్ ప్రభుత్వంలో ఉన్నారు. అప్పట్లో అన్ని డిపార్ట్‌మెంట్లలో కలిపి రూ. ఆరేడు లక్షల కోట్ల పనులు జరిగితే, ఒక్క కాళేశ్వరానికే రూ. లక్ష కోట్లు ఖర్చు చేశారు. అలాంటివి ఎన్నో పనులు చేశారు. ప్రభుత్వం నామినేషన్‌పై రూ.5 లక్షలకు మించి పనులు ఇవ్వడానికి అవకాశం ఉండదు. మరి మీ ప్రభుత్వం ఆ పనులన్నీ ఎవరికి ఇచ్చింది' అనే దానికి కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తనకు స్నేహితుడు కనుక, పనులు ఇచ్చినట్లు కేటీఆర్

# కీయాలు!?



కవిత

అంటున్నారని, అయితే సీఎం ఒక కంపెనీకి రూ. 1,660 కోట్ల విలువైన పనులు వర్క్ నామినేషన్‌పై ఇవ్వగలరా? రమేష్ నిలదీశారు.

**సీసీపుటేజ్ రట్టు చేయనా? సీఎం రమేష్**

'కేటీఆర్..! మీ చెల్లెలు జైల్లో ఉన్నప్పుడు నువ్వు ఢిల్లీలో మా ఇంటికి వచ్చింది నిజం కాదా? వచ్చి ఏం చెప్పావో మరిచిపోయావా? మీ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని అవినీతి బయటకు రాకుండా చూడాలని, సీబీఐ, ఈడీ దాడులు చేయొద్దని, కవితను జైలు నుంచి బయటకు తేవాలని.. ఇందుకోసం బీజేపీలో చేరుతామని కాళ్లా వేళ్లా పడ్డది వాస్తవం కాదా? అదంతా మా ఇంట్లో సీసీటీవీ ఫుటేజీలో రికార్డయింది. అది ఇప్పటికీ నా దగ్గర ఉంది. బయటకు తీయమంటావా?' అని ఎంపీ రమేష్ నిలదీశారు. "మేం ఇబ్బందుల్లో ఉన్నాం. మా నాన్న ఆరోగ్యం బాగాలేదు..మథనపడిపోతున్నారు. నువ్వు సాయం చెయ్యి. లిక్కర్ స్కామ్‌లో కవితకు బెయిల్ వచ్చేలా చూడు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసేందుకు అమిత్ షా సహా పార్టీ పెద్దలతో మాట్లాడు" అని కేటీఆర్ తనను ప్రాధేయపడ్డాడని, అప్పుడు తాను బీజేపీ పెద్దలతో మాట్లాడానని చెప్పారు. కానీ, 'బీఆర్ఎస్ పతనమైన పార్టీ అని, అదో అవినీతి పార్టీ అని, దానితో కలిసేదే లేదని బీజేపీ అధిష్ఠానం తెగేసి చెప్పింది. ఇదే విషయం కేటీఆర్‌కు చెప్పాను. అది మనసులో పెట్టుకొని ఇప్పుడు నాపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడు" అని సీం రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

అంతేకాదు.. తన ఇంటికి వచ్చిన సమయంలో కమ్మ, రెడ్డి సామాజిక వర్గాలను నోటికొచ్చినట్లు తిట్టాడని, అవమానకరంగా మాట్లాడాడని సీఎం రమేష్ చెప్పారు. తుమ్మల నాగేశ్వరరావు వంటి నాయకులను ఎందుకు దూరం చేసుకున్నారని తాను అడిగితే 'చంద్రబాబు నాయుడు కమ్మ. వాళ్లు మాకు అవసరం లేదని అన్నావు. అప్పుడు కొంచెం నోరు తగ్గించుకుని మాట్లాడమని నేను చెప్పాను' అని రమేష్ గుర్తు చేశారు. రెడ్లను నమ్మితే ప్రభుత్వం మారిన మరుసటి రోజే పోయారని వారిని కూడా తిట్టారని, రాజకీయాల్లో దీర్ఘకాలం ఉండాలంటే ఇలా మాట్లాడటం సరికాదని తాను హితబోధ చేశానని పేర్కొన్నారు. 'అప్పుడు కూడా రేవంత్ రెడ్డిని చూసి రెడ్లు పోయారు. చంద్రబాబు నాయుడును చూసి కమ్మ వాళ్లు పోయారు. మా బీఆర్ఎస్‌కు మిగిలింది జగన్ మోహన్ రెడ్డి ఒక్కడే . జగన్ కోసం ఉంటాం' అనీ చెప్పాడు అని అని రమేష్ గుర్తు చేశారు. కేటీఆర్ తన గురించి మాట్లాడాడు కాబట్టే ప్రైవేట్ సంభాషణలనైనా బయటకు చెప్పవలసి వచ్చిందని, కేటీఆర్ ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

**కేటీఆర్‌కు జ్ఞాపకాలు గుర్తు చేసిన బండి సంజయ్**

ఈ అంశంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా స్పందించారు. బీఆర్ఎస్ పార్టీని నడిపే స్థితిలో ఆ పార్టీ నాయకులు లేరని, అది పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. పార్టీని నడపలేకనే బీజేపీలో విలీనం చేస్తామన్నారని ఆరోపించారు. 'సిరిసిల్ల టికెట్‌ను మొదట కేటీఆర్‌కు ఇవ్వకపోతే, టికెట్ ఇప్పించాలని సీఎం రమేశ్‌ని కలిశారు. కేటీఆర్‌కు సీఎం రమేశ్ టికెట్ ఇప్పించారు. ఆర్థికసాయం కూడా చేశారు. రమేశ్ సవాల్‌పై కేటీఆర్ చర్చకు సిద్ధమా?' అని ప్రశ్నించారు. .

ఇక్కడ మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ కూతురు, కేటీఆర్ సోదరి కల్వకుంట్ల కవిత రెండు నెలల క్రితమే ఈ ప్రస్తావన చేశారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత..ఆమె మాట్లాడుతూ, బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయాలని 101 శాతం ప్రయత్నించారంటూ



బండి సంజయ్

బాంబు పేల్చారు. అయితే, తాను మాత్రం ఒప్పుకోలేదని, అవసరమైతే జైలులోనే ఉంటాను కానీ, పార్టీని విలీనం చేయొద్దని చెప్పానన్నారు. 'నన్ను జైలు నుంచి విడిపించే సాకుతో బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసేందుకు కుట్రలు పన్నారు. ఆ పని చేయవద్దని నా తండ్రికి తేల్చి చెప్పాను. అవసరమైతే ఇంకొన్నాళ్లు జైలులోనైనా ఉంటాను గానీ.. బీజేపీలో విలీనాన్ని ఒప్పుకోబోనని స్పష్టం చేశాను. నా తండ్రి గట్టిగానే ఉన్నా.. కొందరు కావాలనే బీజేపీలో విలీనానికి ప్రయత్నించారు' అని కేటీఆర్‌ను ఉద్దేశించి కవిత పరోక్షంగా వ్యాఖ్యానించారు. అప్పుడు కవిత వ్యాఖ్యలు అంత సీరియస్‌గా వైరల్ కాలేదు కానీ, ఇప్పుడు కేటీఆర్ ఆరోపణలతో సీఎం రమేష్ అసలు విషయం బయటపెట్టడం బీఆర్ఎస్ నేతల గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లు అవుతోంది.

ఈ మొత్తం వ్యవహారం చూస్తే.. బీఆర్ఎస్ క్రమంగా కోలుకోలేనంతగా పతనం దిశగా పయనిస్తున్నట్లు స్పష్టమవుతోంది. విలీనంపై బీఆర్ఎస్ సీనియర్లు మౌనంగా ఉండటం, లోపల మాత్రం తీవ్రంగా మథనపడటం పార్టీలో అస్థిరతకు సంకేతంగా మారింది. పైగా, లోక్‌సభ ఎన్నికల్లో పరాజయం, అసెంబ్లీ ఎన్నికల అనంతరం కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం నాయకత్వం శక్తి క్షీణతకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

మరోవైపు.. ఈ వ్యవహారం ఇక్కడితో ఆగబోదని సీఎం రమేష్ వార్నింగ్ ఇచ్చారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంచలనాల కోసం సిద్ధంగా ఉండమని సూచించారు. మొత్తానికి, ఉద్యమ పార్టీగా చెప్పుకునే బీఆర్ఎస్ తమ ప్రజాప్రతినిధులను, సిద్ధాంతాలను ఎలా పణంగా పెట్టిందో అన్నదానికి ఈ పరిణామాలు అద్దం పడుతున్నాయి. కేవలం కుటుంబ భద్రత, వ్యాపార లావాదేవీలు, అక్రమాల నుంచి బయటపడే ఆలోచనలు వెరసి.. బీఆర్ఎస్ నాయకుల వ్యూహాల్లో తెలంగాణ ప్రజల నమ్మకం కూడా తుడిచిపెట్టుకు పోయిందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**సుజాత గోపగోని**
సీనియర్ జర్నలిస్ట్, 6302164068



ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ప్రకృతితో పెద్ద పోరాటమే చేస్తోంది. తొలకరి పలకరింపుతో చిగురించిన ఆశలు, ఆపై వర్షాభావంతో నెలకొన్న ఆందోళనలు, తిరిగి భారీ వర్షాలతో వచ్చిన ఊరట, ఇప్పుడు ఎరువుల కొరత రూపంలో ఎదురవుతున్న కొత్త సవాళ్లు... ఇలా రాష్ట్రంలోని అన్నదాతల పరిస్థితి నిత్యం ఉత్కంఠ భరితంగా సాగుతోంది. డెల్టా రైతులు కాలువల నీటితో భరోసాగా ఉంటే, మెట్టప్రాంత రైతులు పూర్తిగా వరుణుడి కరుణను నమ్ముకున్నారు. ఈ సంక్లిష్ట పరిస్థితులలో ప్రభుత్వం కూడా రైతులకు కూడా తగిన చేయూత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

# ఆశనిరాశల నడుమ

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకగా ఉంది. రైతులు ప్రతి సంవత్సరం వర్షాలు, నీటి పారుదల వ్యవస్థలపై ఆధారపడి సాగు చేస్తారు. ఈ ఏడాది జూన్, జూలై నెలల్లో రైతులు ఎదుర్కొన్న పరిస్థితులు ఆశాజనకంగానూ, ఆందోళనకరంగానూ మారాయి. జూన్‌లో తొలకరి వర్షాలు కొంత ఆశాజనకమనిపించాయి. ఈ వర్షాలతో ఉత్సాహం పొందిన రైతులు పొలాలను సాగుకు సిద్ధం చేసుకున్నారు. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో మిరప, పత్తి, కంది వంటి పంటలను వేసేందుకు సన్నాహాలు చేశారు. ఈ పంటలు సాధారణంగా ఈ ప్రాంతాలకు అనుకూలమైనవి, మంచి దిగుబడులను ఇస్తాయి. రాయలసీమ ప్రాంతంలో వేరుశనగ, మినుము వంటి పంటలు తక్కువ నీటితో సాగుకు అనుకూలంగా ఉంటాయి. కృష్ణా, గుంటూరు, పశ్చిమ, తూర్పు గోదావరి డెల్టా ప్రాంతాల్లో కాలువల నుంచి నీళ్లు విడుదల కావడంతో రైతులు సంతోషించారు. ఈ నీటి సరఫరా వరి సాగును సులభతరం చేసింది. అయితే, వర్షాధారిత సాగు చేసే మెట్ట ప్రాంత రైతులు మాత్రం నిరాశలో మునిగారు. జూన్ వారంలో కొద్దిగా వర్షాలు కురిసినప్పటికీ, జూలై 16 వరకు వర్షాలు లేకపోవడంతో వరి నారు ఎండిపోవడం, పత్తి, కంది, మినుము, వేరుశనగ తదితర విత్తనాలు నీరు లేక ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది.

**జూలై వర్షాలతో కొత్త ఆశలు**

జూలై 20 నుంచి కురిసిన భారీ వర్షాలు మెట్ట ప్రాంత రైతులకు ఊపిరి పోశాయి. విత్తనాలు మొలకెత్తడానికి, పంటలు బాగా పెరగడానికి అవసరమైన నీటిని అందించాయి. ఈ భారీ వర్షాలు రైతుల ఆందోళనలను తగ్గించి, సాగు కార్యకలాపాలను వేగవంతం చేశాయి. ఇప్పుడు రాష్ట్రంలో ఖరీఫ్ పంటలు కళకళలాడుతున్నాయి. నైరుతి రుతుపవనాల్లో కదలికతో అనేకచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. ఉపరితల ఆవర్తనాలు, ద్రోణులు వరుసగా ఏర్పడడంతో పాటు బంగాళాఖాతంలో వాయు గుండంతో కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు, రాయలసీమలో అక్కడక్కడ వానలు పడుతున్నాయి. దీంతో 17 జిల్లాల్లో వర్షపాతం మెరుగైంది. జులై 17కు ముందు 37.5 శాతంగా ఉన్న వాన లోటు 26 తేదీ నాటికి 18 శాతానికి తగ్గింది. వాయుగుండం ప్రభావంతో మరో రెండు, మూడు రోజులు వర్షాలు కురియడం దీనికి కారణం. విశాఖ, కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లో వర్షం లోటు ఉన్నప్పటికీ వరి సాగుకు కాలువల ద్వారా నీరు సరఫరా అవుతోంది. అనంతపురం, అన్నమయ్య, శ్రీసత్యసాయి, కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో 22-48 శాతం వాన లోటు కొనసాగుతోంది.

ఈ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 31.16 లక్షల హెక్టార్లలో వరి, పత్తి, మిర్చి, చిరుధాన్యాలు సహా వివిధ పంటలు సాగవ్వాల్సి ఉండగా, ఇప్పటి వరకు 10 లక్షలకు పైగా హెక్టార్లలో వేశారు. ఖరీఫ్ పైర్లన్నీ జీవం పోసుకున్నాయి. జలాశయాలకు భారీగా వరద నీరు రావడంతో కృష్ణా, గోదావరి, వంశధార ఆయకట్టుల్లో వరి సాగుకు ప్రభుత్వం కాలువల ద్వారా నీటిని విడుదల చేసింది. ఆయా ప్రాంతాల్లో వరి సాగు ముమ్మరంగా సాగుతోంది. కోస్తా, రాయలసీమలో పత్తి సాగు పుంజుకుంది. అయితే వర్షాలు ఆలస్యంగా పడటంతో అపరాల సాగు తగ్గింది. ప్రస్తుత వర్షాలు ఖరీఫ్ సాగుకు ఊతమిచ్చాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే, రాయలసీమలోని కొన్ని మండలాల్లో సగటు వర్షపాతం తక్కువగా ఉండటంతో మరికొద్ది రోజులు వేచి చూసి, కరవు మండలాలను ప్రకటించే అవకాశం ఉంది.

**ఉద్యమంగా ఉద్యానపంటల సాగు**

మరో వైపు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి కల్పన హామీ పథకం నిధులతో రాష్ట్రంలోని అనువైన మెట్టప్రాంతాలలో ఉద్యానపంటల సాగే చేపట్టేలా ఉద్యానశాఖ కృషి చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి లక్ష ఎకరాల్లో మొక్కలు నాటాలన్న లక్ష్యంలో భాగంగా ఇప్పటి వరకు 7 లక్షల ఎకరాల్లో మొక్కల నాటారు. 4.65 లక్షల రైతులకు ప్రయోజనం చేకూరింది. ఈ ప్రోత్సాహంతో లబ్ధిదారుడు 0.25 ఎకరాల నుండి 5 ఎకరాల వరకు పండ్ల మొక్కలను పెంచవచ్చు. మూడు సంవత్సరాలలో ఎకరానికి



రూ. 1.09 లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందచేస్తుంది. వాటితో భూమి తయారీ, మొక్కలు, ఎరువులు, నీరు తడపడం, కంచె వేయడం వంటి వాటికి ఖర్చు చేయాలి. ఉద్యానశాఖ అధికారులు నాణ్యమైన మొక్కల సరఫరా, సాంకేతిక సహాయం, పెంపకంలో శిక్షణ కూడా అందిస్తారు. మొబైల్ యాప్ ద్వారా పర్యవేక్షణ ఉంటుంది. మొక్కల మనుగడ 50% కంటే ఎక్కువగా ఉంటేనే ఈ సహాయం కొనసాగుతుంది. గ్రామీణ ఉపాధిని కేవలం తాత్కాలిక కూలీ ఆదాయంగా కాకుండా, పంటల కోత తర్వాత ప్రతి ఎకరాకు సంవత్సరానికి రూ. 80 వేల నుంచి రూ. లక్షకు పెంచి వ్యవసాయ ఆదాయంగా మార్చడం ఈ కార్యక్రమం లక్ష్యం.

**ఆర్థిక ప్రోత్సాహకాల వివరాలు**

ఎకరానికి 70 మామిడి మొక్కలు నాటితే ప్రభుత్వం మూడేళ్ల వరకూ ప్రోత్సాహకాలు అందిస్తుంది. రూ. 1.10 లక్షల వరకూ సాయం వస్తుంది. ఎకరానికి 100 బత్తాయి మొక్కలు నాటితే... వీటికి మూడేళ్లకు కలిపి రూ. 1. 38 లక్షలు ఇస్తుంది. నిమ్మకు ఎకరానికి 110 మొక్కలు నాటితే. రూ. 1.46 లక్షలు ప్రభుత్వం నుంచి రాయితీ వస్తుంది. నాటు జామ ఎకరానికి 110 మొక్కలు నాటితే రూ. 1.47 లక్షలు అందుతుంది. సపోట 60 మొక్కలకు రూ. 95 వేలు, నేరేడు 40 మొక్కలకు రూ. 69 వేలు వస్తుంది. హైబ్రీడ్ చింతకు రూ. 69 వేలు వస్తుంది. 240 సీతాఫలం మొక్కలు పెంచితే రూ. 1. 68 లక్షలు, డ్రాగన్ ఫ్రూట్ 900 మొక్కలకు రూ. 1.68 లక్షలు అందుతాయి. యాపిల్ బేర్ 320 నాటితే. రూ. 1.30 లక్షలు, మునగ 448 చెట్లు పెంచితే రెండేళ్ల కాలానికి రూ. 1.10 లక్షలు పొందవచ్చు. పొలం చుట్టూ టేకు, మహాగని మొక్కలు నాటితే రూ. 26 వేలు వస్తుంది.

# ఖరీఫ్ సాగు




**ఎరువుల అధిక వినియోగం, కొరత**

రాష్ట్రవ్యాప్తంగా రైతులు అధిక దిగుబడుల కోసం అవసరమైన దానికంటే ఎక్కువ ఎరువులు వాడుతున్నారు. ఫలితంగా యూరియా, ఇతర ఎరువుల కొరత ఏర్పడింది. అధిక ఎరువుల వాడకాన్ని నిరోధించాలని వ్యవసాయాధికారులు ప్రయత్నిస్తున్నా, రైతులు ఈ సలహాలను పట్టించుకోవడం లేదు. పరిమితికి మించి రసాయనిక ఎరువులు వినియోగించవద్దని వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు చెబుతున్నా ఫలితం లేదు. ఎడాపెడా రసాయన ఎరువులు వినియోగించడం రెండు విధాలుగా చేటు తెస్తుంది. మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వినియోగం వల్ల భూసారం తగ్గిపోవడంతో పాటు రైతుపై అదనంగా పెట్టుబడి భారం పడుతోంది. రాష్ట్రంలో సగటున 36.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను వినియోగిస్తున్నారని అంచనా. వాటి వినియోగంలో 4 లక్షల మెట్రిక్ టన్నులు అంటే 11 శాతం మేర తగ్గించాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించుకుంది. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించే దిశగా రైతులలో చైతన్యం తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందుకోసం ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా లక్ష మెట్రిక్ టన్నులు, సేంద్రియ ఎరువులు. వర్మి కంపోస్ట్, పశువుల ఎరువు, పచ్చి రొట్ట ఎరువులు తదితర వాటిని నేలకు అందించడంతో మరొక లక్షన్నర టన్నులు, జీవఎరువులు.. నైట్రో బాక్టీరియా ఫాసో బాక్టీరియా, వేప పిండి, నానో యూరియా, నానో డీఏపీ ద్వారా లక్ష టన్నుల వరకు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

రైతులు ఎరువుల వాడకంలో సమతుల్యత పాటించకుండా రహితంగా నత్రజని సంబంధిత ఎరువు యూరియాను వరి, మొక్కజొన్న పంటలలో ఎక్కువగా వాడటం వల్ల పైర్లలో మెత్తదనం, సున్నితత్వం పెరిగి తెగుళ్లు, పురుగులు ఎక్కువగా ఆశించి పంటలను దెబ్బతీస్తున్నాయి. వాస్తవానికి వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేతల సూచనల మేరకు హెక్టారుకు 140 కిలోల ఎరువులను వినియోగించాలని చెబుతుండగా రైతులు 155 కిలోలు వినియోగిస్తున్నారు. దీంతో పంటలకు ఎటువంటి ప్రయోజనం లేకపోగా భూసారం దెబ్బతింటోంది. పరిమితికి మించి ఎరువులు వినియోగం కారణంగా రైతులు ఏటా కోట్ల రూపాయిలు అదనంగా ఖర్చు చేస్తున్నారు. పంటలకు కావాల్సిన పోషకాలు అందాలంటే తగిన మోతాదులో మాత్రమే ఎరువులు వినియోగించాల్సి ఉంది.

**భూసార కార్డులున్నా... ఉపయోగంలేదు**

రైతులకు తమ పంటపొలాల్లో ఉన్న పోషకాలకు అనుగుణంగా అధికారులు భూసార పరీక్ష కార్డులను ఏటా అందిస్తున్నారు. ముందుగా పంటపొలాల్లో మట్టి నమూనాలను సేకరించి వాటి ఆధారంగా పోషకాలు వినియోగించేలా కార్డులు అందిస్తున్నా... రైతులు వీటిని అనుసరించడంలేదు. దశాబ్దాలుగా సాగు చేస్తున్న రైతులు... తమకున్న అవగాహనతోనే ఎరువులు వినియోగిస్తున్నారు. ఇలా అవసరానికి మించి ఎరువులు వినియోగించడం పంటకు, భూమికి మంచిదికాదంటున్నారు శాస్త్రవేత్తలు. దీంతోపాటు క్షేత్రస్థాయిలో రైతులకు ఈ కార్డులు సకాలంలో అందని పరిస్థితి ఉంది. ఈ కారణంగానూ రైతులు తమ పొలాల్లో అధిక ఎరువులు వినియోగానికి కారణమవుతోంది.

**అమలుకాని బయోమెట్రిక్ విధానం**

రైతులు పరిమితిమికి మించి ఎరువులు వినియోగించేందుకు వీలులేకుండా గత ఏడాది ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు దుకాణాల్లో రైతుల వేలిముద్రల ఆధారంగా ఎరువులు అందించేందుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించి బయోమెట్రిక్ యంత్రాలు సైతం వ్యాపారులకు అందించింది. కానీ ఇవి ఆదిలోనే మూలనపడ్డాయి. రైతులకు ఎంత అవసరమైతే అంత మొత్తంలో ఎరువులు వ్యాపారులు విక్రయిస్తున్నారు. ఈ ఏడాదైనా ఈ విధానం అమలైతే అదనపు ఎరువుల వినియోగానికి అడ్డుకట్టపడుతుంది. అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

**రైతుల్లో అవగాహన**

లక్ష్యాన్ని సాధించే దిశగా రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయ పద్ధతులను వాడటం వల్ల కలిగే ప్రయోజనాలను కరపత్రాలు, గోడ పత్రికలు, వివిధ ప్రచార సాధనాల ద్వారా, 'పొలం పిలుస్తోంది' వంటి కార్యక్రమాల ద్వారా రైతులలో మరింత అవగాహన పెంచేలా అధికారులు కృషి చేస్తున్నారు. సేంద్రియ పదార్థం నేలలకు అందడం ద్వారా భూమిలో సేంద్రియ పదార్థం పెరుగడం ద్వారా భూమి గుల్లబారి నీటిని నిల్వ చేసుకుని, పట్టి ఉంచుకునే సామర్థ్యం పెరుగుతుంది. నేలలో సూక్ష్మ జీవులు బాగా వృద్ధి చెంది మొక్కలకు కావలసిన ఎంజైములు, హార్మోన్లులను అందించడం వల్ల పంటలకు అందిస్తున్న ఎరువుల సారం మొక్కలకు త్వరగా అందుతుంది. సూక్ష్మ పోషక పదార్థాల లోపాలు రాకుండా ఉంటాయి. భూసారం మెరుగుపడి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడతాయి. వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు పాటించి ఎరువులు వినియోగిస్తే ఇటు రైతుకు అటు పంటకు మేలు.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్

# మానవాళి నడుమ

మానవాళిని 'నేను' నుంచి 'మనం' అనే భావనతో దగ్గరకు చేర్చిన గొప్ప హిందూ సంప్రదాయం రాఖీ బంధనం. సోదరీసోదరుల మధ్య నుంచి రాఖీ బంధనం ఇప్పుడు సామాజిక రక్షణకు ఆయుధమనే సూత్రంగా స్పష్టమయింది. యావత్ విశ్వాన్ని ఒక్కతాటిపై నిలిపే వసుధైవ కుటుంబకం వంటి మహోన్నత చింతనకు భారతీయులు నిరంతరం కట్టుబడి ఉండే విధంగా చేస్తున్న అపురూపమైన పండుగ రాఖీ. నిజానికి హిందూ సంస్కృతిలో వచ్చే పండుగలన్నీ సమాజాన్ని కలిపి ఒక ఏకత్వం వైపు నడిపించేవిగానే ఉంటాయి. ఆర్‌ఎస్‌ఎస్ ఈ పండుగకు మరింత శోభను, విస్తృత లక్ష్యాన్ని జోడించింది. ప్రతి స్వయంసేవక్ సాటి స్వయంసేవక్‌కు రాఖీ కట్టి, 'నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష. మనిద్దరం, దేశానికి రక్ష' అని ప్రతిజ్ఞ చేస్తారు.



ఏటా శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమికి రక్షాబంధన్ కార్యక్రమాన్ని భారతీయ సమాజం వేల సంవత్సరాల నుండి జరుపుకుంటున్నది. రక్షాబంధన్ సందర్భంగా ఒకరికొకరు రక్షాసూత్రం కట్టుకొని 'నీకు నేను రక్ష.. నాకు నీవు రక్ష' అంటూ సమాజంలో ఉన్న అందరి మధ్యలోను ఒక మానసికమైన అనుబంధాన్ని, ఆత్మీయతను నిర్మించుకుంటారు. రక్షాబంధాన్ని రక్షాసూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమిని రాఖీ పూర్ణిమ, నారియల్ పూర్ణిమ, కజారి పూర్ణిమ అని కూడా పిలుచుకుంటూ, రకరకాలుగా ఇదే ఆచారాన్ని పాటిస్తారు. సోదరుడు సోదరికీ, మానవాళి ప్రకృతికీ రక్ష అన్న ఆకాశమంత తత్త్వం ఇందులో ఉంది. నారియల్ పూర్ణిమను ఆచరించే విధానమే ఇందుకు నిదర్శనం. ఇది ప్రధానంగా మత్స్యకార కుటుంబాలలో ఉంది. వారు ఆరోజు సముద్రుడికి, వరుణుడికి



కొబ్బరికాయ, రాఖీ సమర్పిస్తారు. ఈ పండుగ వేళ సోదరుడి నుదుట తిలకం దిద్ది చేతికి రాఖీ కడుతుంది సోదరి. హారతి ఇచ్చి, మిఠాయి తినిపిస్తుంది. సోదరుడు ఆయురారోగ్యాలతో విలసిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తుందామె. ఇది సోదరీసోదరుల మానసికమైన అనురాగానికి ప్రతీక మాత్రమే కాదు, సామాజిక రక్షణకు ప్రతిన పూనుతూ ధరించే దీక్షా కంకణం కూడా. కొన్ని ప్రాంతాలలో ఇంకా అద్భుతమైన సంప్రదాయం ఉంది. సోదరుడికి రాఖీ కట్టే ముందే సోదరి తులసిమాతకు, ఆపై రావిచెట్టుకు రాఖీలు కడుతుంది. ఈ ప్రకృతిని రక్షిద్దాం అన్న సందేశంతో ఆ పని సోదరీమణులు చేస్తారు. దీనికే వృక్ష రక్షాబంధన్ అని పేరు. వారణాసిలోని కాలభైరవ స్వామి ఆలయంలో నల్లతాడు, జమ్ములోని వైష్ణోదేవి ఆలయంలో ఇచ్చే ఎరుపుసూత్రం కూడా ఇలాంటి భావనతో కూడిన బంధనాలే.

పురాణాలలోను, సమీపగతంలోను కూడా ఈ పండుగ ప్రస్తావన దర్శనమిస్తుంది. ఇతిహాస పరంగా– ద్రౌపదికి కృష్ణభగవానుడు రాఖీ కట్టాడని కొన్ని జానపద కథలు చెబుతున్నాయి. దేవదానవుల మధ్య యుద్ధాలు జరుగుతున్న కాలంలో శ్రావణ పౌర్ణమి గొప్పతనం ప్రస్తావనకు వస్తుంది. ఆ రోజే మనం ఇప్పటికీ రక్షాబంధన్ ఉత్సవం జరుపుకుంటున్నాం. ఆ యుద్ధంలో దేవతలు ఓటమిలు చవిచూస్తున్నారు. అప్పుడు దేవతలందరితో కలిసి ఇంద్రుడు దేవగురువు బృహస్పతిని దర్శించాడు. దేవగురువు సూచన మేరకు శ్రావణ పౌర్ణమి నాడు యజ్ఞం నిర్వహించి, అందులో నుండి వచ్చిన శక్తిని ఒక దారంలో నిక్షిప్తం చేసి, రక్షలాగా ఇంద్రుడికి కట్టింది, ఆయన భార్య శచీదేవి (భవిష్య పురాణం). తరువాత విజయం దేవతల వైపు వచ్చింది. అంటే స్త్రీ మూర్తి శచీదేవి కట్టిన రక్ష దేవతలకు శక్తిని కలిగించింది. రాక్షసగణం నుంచి రక్షణ కల్పించింది. పూర్వం రాజులు యుద్ధభూమికి వెళ్లే ముందు రాణులు వీర తిలకం దిద్ది, యుద్ధానికి పంపించేవారు. పురుషుడికి అవసరమైన శక్తి, ధైర్యం, శుభాశీస్సులు, విజయ కాంక్షను స్త్రీ మూర్తి అందించేది. స్త్రీ శక్తి స్వరూపిణి అని కూడా మనదైన భావన. కాబట్టి సోదరి, భార్య ఇద్దరితో సందర్భాన్ని బట్టి బంధనం కట్టించుకునే సంప్రదాయం ఉంది. స్త్రీపురుష బంధానికి అద్భుతమైన స్థాయి కల్పించిన ఆచారమిది. ప్రపంచంలో ఏ దేశం కూడా మహిళ పేరుతో లేదు. కేవలం మనమే మన భారతదేశాన్ని తల్లిగా భావించుకుంటాం. భారతమాతగా పిలుస్తాం. అందుకే ప్రపంచం మొత్తాన్ని మనం ఒక కుటుంబంలా భావించే తత్త్వం మన రక్తంలో చేరింది. దీని పేరే వసుధైవ కుటుంబకం అనే భావన. హిందూ సంస్కృతి చరాచర సృష్టిలో దైవత్వాన్ని దర్శిస్తుంది. దయగల హృదయమే భగవన్నిలయం అన్న భావన ఈ జాతికి జీవనాడి. దైవత్వంలో మానవత్వాన్నీ, మానవత్వంలో దైవత్వాన్నీ దర్శించడం అతి సహజ లక్షణం. ఈ

# ఏకాత్మ బంధం

లక్షణాలు క్రింది వివిధ రూపాలలో దర్శనమిస్తాయి. దయ, ప్రేమ, కరుణ, త్యాగం, సమర్పణ, శరణాగతి, భక్తి, సంవేదన శీలత, సత్యసంధత, శీల సంరక్షణ, ప్రతిజ్ఞా పాలన, పరోపకారం, క్షమాగుణం, ధర్మ సంరక్షణ, దీక్షా ధారణ, అనాథ రక్షణ, అన్నదానం, విద్యాదానం, జీవ కారుణ్యం, కర్తవ్య పాలన, ఇంద్రియ నిగ్రహం, అక్రోధం, శుచిత్వం, ధీరత్వం, అహింస, సర్వ ధర్మ సమభావన, వ్రత నిష్ఠ, భాతృ భావన, శాంతి, సమత్వము, మమత, అనురక్తి, ఆత్మీయత, జ్ఞాన సముపార్జన, వీటన్నింటినీ పుణికిపుచ్చుకున్న హిందూ సమాజం విశ్వమానవ కల్యాణం కోసం దీక్షా కంకణాన్ని ధరిస్తుంది.

పై దృక్పథంతో భారత ప్రభుత్వం తన సహజ తత్త్వచింతన ఆధారంగా విశ్వంలోని వివిధ దేశాలకు సహకారం అందించింది.

1. నేపాల్, టర్కీ దేశాల్లో భూకంపం వచ్చినపుడు వైద్య సహాయం (మందులు, వైద్య బృందాలు) నిత్యావసర వస్తువులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాల ద్వారా సహాయక చర్యలు అందించింది.

2. ప్రాణాంతకమైన కొవిడ్ 19 ప్రబలిన సమయంలో ప్రపంచంలోని దాదాపు 135 దేశాలకు ఉచితంగా కరోనా వ్యాక్సిన్ సరఫరా చేసి ప్రాణనష్టాన్ని ఆపగలిగింది.

3. పొరుగు దేశమైన శ్రీలంకలో ఆహారం, ఇంధన సంక్షోభం ఏర్పడిన విపత్కర పరిస్థితుల్లో గోధుమలు, బియ్యం, డీజిల్, పెట్రోల్‌తో బాటు ఆర్థిక సహాయం కూడా అందించి తన ఉదారతను చాటుకుంది.

4. మనం బాగుండాలంటే మన పొరుగువారు కూడా బాగుండాలనే సూత్రం ఆధారంగా అఫ్ఘానిస్తాన్‌లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమల స్థాపనకు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆర్థిక సహకారం అందించారు.

5. అణుశక్తి ప్రయోగాలు దేశ అభివృద్ధి కోసమే అని ఎలుగెత్తి చాటిన ఏకైక దేశం భారత్ మాత్రమే.

నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం చూపించగలిగే ఏకైక మార్గం మన హిందుత్వమే. అవతల భౌతిక సుఖాల వెంట పరుగెత్తే మార్గం ఉన్నది. కానీ అంతిమంగా మనిషి కోరుకునే మానసిక అలౌకిక ఆధ్యాత్మిక ఆనందం కేవలం హిందూ ధర్మంలోనే దొరుకుతుంది. ఎందుకంటే ఇతర ధర్మాలన్నీ "మేము మాత్రమే మోక్షాన్ని ఇస్తాము... మేము మాత్రమే పుణ్యాత్ములం... మిగతా సమాజాలు, సంస్కృతులన్నీ మోక్షాన్ని, ఆనందాన్ని ఇవ్వలేవు" అనే సంకుచిత వాదంతో నిలబడే ప్రయత్నం చేస్తున్నాయి. అందుకే విశాలమైన బంధుభావంతో ఉండే హిందూ ధర్మం వైపు చూసేవారు పెరుగుతున్నారు. హిందూ ధర్మంలో ఉండే సర్వేజనా సుఖినో భవంతు... అనే మంత్రంలో "సర్వజనులూ సుఖంగా ఉండాలి" అనే బంధు భావన ప్రపంచాన్ని హిందూ ధర్మం వైపు చూసేటట్టుగా చేస్తున్నది. కాలం మారుతూనే ఉంటుంది. కానీ కాల పరీక్షకు నిలిచిన అనేక పండుగలు భారతీయ జీవనంలో కనిపిస్తాయి. అలాగే రాఖీ పండుగ కూడా. రాఖీల ఆకృతులు మారాయి. జీవన విధానం కారణంగా, వేగం కారణంగా కుటుంబాలు సుదూరంగా వెళుతున్నాయి. ప్రపంచం ఇంతగా విస్తరించినా రాఖీ బంధన్ మాత్రం ఖండాంతరాల ఆవల నుంచి కూడా చేతిని బంధిస్తూనే ఉంది. రాఖీ అన్‌లైన్ పేరుతో భారత్‌లో ఒక వ్యవస్థ ఏర్పాటయింది. ప్రపంచంలో సోదరసోదరీ మణులు ఎక్కడ ఉన్నా రాఖీ పంపుకుంటున్నారు. ఒక సజీవ సమాజంలో కనిపించే ఏకత్వ భావన లక్షణమిది. రాఖీ భారతీయ సమాజం రక్షించుకుంటూ వస్తున్న ప్రవాహశీలతకు అద్దం పడుతున్నది.

**– కట్టా రాజగోపాల్,**

ప్రాంత ప్రచార ప్రముఖ్, ఆర్‌ఎస్‌ఎస్, తెలంగాణ

## మతోన్మాదం

బాంగ్లాదేశ్‌లో హిందువులపై మతోన్మాద ముస్లిం మూకల అరాచకాలు నానాటికి పెరిగిపోతున్నాయి. జులై 27న దైవదూషణను సాకుగా చూపించి రంగ్‌పూర్‌లో గంగాచార ఉపజిల్లా పరిధిలోని బేత్‌గిరి యూనియన్‌లోని 500 మందితో కూడిన ఓ ముస్లిం మూక 50 హిందూ కుటుంబాలపై దాడి చేసింది. వారికి చెందిన 15 ఇళ్లను ధ్వంసం చేసింది. అక్కడితో ఆగకుండా ఇళ్లలో ఉన్న విలువైన వస్తువులను మతోన్మాదులు దోచుకున్నారు. హిందువులను తరిమితరిమి మరీ కొట్టారు. దీంతో నిలువ నీడ లేని పరిస్థితిలో హిందువులు కట్టుబట్టలతో అక్కడి నుంచి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. రంజన్ రాయ్ అనే 18 ఏళ్ల హిందువు దైవదూషణ చేశాడనే ఆరోపణ ఇంతటి మతోన్మాద విధ్వంసకాండకు దారి తీసింది. స్థానికులు చెప్పినదాన్ని బట్టి రంజన్ రాయ్ మహమ్మద్ ప్రవక్త గురించి ఫేస్‌బుక్‌లో అనుచితమైన వ్యాఖ్యలు చేశాడనే ఆరోపణ ఉంది. అయితే దీనిపై తర్వాత చేపట్టిన దర్యాప్తులో అది నిరాధారమైందని తేలింది. అయితే ఇదేదీ తలకు ఎక్కించుకోని 500 నుంచి 600 ముస్లిం మతోన్మాదులు జులై 26 మధ్యాహ్నం నమాజ్ చేసిన తర్వాత ఒక్క చోటుకు చేరుకున్నారు. అలా వస్తూ వస్తూ వారి కూడా కర్రలు, ఇనుపరాడ్లు, నాటు ఆయుధాలు తెచ్చుకున్నారు.



## బాంగ్లాదేశ్‌లో 50 హిందూ కుటుంబాలపై దాడి

ముందుగా రంజన్ రాయ్ ఇంటిపై దాడి చేశారు. హిందువుల ఇళ్లను లక్ష్యంగా చేసుకున్నారు. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం మతోన్మాదులు నినాదాలు చేసుకుంటూ ఇళ్ల మీదకు వచ్చి పడ్డారు. అందినకాడికి దోచుకున్నారు. ఆ తర్వాత ఇళ్లను తగలబెట్టారు. జులై 27 సాయంత్రానికి యావత్ ప్రాంతం యుద్ధ రంగంగా మారిపోయింది. తరతరాలనాటికి ఇళ్లను వదిలిపెట్టి హిందూ పురుషులు, మహిళలు, చిన్నపిల్లలు ప్రాణభయంతో అక్కడి నుంచి పారిపోయారు. ఈ మొత్తం వ్యవహారంలో పోలీసులు వ్యవహరించిన తీరు దారుణంగా ఉంది. పోలీసులు మొదట్లో ముస్లిం మూకను ఆపడానికి ప్రయత్నించారు. ఆ తర్వాత ఆ మూకను వారి ఇష్టానికి వదిలివేశారని బాధితుల్లో ఒక బాలిక చెప్పింది. ఈ ఘోరంపై పోలీసులు చెబుతున్న మాటలు మరీ విడ్డూరంగా ఉన్నాయి. ఆఫీసర్–ఇన్‌చార్జ్ అల్ ఇమ్రాన్ మాట్లాడుతూ అదొక శాంతియుతమైన ఆందోళన అనుకొని వారందర్నీ ఒక చోట గుమిగూడటానికి అనుమతించాం. కానీ ఉన్నట్టుండి వారు దాడికి దిగారు. దాడిలో ఒక పోలీసు అధికారి కూడా గాయపడ్డారు అని చెప్పుకొచ్చారు. దాడులను ఆపడానికి అన్నట్టుగా సైన్యం చాలా ఆలస్యంగా రంగంలోకి దిగింది. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. దాడులకు పాల్పడినవారు పత్తాలేకుండా పోయారు. జులై 28నాటికి ఒక్కర్ని కూడా అరెస్టు చేయకపోవడం బాంగ్లాదేశ్‌లో ముస్లింల దాష్టీకానికి, హిందువుల దయనీయ స్థితికి అద్దం పడుతోంది.

**– జాగృతి డెస్క్**



దారిద్ర్యం నుంచి ధనం వైపునకు, అజ్ఞాన తిమిరం నుంచి సుజ్ఞాన దిశగా నడిపే దివ్య తేజోమూర్తి శ్రీమహాలక్ష్మిని విష్ణుపురాణం 'విశ్వమాత'గా అభివర్ణించింది. ధనం అంటే కేవలం స్థిరచరాస్తులే కాదు. ఆరోగ్యం, ఆయుష్షు, విద్యా, వివేకాలు, కీర్తిప్రతిష్ఠలు, అభయం, ధైర్యం, స్థయిర్యం, విజయం, వీర్యం, శౌర్యం, సాహసం, ధనధాన్యాలు, వస్తువాహనాలు, పుత్ర పౌత్రాదులు... ఇలా అన్నీ సంపదే. వీటన్నిటికి అధిదేవత శ్రీ మహాలక్ష్మి. మహిళలు తమ సౌభాగ్యం, కుటుంబ శ్రేయస్సు కోసం వరలక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. క్షీరసాగర మథనవేళ ఉద్భవించిన హాలాహలాన్ని పరమశివుడు స్వీకరించి 'నీలకంఠుడు' అయ్యిందీ ఈ మాసంలోనే కనుక, ఈ నెలలోని సోమవారాల్లో ఆయనకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహిస్తారు.

# 'విశ్వమాత'

లక్ష్మీనారాయణులది అవిభాజ్య బంధమని, వారిని అర్చించడం వల్ల ముక్తి లభిస్తుందని పెద్దల మాట. విష్ణు సహస్రపారాయణానికి ముందు మహాలక్ష్మిని స్తుతించినట్లే, లక్ష్మీదేవి అనుగ్రహం కలిగేందుకు మొదట శ్రీహరిని ఆరాధించాలని పూర్వాచార్యులు అనుగ్రహించారు. చపలచిత్తగా పేరున్న అమ్మవారు శ్రీహరిని మాత్రం వీడి ఉండరు. అంటే లక్ష్మీకటాక్షానికి విష్ణ్వారాధన ప్రధానంగా భావిస్తారు. లక్ష్మీదేవి వైకుంఠంలో 'మోక్షలక్ష్మి'గా ఉంటుందని, చతుర్విధ పురుషార్థాలకు ఆమె చతుర్భుజాలు ప్రతీకలని చెబుతారు. ఆమెను అర్చించే ప్రధాన పర్వదినమే వరలక్ష్మి వ్రతం. 'లోకంలో పరమ పావనమైన వ్రతం ఏది?' అన్న జగన్మాత పార్వతీదేవికి మహాదేవుడు దీనిని ఉపదేశించారని, ఆమె మొట్టమొదటిసారిగా వరలక్ష్మి వ్రతం ఆచరించారని భవిష్యోత్తర పురాణం పేర్కొంటోంది.

'వరం' అంటే శ్రేష్ఠమైన అని, 'లక్ష్మి' అంటే సకల శుభలక్షణాలు గల దేవత. ఆమె కరుణా కటాక్షాలతోనే సకల సంపదలు, శుభాలు కలుగుతాయని మహిళాలోక విశ్వాసం. అందుకే వర్ణ,వర్గ,భేదాలకు అతీతంగా వరలక్ష్మి వ్రతాన్ని శ్రద్ధగా ఆచరించడం సంప్రదాయకంగా వస్తోంది. ఈ వ్రతాన్ని శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు ఆచరించాలని 'వ్రతరత్నాకరం' పేర్కొంటోంది. అవకాశం లేనివారు ఈ మాసంలోనే ఇతర శుక్రవారం కూడా వ్రతం ఆచరించవచ్చని పెద్దలు ప్రత్యామ్నాయం సూచించారు. అమృతం కోసం దేవ దానవులు పాలకడలిని చిలికినప్పుడు శుక్రవారం నాడు అవతరించిన అమ్మవారిని విష్ణుపురాణం 'విశ్వమాత'గా అభివర్ణించింది. అందుకే లక్ష్మీదేవికి శుక్రవారం ప్రీతికరమైనదిగా చెబుతారు. భృగుప్రజాపతి తపస్సుకు మెచ్చి లక్ష్మీదేవి ఆయన తనయగా అవతరించినందున, ఆయన అధిపతిగా గల శుక్రవారం (భృగు వాసర) లక్ష్మీపూజకు శ్రేష్ఠమని శాస్త్రం. సౌమాంగల్యం, సత్సంతానాభివృద్ధి కోసం వరలక్ష్మిని ఆరాధిస్తారు. వైవాహిక జీవితం సవ్యంగా సాగాలని వివాహితలు, ఉత్తమ జీవిత భాగస్వాముల కోసం అవివాహితలు ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. ఆషాఢంలో పుట్టినింట ఉండే నవ వధువులు శ్రావణం ప్రవేశించాక, మొదటి మంగళవారం నోము జరుపుకుని మెట్టినింటికి చేరి వరలక్ష్మి వ్రతం చేసుకోవడం ఆచారంగా వస్తోంది. వివాహితలు శ్రావణంలోని శుక్రవారాలు లక్ష్మీపూజ, పెళ్లికాని

# ఆత్మీయ'ఖని' రాఖీ

సమైక్య జీవన సూత్రాలను, సమష్టి తత్త్వాన్ని ఆవిష్కరించేదే రాఖీ పండుగ. రక్షాబంధన్, రక్షా మంగళ్, రక్షా దివస్, రాఖీ పూనవ్, సలోని ఉత్సవ్ తదితర పేర్లతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో దీనిని జరుపుకుంటారు. రక్షాబంధన్ పేరిట రక్ష కట్టుకొనే సంప్రదాయం అనాదిగా ఉంది. భవిష్యోత్తర, విష్ణు, కూర్మ పురాణాలు రక్షాబంధన్ గురించి చెబుతున్నాయి. విష్ణుపురాణం రాఖీ పౌర్ణమిని 'బలేవా'గా ప్రస్తావించింది (బలేవా అంటే బలీయమైన శక్తి). దేశమంతటా బంధుభావంతో జరుపుకునేది రాఖీపండుగ. ఇది సోదరత్వానికి ప్రతీక. మనుషుల మధ్య ఆత్మీయ భావనను పెంపొందించడమే కాక కుటుంబ విలువలను పటిష్ఠ పరుస్తుంది. యుద్ధాలలో విజయసిద్ధి కోసం, దుష్టశక్తులను పారదోలేందుకు ఉద్దేశించిన ఈ రక్షాబంధన్ కాలక్రమంలో సోదర సోదరీ ప్రేమకు ప్రతీకగా మారింది. యుద్ధవీరులలో పట్టుదల, ఆత్మస్థయిర్యం కలిగేందుకు రక్ష కట్టేవారు. సోదరీమణులతో రక్ష కట్టించుకున్న వారికి యమకింకరుల బెడద ఉండదని యముడు తన సోదరికి యమునకు చెప్పినట్లు భవిష్యోత్తర పురాణం వెల్లడించింది. కురుక్షేత్ర సంగ్రామంలో పాండవుల విజయం కోసం రుక్మిణితో శ్రీకృష్ణుడు వారికి రక్ష కట్టించి. దానిని 'విజయపథం'గా అభివర్ణించాడని కథనం. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బాలా గంగాధర్ తిలక్ ఆ పండుగను 'స్వేచ్ఛాభారత్ రక్షా పర్వ్'గా వ్యవహరించారు.



యువతులు మంగళవారాలు మంగళగౌరి వ్రతం ఆచరించడం సంప్రదాయం.

ఈ వ్రతాన్ని ఆచరించేందుకు ప్రత్యేక నియమాలంటూ లేవని, నిశ్చలమైన భక్తితో దేవిని అర్చించి, వ్రత కథ చదివితే చాలని అంటారు. అమ్మవారి ధ్యాన, ఆవాహనలతో ప్రారంభమయ్యే వ్రతం షోడశోపచార, అంగపూజలు, అష్టోత్తరశత (సహస్ర) నామాలతో కొనసాగి, వ్రతకథతో పరిసమాప్తమవుతుంది. వ్రతకర్తలు ముత్తయిదువలకు...

***'ఇందిరా ప్రతిగృహ్ణాతి ఇందిరా వై దదాతి చ!***
***ఇందిరా తారికా ద్వాభ్యామ్ ఇందిరాయై నమో నమః'***

(తోటి ముత్తయిదువా! ఈ వ్రత పరిసమాప్తితో మనిద్దరం లక్ష్ములమే. మనందరిలోనూ,మన చేతి తోరాల్లోనూ లక్ష్మి ఉందని గ్రహించాను. లక్ష్మీ స్వరూపిణివై దీనిని స్వీకరించు) అని వాయనం ఇస్తారు. చారుమతీదేవి అనే భక్తురాలు ఈ వ్రతాన్ని ఆచరించి అష్టైశ్వర్యాలు, సకల శుభాలు పొందిందని

# విశిష్ట వ్రతం

పురాణాలు పేర్కొంటున్నాయి. దాని స్ఫూర్తితోనే ఈ వ్రతవిధానం అచరణలోకి వచ్చింది.

పసుపు, కుంకుమ, పూలు, సుగంధద్రవ్యాలు, ఆవునేతితో వెలిగే జ్యోతి రూపంలోనూ గౌరీదేవి కొలువై ఉంటుందని, అందుకే ఇంటికి వచ్చిన ముత్తయిదువులకు మంగళకరమైన వస్తువులు ఇచ్చి ఆశీర్వాదం పొందుతుంటారు. ఈ వేడుకల వల్ల ఆధ్యాత్మికతే కాక పాటు సామాజిక బంధాలు పటిష్టమవుతాయి. పేరంటం వేడుకలో ఇచ్చిపుచ్చుకోవడంతో పాటు స్నేహభావం, సహకార భావం పెంపొందే అవకాశం ఉంటుంది.

ఏనుగులతో అభిషేకం అందుకుంటున్న శ్రీమహాలక్ష్మిని ఉదయం నిద్రలేవగానే స్మరించడం వల్ల ఆరోగ్యానికి, సంపదకు లోటు ఉండదని శంకర భగవత్పాదులు అనుగ్రహభాషణ చేశారు. అష్టలక్ష్ములుగా భక్తజనావళిని అనుగ్రహించే శ్రీసతి గురించి ...

***'కమల నయన! నీవు కలచోటు సరసంబు***
***నీవు లేని చోటు నీరసంబు***
***కంబుకంఠి! నీవు కలవాడు కలవాడు***
***లేనివాడు నీవు లేని వాడు'***

అని కవిసార్వభౌముడు శ్రీనాథ మహాకవి చాటువులో చాటించాడు. ఇందుకు ప్రచారంలో ఉన్న పురాణగాథ కూడా అదే చెబుతుంది. ఒకసారి ఇంద్రుడు అహంకారం కొద్దీ విష్ణు ప్రసాదాన్ని ధిక్కరించి, అటు తరువాత పశ్చాత్తాపం చెందాడు. 'దైవారాధన, ప్రేమానురాగాలు, సదాచారం, ధర్మనిష్ఠ, విష్ణు-గోసేవ, శుచీశుభ్రత, సత్య సంభాషణంగల లోగిళ్లు లక్ష్మీనిలయాలు. అందుకు విరుద్ధంగా వ్యవహరించడమే కాక, సూర్యోదయ, సూర్యాస్తమయాల్లో నిద్రించే చోట లక్ష్మి క్షణమైనా నిలవదు' అని శ్రీహరి వివరించాడట. ఇది పురాణ గాథ అయినా, మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకునే హితోక్తులుగానే భావించాలి.



**డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి**
సీనియర్ జర్నలిస్ట్

## శ్రావణ పున్నమి వైశిష్ట్యం



ఈ మాసంలోని పున్నమికి ఎన్నో విశిష్టతలు. జ్ఞానప్రదాత, వాగీశ్వరుడు హయగ్రీవుడు అవతరించిన తిథి. కలియుగదైవం శ్రీనివాసుడి ఆవిర్భావం శ్రవణ నక్షత్ర యుక్త పౌర్ణమి నాడే. మహాలక్ష్మికి పరమేశ్వరుడు ధనాధిపత్యాన్ని, సరస్వతీమాతకు విద్యాధిపత్యాన్ని అనుగ్రహించినది ఈ తిథినాడే అని పురాణాలు చెబుతున్నాయి. సంస్కృత భాషను సృజించి, సర్వేశ్వరుడు బ్రహ్మకు జ్ఞానభాండంగా అందించినది ఈ తిథి నాడే అని శరభసంహిత పేర్కొంది. వైఖానస సంప్రదాయ ప్రవర్తకులు విఖానస మహర్షి కూడా ఆవిర్భవించిన తిథి. వేదాధ్యాయనం ఆరంభించే రోజు. 'ఇతర పున్నములు అనధ్యాయాలు.

శ్రావణ పౌర్ణమి అందుకు మినహాయింపు' అని వేదమూర్తులు చెబుతారు. అందుకే వేదాధ్యాయనాన్ని ఈ తిథినాడే ఆరంభిస్తారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ పౌర్ణమి నాడు సముద్రాన్ని పూజించే ఆచారం ఉంది. శ్రావణ పౌర్ణమికి రెండు నెలల ముందు సముద్రం తుపానులతో నిండి ఉండడం వల్ల సముద్రయానాన్ని నిలిపివేసి, పరిస్థితి చక్కబడిన తరువాత ఈ తిథి నాడు సముద్రాన్ని అర్చించి ప్రయాణం పునః ప్రారంభించేవారు. సాగరపూజ చేసి కొబ్బరికాయలు సమర్పిస్తారు కనుక నారికేళ పౌర్ణమి, నార్లీ పూర్ణిమ అంటారు.

## నూతన యజ్ఞోపవీతధారణ/ఉపాకర్మ



శ్రావణ పూర్ణిమ నాడు ద్విజులు నూతన యజ్ఞోపవీతధారణ చేస్తారు. జపహోమాది వైదిక క్రియల నిర్వహణకు దీక్షా సూచికగా నూతన యజ్ఞపవీతం ధరించాలని శాస్త్రం చెబుతోంది. గడచిన సంవత్సరంలో ఏమైనా దోషాలు చోటు చేసుకుంటే మంత్రసహిత నూతన యజ్ఞోపవీత ధారణతో సమసి పోతాయని పెద్దల మాట. ఈ తిథికి ముందు ఉపనయనం చేసుకొన్న వారికి ఉపాకర్మ నిర్వహిస్తారు. ఉపనయనం వేళ యజ్ఞోపవీతంలో కట్టే 'మౌంజి'ని నూతన యజ్ఞోపవీతాన్ని ధరింప చేస్తారు. ఉపాకర్మ వేదాధ్యయనానికి సంబంధించినది. దీనిని 'ఉపాకరణం' అని కూడా అంటారు. 'సంస్కార పూర్వం గ్రహణం స్యా దుపాకరణం శ్రుతేః'... సంస్కారం అంటే ఉపనయం. ఆనాటి నుంచి వేదాన్ని అధ్యయనం చేయడం ఉపాకరణం. కొత్తగా వేదాధ్యయనం మొదలు పెట్టడానికి, అధ్యయనం చేసిన దానిని జ్ఞాపకం ఉంచుకునేందుకు ఆవృత్తి చేయడం, వల్లె వేయడానికి కూడా ఈ రోజునే నిర్ణయించారు.

**భారత్–యు.కెల మధ్య సమగ్ర ఆర్థిక వాణిజ్య ఒప్పందం ఎట్టకేలకు కుదిరింది. దీన్నే సంక్షిప్తంగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం– ఎఫ్‌టీఏ అని వ్యవహరిస్తున్నారు. 2030 నాటికి ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 112 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలన్నది ఈ వాణిజ్య ఒప్పందం ప్రధాన లక్ష్యం. భారత్ పరంగా చూస్తే యూరప్ దేశాలతో కుదుర్చుకున్న రెండో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందమిది. మొదటిది యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో (ఐస్‌ల్యాండ్, లీచ్‌టెన్‌స్టైన్, నార్వే, స్విట్జర్లాండ్) కుదిరిన ఒప్పందం కాగా, రెండవది ప్రస్తుతం యు.కె.తో కుదుర్చుకున్నది.**



# సుంకాలకు పాతర..

ఐరోపా సమాఖ్య దేశాల కూటమి నుంచి బయటకు వచ్చిన తర్వాత ఇంగ్లండ్ కుదుర్చుకున్న మూడో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందమిది. ఈ ఒప్పందం ప్రకారం మనదేశం నుంచి బ్రిటన్ దిగుమతి చేసుకునే వస్తువుల్లో 99% వరకు ఎటువంటి సుంకాల విధింపు ఉండదు. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య 56 బిలియన్ డాలర్ల వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యం జరుగుతోంది. జులై 24న ఇరుదేశాల ప్రధానులు నరేంద్రమోదీ, కెయిర్ స్టార్మెర్ సమక్షంలో లండన్‌లో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. మనదేశ వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్, యు.కె. వాణిజ్యశాఖ మంత్రి జొనాథన్ రేనాల్డ్స్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఎఫ్‌టీఏపై గత మూడేళ్లుగా రెండు దేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ప్రస్తుత ఒప్పందం ద్వారా భారతీయ యువతకు నైపుణ్యాభివృద్ధికి కొత్త మార్గాలు ఏర్పడటంతో పాటు వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆర్థిక సేవలు, మేనేజ్‌మెంట్ కన్సల్టెన్సీ, ఆర్కిటెక్చరల్, ఇంజినీరింగ్ రంగాల్లో మంచి భవిష్యత్తును నిర్మించుకోవడానికి ఈ ఎఫ్‌టీఏ ఎంతగానో దోహదపడ గలదు. అంతేకాదు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, బ్రిటన్‌లో తమ కెరీర్‌ను వృద్ధి చేసుకోవాలనకునేవారికి ఎఫ్‌టీఏ మంచి ప్రోత్సాహాన్నిస్తుంది.

భారత్ ఒకవైపు యూరోపియన్ యూనియన్ –ఈయూ, యు.ఎస్.లతో వాణిజ్య చర్చలు కొనసాగిస్తునే మరోవైపు యు.కె.తో ఎఫ్‌టీఏ కుదుర్చుకోవడం గమనార్హం. ప్రపంచంలో అతిపెద్ద మార్కెట్ అయిన భారత్‌లోకి ప్రవేశించేందుకు ఈయూ, అమెరికాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. మొత్తంమీద పరిశీలిస్తే ఎఫ్‌టీఏకు లోబడి భారత్ నుంచి యు.కె. దిగుమతి చేసుకునే 90శాతం వస్తువులపై సగటున సుంకాలను 15% నుంచి 3%కు తగ్గించడం గమనార్హం. స్కాచ్ విస్కీపై విధిస్తున్న టారిఫ్ సగానికి సగం తగ్గించడం మద్యపాన ప్రియులకు ఆనందం కలిగించవచ్చు. వచ్చే పదేళ్లకాలంలో ఈ టారిఫ్ మరో 40% తగ్గనుంది. జర్మనీ వంటి యూరోపియన్ ఎగుమతిదారులతో సమానంగా మన వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల విధింపు, వస్త్రాలు, తోళ్ల ఉత్పత్తులపై సుంకాలు ఎత్తేయడం వల్ల బాంగ్లాదేశ్, కంబోడియా వంటి దేశాలకు మనదేశం గట్టి పోటీ ఇవ్వగలుగుతుంది. ఈ ఒప్పందం వల్ల మనదేశానికి చెందిన తోళ్లపరిశ్రమకు వచ్చే రెండేళ్ల కాలంలో అదనంగా 5% యు.కె.మార్కెట్ అందుబాటులోకి రాగలదని అంచనా. 2030 నాటికి ఎలక్ట్రానిక్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల ఎగుమతులు కూడా రెట్టింపు కాగలవు. రసాయనాల ఎగుమతులు వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి 30% నుంచి 40% వరకు, రత్నాలు, ఆభరణాల ఎగుమతులు వచ్చే మూడేళ్లకాలంలో రెట్టింపునకు చేరుకుంటాయని అంచనా. ఎఫ్‌టీఏ అమల్లోకి వచ్చిన తర్వాత వార్షికంగా యు.కె.కు వెళ్లే సాఫ్ట్‌వేర్ నిపుణుల సంఖ్య మరో 20% పెరుగుతుందని అంచనా. ఈ నేపథ్యంలో రానున్న కాలంలో భారత్‌కు, బ్రిటిష్ ఉత్పత్తుల ఎగుమతులు 60% వరకు పెరుగుతాయని యు.కె. అధికారులు అంచనా వేస్తున్నారు. బ్రిటిష్ కంపెనీలు మనదేశంలో నిర్మాణ రంగంలోకి ప్రవేశించడం కూడా ఆ దేశానికి కలిసొచ్చే అంశమే. ఎఫ్‌టీఏను కేంద్ర మంత్రివర్గం ఆమోదించాల్సి ఉంది. బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదం కూడా దీనికి అవసరం. దీంతో పాటు రెండు దేశాల మధ్య మరో ద్వైపాక్షిక ఒప్పందం కోసం చర్చలు కొనసాగుతుండటం విశేషం.

**యు.కె.నుంచి దిగుమతులు**

ఎఫ్‌టీఏ ప్రకారం యు.కె.నుంచి మనదేశానికి దిగుమతి అయ్యేవాటిల్లో శీతల పానీయాలు, చాక్లెట్లు, బిస్కెట్లు మొదలైనవి తక్కువ ధరలకు అందుబాటులోకి వస్తాయి. వెండిపై దిగుమతి సుంకం వచ్చే పదేళ్లకాలంలో క్రమంగా తొలగిస్తారు. లెన్సెస్, మైక్రోస్కోప్‌లపై విధిస్తున్న 11% సుంకాలు, వైద్య, మెడిటెక్ ఉపకరణాలపై విధిస్తున్న 13.75% సుంకాలు, సబ్బులు, పర్ఫ్యూమ్‌లు, నెయిల్‌పాలిష్ వంటి వాటిపై విధిస్తున్న 10% సుంకాలు రద్దవుతాయి. విద్యుత్ వాహనాలకు కొన్ని ప్రత్యేక కోటాలపై 110% నుంచి 10%కు సుంకాలు తగ్గుతాయి. అదేవిధంగా రోల్స్ రాయిస్, ల్యాండ్ రోవర్, బెన్‌ట్లీ, ఆస్టన్ మార్టిన్ వంటి వాహనాల ధరలు తగ్గుతాయి. వైద్య పరికరాలు, ఏరోస్పేస్ ఉపకరణాల విషయంలో వినియోగదారులు, పరిశ్రమలు ప్రయోజనం పొందుతాయి. బ్రిటన్ నుంచి భారత్ దిగుమతి చేసుకునే స్కాచ్ విస్కీపై ప్రస్తుతం విధిస్తున్న టారిఫ్ 150% నుంచి 75%కు

# అవకాశాల జాతర..!

తగ్గించడం వల్ల వీటి ధరలు బాగా తగ్గనున్నాయి. రాబోయే పదేళ్లకాలంలో ఈ సుంకాలను 40%కు తగ్గిస్తారు. దీంతో మనదేశ వినియోగదారులకు మరింత తక్కువ ధరకే విస్కీ లభించే అవకాశముంది. ఆల్కాహాలిక్ బేవరేజెస్‌పై సుంకాల తగ్గింపు వల్ల అంతర్జాతీయ బ్రాండ్‌లు మన వినియోగదారులకు మరింత అందుబాటు ధరల్లో లభించనున్నాయి. బాటిల్ ధరపై రూ.300 పరిమితి విధించడం వల్ల ఈ ప్రయోజనాలు పరిమితిలోనే ఉంటాయనేది నిపుణులు చెబుతున్న మాట! ఈ ఒప్పందం ప్రకారం బ్రిటిష్ కంపెనీలు భద్రతాపరంగా సున్నితమైన పనులను మినహాయించి ఇతరాలపై రెండు బిలియన్ డాలర్ల వరకు టెండర్లలో పాల్గొనవచ్చు. అంటే ఏటా మనదేశంలో యు.కె. 40వేల విలువైన టెండర్లలో పాల్గొనడానికి వీలవుతుంది. వీటి మొత్తం విలువ రూ.4.09 లక్షల కోట్లు! ఎఫ్‌టీఏ నేపథ్యంలో 6 బిలియన్ పౌండ్ల పెట్టుబడులు బ్రిటన్‌కు రానున్నాయి. వీటివల్ల యు.కె. వ్యాప్తంగా 2200 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. యు.కె.కు చెందిన కార్మికులకు ఏటా 2.2 బిలియన్ పౌండ్ల మేర వేతనాలు పెరుగుతాయి. వస్త్రాలు, ఆహార ఉత్పత్తులు, పాదరక్షలు వంటివి బ్రిటన్ పౌరులకు తక్కువ ధరలోనే అందుబాటులోకి వస్తాయి.

**భారత్ నుంచి ఎగుమతులు**

భారత్ నుంచి నూటికి నూరుశాతం ఎగుమతులపై బ్రిటన్ ఏ విధమైన సుంకాలు విధించదు. వీటిల్లో వస్త్రాలు, పాదరక్షలు, 95% వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధ రసాయనాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులు ఉన్నాయి. ఏటా భారత్ నుంచి యోగా, చెఫ్‌లు వంటి 1800 మంది సాంస్కృతిక, వెల్‌నెస్ రంగాలకు సంబంధించిన నిపుణులను యు.కెలో పనిచేయడానికి అనుమతిస్తారు. నర్సులు, ఆర్కిటెక్ట్‌లు ఇతర నిపుణులను గుర్తిస్తారు. బ్రిటన్‌లో సంస్థలను నడుపుతూ, ఫ్రీలాన్సర్లుగా ఉంటున్నవారికి అక్కడి 36 రకాల సేవారంగాలు అందుబాటులోకి వస్తాయి. 35 రంగాలకు సంబంధించిన భారతీయ నిపుణులు ఇంగ్లండ్‌లో ఇక రెండేళ్లపాటు పనిచేయవచ్చు. దీనివల్ల ఏటా 60వేలమంది ఐ.టి. నిపుణులకు ప్రయోజనం ఉంటుందని వాణిజ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. టీసీఎస్, టెక్‌మహేంద్ర, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్, విప్రో వంటి సంస్థలకు ఇది ప్రయోజనకరం కాగలదు. ఈ ఒప్పందం ప్రకారం భారతీయ నిపుణులకు మూడేళ్లపాటు యు.కె.సామాజిక భద్రత చెల్లింపు నుంచి మినహాయింపునిస్తారు.

**2022లో చర్చలు ప్రారంభం**

ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై రెండు దేశాల మధ్య 2022 జనవరిలో చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది మే 6వ తేదీ నాటికి ఈ చర్చలు ముగిసి ఒప్పందం కోసం ఒక సూత్రప్రాయ అంగీకారానికి రాగా, జులై 24న సంతకాలు జరిగాయి. మే, 2021 లో అప్పటి బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్, మనదేశ ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయినప్పుడు రెండు దేశాలమధ్య మరింత లోతైన సంబంధాలు కొనసాగించడానికి ఒక అంగీకారానికి వచ్చారు. ఫలితంగా ఇరుదేశాలమధ్య అడ్డంకులు తొలగిపోతూ ఎఫ్‌టీఏకు దారితీసాయి. జనవరి, 2022లో ఎఫ్‌టీఏపై చర్చలు మొదలయ్యాయి. చర్చలు అదే ఏడాది దీపావళి పండుగలోగా పూర్తికావాలని బోరిస్ జాన్సన్ అన్నారు. అదే ఏడాది అక్టోబర్‌లో బ్రిటన్ మంత్రి కెమి బెడనోచ్ మాట్లాడుతూ "మాకు చర్చలు ఎంత వేగంగా ముగిసాయన్నది కాదు, ఎంత నాణ్యవంతంగా జరిగాయన్నది ప్రధానం" అని అన్నారు. డిసెంబర్, 2023నాటికి 13 రౌండ్ల చర్చలు జరిగాయి. 2024లో రెండు దేశాల్లో ఎన్నికల కారణంగా చర్చలను వేగవంతం చేయాలని నిర్ణయించారు. అయితే చాలా అంశాలపై ఏకాభిప్రాయం కుదరలేదు. నిపుణులకు వీసాలివ్వాలని భారత్ చేస్తున్న డిమాండ్‌పై ప్రతిష్టంభన ఏర్పడింది. జనవరి 10, 2024న 14వ రౌండ్ చర్చలు మొదలయ్యాయి. యు.కె.లో భారతీయ కార్మికులకు సామాజిక భద్రతా చెల్లింపులకు భారత్ చేసిన డిమాండ్ ను కెమి బెడనోచ్ నిరాకరించారు. మార్చి నెలలో మళ్లీ చర్చలు జరిగాయి. ఎఫ్‌టీఏకు ముందు ఒక ద్వైపాక్షిక ఒప్పందం కుదుర్చుకోవాలని బ్రిటన్ ఒత్తిడి తెచ్చింది. బ్రిటన్ వాణిజ్యవేత్తలు మనదేశంతో కుదుర్చుకునే ఎఫ్‌టీఏ అంత ప్రయోజనకరం కాదన్నారు. బదులుగా గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్‌తో ఒప్పందం మంచిదన్నారు.

భారత ప్రభుత్వం ఎన్నికలపై దృష్టి పెట్టడంతో 14వ రౌండ్ చర్చలు నిష్ఫలమయ్యాయి. మార్చి 12, 2024న ప్రధాని నరేంద్రమోదీ, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌లు ఫోన్‌లో మాట్లాడారు. చర్చలను వేగవంతం చేయాలని నిర్ణయించారు. అయితే భారత్‌లో ఎన్నికలు ముగిసేవరకు చర్చలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఏప్రిల్ ప్రారంభంలో మనదేశ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ కొత్త ప్రభుత్వం పదవీ బాధ్యతలు స్వీకరించిన 100 రోజుల్లోగా ఎఫ్‌టీఏ చర్చలు కొలిక్కి రావాలనేది తమ అజెండా అని స్పష్టం చేసింది. యు.కె. విధిస్తున్న కార్బన్ ట్యాక్స్ నుంచి మినహాయింపు, భారత కార్మికులకు వీసాల జారీలో రాయితీలు, సామాజిక భద్రత ఒప్పందం కోసం భారత్ డిమాండ్ చేసింది. మే 28, 2024న మనదేశానికి చర్చలకు రావలసిన బ్రిటిష్ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం యు.కె.లో ఎన్నికల కారణంగా రాలేదు. తర్వాత ఎఫ్‌టీఏకు సంబంధించి వస్తుసేవలు, పెట్టుబడులు, మేధోసంపత్తి హక్కులు వంటి వాటితో సహా 26 చాప్టర్లపై చర్చలు పూర్తయ్యాయి. రూల్స్ ఆఫ్ ఆరిజిన్ (ఒక వస్తువు ఉత్పత్తి అయ్యే దేశానికి వర్తింపజేసే నిబంధనలు. 'ఆర్థిక జాతీయత'ను ఈ నిబంధనల ప్రకారం నిర్ణయిస్తారు), విద్యుత్ వాహనాలపై విధించే సుంకాలపై రాయితీలు, స్కాచ్ విస్కీ, సామాజిక భద్రత ఒప్పందం, కార్బన్ బోర్డర్ ట్యాక్స్, ఆర్థిక సేవల సరళీకరణ వంటి అంశాలు, ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందం అపరిష్కృతంగానే ఉండిపోయాయి.

**కొత్త ప్రభుత్వాల నేతృత్వంలో ఓ కొలిక్కి**

జూన్ 4, 2024 నాటికి మళ్లీ నరేంద్రమోదీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు కావడాన్ని, యు.కె. వ్యూహాత్మక నిపుణులు, ఎన్నికల పరిశీలకులు ఒక సానుకూల పరిణామంగా చూశారు. జూన్ 14, 2024న 50వ జి7 సదస్సులో ప్రధాని మోదీ, యు.కె. ప్రధాని రిషి చర్చలను ఒక కొలిక్కి తేవాలని నిర్ణయించారు. తర్వాత బ్రిటన్‌లో జరిగిన ఎన్నికల్లో సర్ కెయిర్ స్టార్మర్ ప్రధాని అయ్యారు. ఇద్దరు ప్రధానులు ఫోన్‌లో మాట్లాడుకొని ఎఫ్‌టీఏను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అంగీకరించారు. 2024లో రియో డి జెనైరోలో జీ20 సదస్సులో మోదీ, స్టార్మర్‌లు చర్చల పున:ప్రారంభానికి నిర్ణయించారు. జనవరి 14, 2025న చర్చలు మొదలయ్యాయి. 90శాతం వాణిజ్య ఒప్పందం పూర్తయిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏప్రిల్ 9న ప్రకటించారు. వలస కార్మికుల వీసాలపై ఒక అంగీకారానికి వచ్చారు. విస్కీ, విద్యుత్ కార్లు, ఔషధాలపై చర్చలు ఇంకా ఓ కొలిక్కి రాలేదు. ఎట్టకేలకు మే 6న ఎఫ్‌టీఏపై ఒక అంగీకారానికి వచ్చామని మోదీ ప్రకటించడంతో కథ సుఖాంతమైంది.



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

# విశ్వాన్ని ఐక్యం చేసే

**భారతీయ మజ్దూర్ సంఘ్ – బీఎంఎస్ భారతదేశ కార్మిక వర్గం హక్కులు, గౌరవం కోసమని 70 సంవత్సరాలుగా అవిశ్రాంతంగా, అంకితభావంతో పనిచేస్తోంది. ఏకాత్మ మానవతావాదం సూత్రాలపై స్థాపితమైన దీని ప్రస్థానం సమాజంలోని చివరి వ్యక్తిని ఉద్ధరించే అంత్యోదయ స్ఫూర్తిని**

బీఎంఎస్ వ్యవస్థాపకుడు దత్తోపంత్ ఠేంగ్డీ బీఎంఎస్ అనేది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సృష్టి అని తరచు వ్యాఖ్యానించేవారు. ఆయన ఆర్ఎస్ఎస్ రెండవ సర్‌సంఘ్‌చాలక్ పరమ పూజనీయ గురూజీ గోల్వాల్కర్ సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో ఈ సంస్థను స్థాపించారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్, తదనంతరం ఏర్పడిన ప్రధాన జాతీయ కార్మిక సంఘాల్లో బీఎంఎస్ చివరిది. అయినప్పటికీ కేవలం 34 సంవత్సరాల్లో దేశంలోనే అతి పెద్ద జాతీయ కార్మిక సంఘంగా ఎదిగింది. బీఎంఎస్ తన ప్రస్థానంలో ఇతర కార్మిక సంఘాలు తరచుగా విస్మరించే సమస్యలను పరిష్కరించింది.

భారత్‌కు శక్తిమంతమైన కార్మిక సంఘ ఉద్యమంతో కూడిన ఒక ఘనమైన సంప్రదాయం ఉంది. ప్రముఖ నాయకులు, కార్మిక సంఘ ఉద్యమానికి కీలకమైన నేతలు ఎం.కె.గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, దత్తోపంత్ ఠేంగ్డీ వంటి మహోన్నత వ్యక్తుల నేతృత్వంలోని అవిశ్రాంత పోరాటాల ఫలితంగా నేడు కార్మికులు హక్కులను, వృత్తి జీవితంలో పురోగతిని అనుభవిస్తున్నారు.

**జాతీయ స్ఫూర్తి కీలకంగా..**

కార్మికులకు మంచి వేతనాలు, పని పరిస్థితులను నిర్ణయించే కృషిలో బీఎంఎస్ మొదట్నుంచీ ముందంజలో ఉంది. అది ఎల్లప్పుడూ సంపాదన, ఆహారం వంటి అంశాలకు మించి ఆలోచించింది. లోతైన దేశభక్తి లక్షణంతో ప్రత్యేకతను సంతరించు కుంది. కార్మిక రంగంలో 'శ్రామిక శక్తిని జాతీయం చేయాలి' అని పిలుపును ఇచ్చింది. అది 'రాజకీయ యూనియనిజమ్', కేవలం 'రొట్టె, వెన్న ట్రేడ్ యూనియనిజమ్' రెండింటిని గట్టిగా తిరస్కరించింది. బీఎంఎస్ చర్చల్లో కార్మికుల కోసం మాత్రమే కాకుండా కార్మికులు, యజమానులతో పాటు అన్ని పారిశ్రామిక విషయాల్లో మూడవ, అత్యంత కీలకమైన భాగస్వామిగా సమాజాన్ని పరిగణించింది. కార్మికులు మెరుగైన వేతనాలు, మెరుగైన పని పరిస్థితుల కోసం ప్రయత్నిస్తున్నప్పుడు అలాంటి ప్రయత్నాలు దేశ నిర్మాణానికి అర్థవంతంగా దోహదపడాలని బీఎంఎస్ నిరంతరం నొక్కి చెప్పింది. ఈ సమతుల్య దృష్టి దాని స్ఫూర్తిదాయకమైన నినాదం 'దేశ్ కే హిత్ మే కరేంగే కామ్, కామ్ కే లేంగే పూరే దామ్' (మనం దేశ ప్రయోజనాల కోసం పనిచేస్తాం, చేస్తున్న పనికి పూర్తి వేతనాన్ని పొందుతాము) లో ఉంది. జాతీయ సంక్షోభ సమయాల్లో నిరంతరం దేశసేవలో పాల్గొనాలని భారతీయ కార్మికులకు బీఎంఎస్ పిలుపునిచ్చింది. 1962లో చైనా దురాక్రమణ సమయంలో, 1965, 1971 ఇండో–పాక్ యుద్ధాల సమయంలో, బాంగ్లాదేశ్ విముక్తి సమయంలో యుద్ధం దిశగా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతుగా బీఎంఎస్ ముందుకు వచ్చింది. భావ సారూప్యం కలిగిన కార్మిక సంఘాలను కూడగట్టింది. రాష్ట్రీయ మజ్దూర్ మోర్చాను ఏర్పాటు చేసింది. అదే సమయంలో అన్ని నిరసన కార్యక్రమాలను, డిమాండ్లను నిలిపివేసింది.

**అణచివేత కాలంలో ప్రతిఘటన స్వరం**

జూన్ 25, 1975న ఇందిరాగాంధీ ఆత్యయిక పరిస్థితిని విధించారు. దీనికి ప్రతిస్పందనగా లోక్ సంఘర్ష్ సమితి ఏర్పడింది. బీఎంఎస్, సీఐటీయూ, హెచ్ఎంఎస్, హెచ్ఎంకేపీ ఒక సంయుక్త సర్క్యులర్‌ను జారీ చేశాయి. అయితే అప్పటి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆందోళనను కొనసాగించడానికి ఇతర కార్మిక సంఘాలు భయపడినప్పటికీ బీఎంఎస్ వీధుల్లోకి వచ్చింది. ఫలితంగా 5,000 మందికి పైగా బీఎంఎస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. దాదాపు 111 మందిని నిర్బంధ మీసా చట్టం కింద జైలులో పెట్టారు. ఆత్యయిక పరిస్థితిలో బీఎంఎస్ చేసిన సాహసోపేతమైన ప్రతిఘటన, త్యాగాలు దేశవ్యాప్తంగా కార్మికుల విశ్వాసాన్ని గెలుచుకున్నాయి. ఇది ఆత్యయిక పరిస్థితిని ఎత్తివేసిన తర్వాత సంస్థ వృద్ధికి దారి తీసింది. దత్తోపంత్ ఠేంగ్డీ మొదటిసారిగా బీఎంఎస్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ 1977లో భారతీయ ప్రతినిధి బృందంలో భాగంగా స్విట్జర్లాండ్ సందర్శించారు. అక్కడ జెనీవాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సంస్థ–ఐఎల్‌వో 63వ అంతర్జాతీయ కార్మిక సమావేశానికి హాజరయ్యారు. 1980 నాటికి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం బీఎంఎస్‌ను ఐఎన్‌టీయూసీ తర్వాత దేశంలో రెండవ అతిపెద్ద జాతీయ కార్మిక సంఘంగా ప్రకటించింది.

దీని తరువాత అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌వో) వంటి సంస్థలు నిర్వహించే అంతర్జాతీయ సమావేశాలకు వెళ్లే ప్రతి భారతీయ కార్మిక సంఘాల ప్రతినిధి బృందంలోనూ బీఎంఎస్‌కు అధికారికంగా ప్రాతినిధ్యం లభించింది. 1989లో నిర్వహించిన ధ్రువీకరణ ఆధారంగా బీఎంఎస్‌ను దేశంలోనే అతిపెద్ద



జాతీయ కార్మిక సంఘంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. ఫలితంగా 1990లలో ఐఎల్‌వో తదితర అంతర్జాతీయ సంస్థలు చేపట్టే కార్యక్రమాలకు భారత ప్రతినిధులను నడిపించే బాధ్యతను బీఎంఎస్‌కు అప్పగించింది.

బీఎంఎస్ 1990ల నుంచి ఐఎల్‌వో సహా ప్రపంచ కార్మిక వేదికలకు భారత ప్రతినిధులను నడిపించడం ప్రారంభించింది. బీఎంఎస్ కార్మికుల ప్రయోజనాలను కాపాడటానికి భారతదేశంలోని కార్మిక సంఘాల మధ్య ఐక్యతను పెంపొందించడానికి నిరంతరం కృషి చేసింది. 1980లో బీఎంఎస్ కార్మిక దినోత్సవంగా జరుపుకునే విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొనడానికి వివిధ కార్మిక సంఘాల నాయకులను ఆహ్వానించింది. జూన్ 4, 1981న ప్రభుత్వ లోపభూయిష్ట కార్మిక వ్యతిరేక విధానాలను

# శ్రమశక్తి నిర్మాణం

**కలిగి ఉంటుంది. బీఎంఎస్ విలువలలో మమేకమై సమ్మిళిత వృద్ధిని సాధించడంలో భారత్‌లో అతిపెద్ద కార్మిక సంఘంగా కొనసాగు తోంది. ఏడు దశాబ్దాల ఈ మైలురాయి న్యాయ మైన, సామరస్యపూర్వకమైన శ్రామిక శక్తి పట్ల దాని అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.**

ఎదుర్కోవడానికి బీఎంఎస్ సహా ఎనిమిది జాతీయ కార్మిక సంఘాలు, జాతీయ పారిశ్రామిక సమాఖ్యలతో కూడిన జాతీయ ప్రచార కమిటీ ఏర్పడింది. 1986లో, పది జాతీయ కార్మిక సంఘాలు మరోసారి ఐక్యమై జాతీయ ఐక్యత, నిరాయుధీకరణ, జాతి వివక్ష వంటి విస్తృత సమస్యలను



పరిష్కరించడానికి ఒక ఉమ్మడి వేదికను ఏర్పాటు చేశాయి. బీఎంఎస్ ఈ ఉమ్మడి వేదిక ఏర్పాటును స్వాగతించింది. ప్రపంచ శాంతి, సామరస్యాలను పెంపొందించే దృష్టితో వేదిక కార్యకలాపాలలో ప్రముఖ పాత్ర పోషించింది. ఆర్థికరంగంలో పనిచేసే సంస్థగా, వ్యక్తులు, దేశం రెండింటి ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుంది. ఇది స్వదేశీ భారత్ ఆర్థిక కార్యకలాపాల ఆదర్శాలకు ఊతమిచ్చింది. 1984లో హైదరాబాద్‌లో జరిగిన బీఎంఎస్ ఏడవ జాతీయ సమావేశంలో, 'సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ఆర్థిక స్వాతంత్ర్య యుద్ధం'ను బీఎంఎస్ ప్రకటించింది.

**టెక్నాలజీకి ఉద్యోగాలను పణంగా పెట్టరాదు**

కంప్యూటర్ల పరిచయం ఉద్యోగులపై కొత్త సాంకేతికత ప్రభావం కలిగించే ఒత్తిడిపై ప్రశ్నలను లేవనెత్తింది. నేటికీ, పరిశ్రమ 4.0, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్, రోబోటిక్స్, తదితర ఉపాధి రంగాన్ని ఆక్రమించే ఆవిష్కరణల చిక్కులతో ప్రపంచం సతమతమవు తోంది. సాంకేతికత, యంత్రాలు ఉద్యోగుల స్థానాన్ని భర్తీ చేయడానికి బదులుగా వారికి సాయంగా ఉండాలని బీఎంఎస్ గట్టిగా విశ్వసిస్తుంది. ఉద్యోగులు అత్యధికంగా ఉన్న దేశంగా భారత్ హోదాను దృష్టిలో ఉంచుకుని, సాంకేతిక పరిజ్ఞానాలను వాటి అసలు రూపంలో 'స్వీకరించడం' కంటే భారతీయ పరిస్థితులకు అనుగుణంగా 'స్వీకరించాలి' అని బీఎంఎస్ వాదిస్తుంది. అలా చేయని పక్షంలో అది ఉపాధిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. బీఎంఎస్ తదనుగుణంగా 1981లో హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఉద్యోగులను భర్తీ చేసే పరికరాలకు నిరసనగా 1984ను 'కంప్యూటరీకరణ వ్యతిరేక సంవత్సరం'గా పాటించాలని నిర్ణయించింది. అయితే పరిశోధన, రక్షణ, వాతావరణ శాస్త్రం, సముద్ర శాస్త్రం వంటి సంక్లిష్ట రంగాలలో కంప్యూటర్లను ఉపయోగించడాన్ని బీఎంఎస్ వ్యతిరేకించలేదు. కంప్యూటరీకరణతో ఉద్యోగాలపై పడే ప్రభావంపై, ముఖ్యంగా బ్యాంకింగ్ వంటి రంగాలలో పడే ప్రభావంపై చర్చించడానికి సంబంధిత భాగస్వాములతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కూడా బీఎంఎస్ డిమాండ్ చేసింది. అయితే బీఎంఎస్ డిమాండ్ చేసిన నాలుగు దశాబ్దాల తరువాత కృత్రిమ మేధ, రోబోటిక్స్ వ్యాప్తి పట్ల ఆందోళనలు, వాదనల మధ్య ప్రపంచం మరోసారి అదే తరహా చర్చలో నిమగ్నమై ఉండటం విశేషం.

బీఎంఎస్ అంతర్జాతీయ వేదికపై వర్గ విభజన కమ్యూనిస్ట్ నినాదం "ప్రపంచ కార్మికులారా, ఏకం కండి!" స్థానంలో సామరస్యంతో కూడుకున్న "కార్మికులారా, ప్రపంచాన్ని ఏకం చేయండి!" అనే నినాదాన్ని ఇచ్చింది. ప్రపంచ కార్మిక సంఘాల ఉద్యమాలతో సానుకూల సంబంధాలను కొనసాగించింది. ముఖ్యంగా, 1991 నవంబర్‌లో మాస్కోలో ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య – డబ్ల్యూఎఫ్‌టీయూ కమ్యూనిస్టులకు అనుకూలంగా నిర్వహించిన సమావేశానికి బీఎంఎస్‌ను ప్రత్యేక అతిథిగా ఆహ్వానించింది. ఈ సమావేశంలో బీఎంఎస్ వ్యవస్థాపక సభ్యుడు ప్రభాకర్ ఘాటే నిజమైన కార్మిక సంఘాల ఉద్యమం కోసం బీఎంఎస్ అనుసరిస్తున్న రాజకీయేతర ఆదర్శాలను ప్రపంచం ముందు



గురూజీ, ఠేంగ్డీజీ

ఉంచారు. అభివృద్ధి చెందుతున్న దేశాలతో వాణిజ్య ఒప్పందాలలో సామాజిక నిబంధనను చేర్చాలంటూ ఐఎల్‌వో చేసిన ప్రతిపాదనను బీఎంఎస్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఉత్పాదకతలో బాల కార్మికులను వినియోగించుకుంటున్నారనే ఆరోపణతో ఆయా దేశాల నుంచి దిగుమతులను నిషేధించే లక్ష్యంతో ఐఎల్‌వో ప్రతిపాదించిన సామాజిక నిబంధన, భారత్, నేపాల్ వంటి దేశాల ఎగుమతులపై దుష్ప్రభావాన్ని చూపిస్తుంది. అప్పటి బీఎంఎస్ ప్రతినిధి ఆర్. వేణుగోపాల్ దీనికి వ్యతిరేకంగా అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలను కూడగట్టారు. మహిళా కార్మికులకు సాధికారత కల్పించడం కోసమని, బీఎంఎస్ 1981లో కోల్‌కతాలో జరిగిన సమావేశంలో బీఎంఎస్ మహిళా విభాగాన్ని స్థాపించింది. ఏప్రిల్,1994 న వైవిధ్యభరితమైన భారత్‌లో మత సామరస్యాన్ని పెంపొందించడానికి సర్వపంత్ సమదార్ మంచ్‌ను నెలకొల్పింది. 1995లో పెరుగుతున్న పారిశ్రామిక కాలుష్యం, దాని ప్రతికూల ప్రభావాలను పరిష్కరించడానికి 'పర్యావరణ్ మంచ్'ను ప్రారంభించింది. తద్వారా 'ప్రకృతి మాత పొదుగు నుంచి పాలను పిండుకోవాలి తప్ప కోయరాదు' అనే భారతీయ తత్వానికి ఊతమిచ్చింది.

**అధునాతన కార్మిక ఉద్యమాలకు నేతృత్వం**

నవంబర్ 23, 2011న, బీఎంఎస్ ఢిల్లీలో ఒక చరిత్రాత్మక సభను నిర్వహించింది. దాదాపు 2 లక్షల మంది కార్మికులు ఆ సభకు హాజరయ్యారు. అది ఇటీవలి దశాబ్దాలలో అపూర్వమైన బల ప్రదర్శనకు ఒక తార్కాణంగా నిలిచింది. ఆ సందర్భంగా బీఎంఎస్ నిరంతర ఆందోళన ప్రారంభమైనట్లు ప్రకటించింది. బీఎంఎస్ ప్రదర్శన ఇతర కార్మిక సంఘాలకు స్ఫూర్తినిచ్చింది. అందుకు నిదర్శనం అన్నట్టుగా ఆయా సంఘాల నాయకులు ఆ మరుసటి రోజే బీఎంఎస్ కార్యాలయానికి వచ్చారు. బీఎంఎస్ నాయకత్వాన్ని అంగీకరించారు. ఉమ్మడి కార్యాచరణకు ఉపక్రమించారు. మార్చి 28, 2012న, ఫిబ్రవరి 20–21, 2013లో బీఎంఎస్ నాయకత్వంలో అన్ని జాతీయ కార్మిక సంఘాలు కలిసికట్టుగా రెండు దేశవ్యాప్త సమ్మెలు చేశాయి.

# విశ్వకర్మ జయంతి X మే డే

విశ్వకర్మన్ హవిష వవృధనః- (ఋగ్వేదం 10.81.6.) భారతదేశ చరిత్రలో ఇతరుల కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన గొప్ప వ్యక్తుల సుదీర్ఘ సంప్రదాయాన్ని విశ్వకర్మ ప్రారంభించారు. ఆయన ప్రపంచంలోనే మొట్టమొదటి శ్రమజీవి. శ్రమకు ఆచార్యుడు. వివిధ కులాల శ్రమ విభాగాలకు చెందిన చాలా మంది తాము విశ్వకర్మ వారసులమని భావిస్తారు. నైపుణ్యంతో కూడుకున్న పని ద్వారా సమాజానికి సేవ చేసిన గౌరవనీయులైన వృత్తి కార్మికులను విశ్వకర్మలు అని పిలుస్తారు. పాశ్చాత్య చరిత్రలో శ్రమ ఎల్లప్పుడూ దోపిడీకి గురవుతూనే ఉంది. పాశ్చాత్య చరిత్రలో బానిసత్వ కాలంలో, యజమానికి తన బానిసల జీవితంపై కూడా హక్కు ఉంది. అయితే పారిశ్రామిక విప్లవం తర్వాత పెద్ద కర్మాగారాలు ఆవిర్భవించాయి. కర్మాగార ప్రాంగణంలో కలిసి పనిచేసే వేలాది మంది కార్మికులు తమను తాము వ్యవస్థీకృతం చేసుకున్నారు. ఆ కారణంగా పాశ్చాత్య సమాజం నెమ్మదిగా కార్మికులను గుర్తించడం ప్రారంభించింది. అయితే భారతదేశంలో వేదకాలం నుంచి శ్రమకు సమాజంలో ఉన్నతమైన గౌరవప్రదమైన స్థానం ఉంది. దైవత్వాన్ని సంతరించుకున్న విశ్వకర్మ శ్రమ గౌరవానికి ప్రతీకగా నిలుస్తారు. విశ్వకర్మ నమూనా శ్రమపై ప్రస్తుత ఆలోచనా విధానంలో మార్పును సూచిస్తుంది. దానిలో ఒక అంశం ఏమిటంటే, బీఎంఎస్ కుటుంబాన్ని పారిశ్రామిక సంబంధాలకు ఒక నమూనాగా అంగీకరించింది, అంటే 'పారిశ్రామిక కుటుంబం'. ఇది పశ్చిమ దేశాల యజమాని-సేవకుడు సంబంధానికి లేదా కమ్యూనిస్టుల వర్గ శత్రువు భావనకు భిన్నంగా ఉంది. పశ్చిమం నుండి దిగుమతి చేసుకున్న మేడే శ్రమను సానుకూలంగా ప్రేరేపించడంలో విఫలమవు తుంది. అయితే విశ్వకర్మ జయంతి ఆ విషయంలో సఫలమవుతుంది. అందుకనే బీఎంఎస్ మేడేను కార్మిక దినోత్సవంగా జరుపుకోకూడ దని నిర్ణయించింది. బదులుగా, విశ్వకర్మ జయంతిని జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటుంది. భారతదేశంలోని అనేక రాష్ట్రాలు కూడా అధికారికంగా విశ్వకర్మ జయంతిని కార్మిక దినోత్సవంగా ప్రకటించాయి.



ఈ సమ్మెలు గణనీయమైన ప్రభావాన్ని చూపాయి. ప్రభుత్వం, యజమానులు, మీడియా, కార్మిక రంగానికి చెందిన వారందరి దృష్టిని ఆకర్షించాయి. ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆఖరి క్షణంలో నేరుగా జోక్యం చేసుకున్నారు. కార్మిక సంఘాలతో చర్చించడానికి, వారి డిమాండ్లను పరిష్కరించడానికి నలుగురు మంత్రులతో ఒక బృందాన్ని నియమించారు. మే 17, 2013న ఢిల్లీలో జరిగిన భారత కార్మిక సదస్సు సందర్భంగా కార్మిక సంఘాల డిమాండ్లను ప్రధానమంత్రి బహిరంగంగా గుర్తించారు. దేశవ్యాప్తంగా కార్మికులలో కొత్త ఆశను, నూతన ఉత్సాహాన్ని కలిగించారు.

రెండు సంవత్సరాలకు పైగా విరామం తర్వాత, అల్లకల్లోల కార్మిక పరిస్థితుల మధ్య జూలై 20-21, 2015లో జరిగిన 46వ భారతీయ కార్మిక సదస్సు ఒక కీలకమైన మలుపునకు దారి తీసింది. ఈ సదస్సులో భాగంగా బీఎంఎస్ ప్రతినిధి అధ్యక్షతన 'కార్మిక చట్ట సంస్కరణలు'పై ఏర్పాటైన కమిటీ సమావేశానికి మూడు సామాజిక భాగస్వాములైన యజమాని సంస్థలు, 11 జాతీయ కార్మిక సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు హాజరయ్యారు. భవిష్యత్తులోఅన్ని కార్మిక చట్టాలకు కీలకమైన మూడు అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. అవి 1.కార్మికుల హక్కులు, సంక్షేమం, 2.సంస్థల స్థిరత్వం, ఉద్యోగాల కల్పన, 3.పారిశ్రామిక శాంతి. నాలుగు కార్మిక కోడ్‌లు ముసాయిదా దశలో ఉన్నప్పుడు, బీఎంఎస్ ప్రతినిధుల బృందం ప్రభుత్వంతో సంప్రదింపుల ప్రక్రియలో చురుకుగా పాల్గొంది. అదే సమయంలో ప్రతిపక్షాలకు చెందిన ఇతర జాతీయ కార్మిక సంఘాలు బహిష్కరించాయి. బీఎంఎస్ చురుకైన సంప్రదింపుల ఫలితంగా, అనేక ప్రధాన కార్మిక అనుకూల సంస్కరణలు, ముఖ్యంగా కార్మిక ప్రయోజనాల సార్వజనీకరణ వైపు అడుగులు కోడ్‌లలో విజయవంతంగా చేరాయి. అయితే, కొన్ని నిబంధనలు ఇప్పటికీ తీవ్రమైన ఆందోళన కలిగించే నియమాలను కలిగి ఉన్నాయి. అందువల్లనే వేతన నియమావళి, సామాజిక భద్రతా నియమావళి అనేక అంశాలలో చారిత్రాత్మకమైనవిగా, విప్లవాత్మకమైన విగా పరిగణనకు నోచుకుంటున్నాయి. అయినా, బీఎంఎస్ మిగిలిన రెండు కోడ్‌లలో కార్మిక వ్యతిరేక నిబంధనలను సవరించడానికి నిరంతర పోరాటానికి కట్టుబడి ఉంది.

**అంతర్జాతీయ కార్మిక వేదికపై భారతీయ గళం**

బీఎంఎస్ ప్రపంచ నాయకత్వంలో కూడా కొత్త పాత్రను పోషించింది. 2016లో మొదటిసారిగా బ్రిక్స్ కార్మిక సంఘాల ఫోరమ్ అధ్యక్ష పదవిని చేపట్టింది. అదే ఏడాది భారతదేశంలో జరిగిన బ్రిక్స్ సదస్సు నిర్వహణ, ఆతిథ్యం అంతర్జాతీయ ప్రతినిధుల ప్రశంసలు అందుకుంది. బీఎంఎస్ అధ్యక్షతన 2021లో కోవిడ్ మహమ్మారి నడుమ బ్రిక్స్ సదస్సు మరోసారి ఆన్‌లైన్‌లో జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన, భారత్ ఆతిథ్యం వహించిన జీ-20 సదస్సుతో 2023 సంవత్సరం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. సదస్సులో కీలకమైన అంశాలలో ఒకటైన లేబర్ 20 (ఎల్20)కి భారత్‌లో అతిపెద్ద జాతీయ కార్మిక సంఘం హోదాలో బీఎంఎస్ అధ్యక్షత వహించింది. ఎల్ 20 సదస్సుకు 29 దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. ఇది ఇప్పటివరకు అత్యంత విస్తృతంగా ప్రాతినిధ్యం వహించిన ఎల్20 సదస్సుగా నిలిచింది.

మే 2025లో, ఇండో-పాక్ సంఘర్షణ సమయంలో దేశ సరిహద్దులను కాపాడుతున్న సైనికులకు బీఎంఎస్ తన తిరుగులేని మద్దతును ప్రకటించింది. సంఘర్షణ సమయంలో ఉత్పత్తికి ఆటంకం కలిగించే సమ్మెలు లేదా ఆందోళనలను ప్రోత్సహించేది లేదని ప్రతిజ్ఞ చేసింది. ఒక దేశం దాని శ్రామిక జనాభాలో ఎక్కువ మంది తక్కువ ఆర్థిక ప్రమాణాలు, పేదరికం, దుర్బలత్వంలో కొట్టుమిట్టాడుతున్నప్పుడు తాను అభివృద్ధి చెందినట్టుగా చెప్పుకోలేదు. అందువల్ల, బీఎంఎస్ దాని పునాది భావజాలం 'ఏకాత్మ మానవతావాదం'లో ముఖ్యమైన అంశంగా 'అంత్యోదయ'- చివరి కార్మికుడి అభ్యున్నతి - అనే తత్వాన్ని దృఢంగా ప్రోత్సహించింది. దత్తోపంత్ ఊహించిన భారతీయ సామాజిక క్రమం ఈ భావనలో లోతుగా పాతుకుపోయింది. బీఎంఎస్ దశాబ్దాలుగా భారత్ కార్మిక రంగాన్ని మార్చడంలో కీలక పాత్ర పోషించింది. అంత్యోదయ దృక్పథం పూర్తిగా సాకారం అయ్యే వరకు తన పోరాటాన్ని కొనసాగిస్తుంది. 70 సంవత్సరాల బీఎంఎస్ ప్రస్థానాన్ని ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే, బీఎంఎస్ దేశానికి, దాని శ్రామిక శక్తికి అచంచలమైన అంకిత భావం, నిస్వార్థ సేవకు నిదర్శనంగా నిలుస్తుంది. ఇది రాబోయే సంవత్సరాల్లో దాని లక్ష్యం నెరవేరు తుందని నిర్ధారించే వారసత్వంగా వాసికెక్కుతుంది.



**సాజీ నారాయణన్ సీకే**
**బీఎంఎస్ మాజీ అధ్యక్షుడు**

**'ఆర్గనైజర్' నుంచి**




# కులగణనపై కాంగ్రెస్ కాకి లెక్కలు

బ్రిటిష్ పాలకుల నుండి వారసత్వంగా అందుకున్న విభజించు, పాలించు సూత్రాన్ని అమలు పరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అందులో భాగంగానే తెలంగాణలో నిర్వహించిన కులగణనను, రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు అంశాలపై జాతీయ స్థాయిలో చర్చకు, ప్రచారానికి ప్రాధాన్యతను ఇస్తోంది. 2024 లోక్ సభ ఎన్నికల ముందు నుంచే కాంగ్రెస్ పార్టీ దేశంలో కులగణన కోసం డిమాండ్ చేసింది. ఇదే అంశంపై ఆ పార్టీ వైఫల్యాలను పరిశీలిస్తే బడుగు, బలహీన వర్గాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే హక్కే లేదని గత చరిత్ర చెబుతోంది.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతున్న సందర్భంగా రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ బృందం కీలకాంశాలను పక్కదారి పట్టించేలా కులగణన, రిజర్వేషన్ల విషయాలను తెరమీదకు తెస్తోంది. తెలంగాణలో నిర్వహించిన కులగణనను ఒక నమూనాగా తీసుకోవాలని, రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ వేదికగా డిమాండ్ చేస్తోంది. తెలంగాణ కాంగ్రెస్ నేతలను వెంటబెట్టుకొని హస్తినలో చేస్తున్న హడావిడికి తెలుగు మీడియాలో ప్రచారం లభిస్తున్నా జాతీయ స్థాయిలో, ఇతర రాష్ట్రాల్లో పట్టించుకునే వారే లేరు. ప్రజెంటేషన్ అంటూ ఒక రోజు, మరుసటి రోజు బాగీదారీ న్యాయ్‌సమ్మేళన్ పేరుతో కులగణనపై కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణను స్ఫూర్తిగా తీసుకోవాలని ఊదర గొడుతున్న కాంగ్రెస్ పార్టీ అధినేతలు ఆ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో గతంలో నిర్వహించిన కులగణన విఫలమైనట్టు ఒప్పుకున్నట్టే. అంతేకాక గతంలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం చేసిన కులగణన కూడా తప్పుడు లెక్కలంటూ ఆమోదించినట్టే.

తెలంగాణ కాంగ్రెస్ నేతలతో కలిసి ఢిల్లీలో ఈ రెండు రోజుల కార్యక్రమాల్లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాకుండా హాస్యాస్పదంగా కూడా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం తరహాలో నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఖర్గే చెప్పడం మరింత హాస్యాస్పదం. తెలంగాణ కంటే ముందే కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టినా ఆ నివేదికను బట్టబయలు చేయకుండా రాష్ట్రంలో మరోసారి కులగణన చేపడతామని చెప్పడం వెనుక కారణాలేమున్నాయో ఆయన చెబితే బాగుంటుంది. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో దేశంలోని ఓబీసీలు అందరూ కాంగ్రెస్‌కు మద్దతిచ్చారని ఖర్గే ఆయనను స్తుతించారు. దేశ వ్యాప్తంగా ఓబీసీలందరూ రాహుల్ గాంధీ వెంటే ఉంటే లోక్ సభ ఎన్నికల్లో, అనంతరం జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ ఎందుకు పరాజయం మూటగట్టుకుందో ఖర్గేతో పాటు ఆయన పార్టీకే తెలియాలి.

రాహుల్ గాంధీ మరో అడుగు ముందుకేసి గత యూపీఏ ప్రభుత్వ హయాంలో 2004లో కులగణన చేపట్టకపోవడం తన తప్పేనని, పార్టీ తప్పు కాదని మొక్కుబడి వివరణ ఇచ్చారు. ఆయన ప్రకటనలోనే అహంభావం కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఒక వ్యవస్థ కాదని, అంతా వారి కుటుంబ కబంధ హస్తాల్లోనే ఉంటుందని ఈ వ్యాఖ్యలతో తేటతెల్లమైంది. రాహుల్ గాంధీ చేసిన ఈ ప్రకటనతో కాంగ్రెస్ మరో విషయాన్ని కూడా స్పష్టం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. యూపీఏ ప్రభుత్వ హయాంలో నిర్ణయాలు రాహుల్ గాంధీ ఆదేశాలతోనే జరిగేవా..? మన్మోహన్ సింగ్ ప్రభుత్వం సొంతంగా నిర్ణయాలు తీసుకునేదా..? యూపీఏ ప్రభుత్వ హయాంలో ఏ అధికారాలు లేని రాహుల్ అప్పుడు కులగణన చేయకపోవడం తన తప్పేనని ప్రకటించడంలో ఆంతర్యమేమిటి..?

రాహుల్ గాంధీ ప్రకటనతో దీర్ఘకాలికంగా కాంగ్రెస్ బడుగు, బలహీన వర్గాలకు చేసిన అన్యాయం బట్టబయలైంది. చివరిసారిగా దేశంలో అధికారికంగా బ్రిటిష్ పాలకుల హయాంలో 1931లో జనాభా లెక్కల్లో నిర్వహించిన కులగణనలో కూడా ఓబీసీలు 50 శాతానికిపైగా ఉన్నారు. అంటే దేశంలో ఓబీసీలే అధికంగా ఉన్నా వారిని పట్టించుకోకుండా స్వాతంత్ర్యానంతరం దీర్ఘకాలికంగా పాలించిన కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తే, ఇప్పుడు రాహుల్ గాంధీ 2004 తర్వాత అది కూడా ప్రత్యేకించి నరేంద్ర మోదీ హయాంలోనే ఏదో జరిగిపోయినట్టు మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టే. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక భారత తొలి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రాహుల్ గాంధీ ముత్తాత జవహర్‌లాల్

నెహ్రూ 1951లో జనగణనలో భాగంగా కులగణన చేపట్టవద్దని, కేవలం ఎస్సీ, ఎస్టీ లెక్కలనే సేకరించాలని ఆదేశించారు. కులాల వారీగా లెక్కలు చేపడితే దేశంలో సామాజిక వర్గాల్లో విద్వేషాలకు తావిస్తుందనే భావనతో ఆయన కులగణనను నిలిపివేశారని చెప్పుకున్నారు. ఇప్పుడు రాహుల్ గాంధీ ఓబీసీలకు తానేదో తప్పు చేశానని అనుకుంటే, గతంలోనే కులగణనను ఆపేసిన నెహ్రూ అంతకంటే పెద్ద తప్పే చేశారని రాహుల్ ఒప్పుకున్నట్టేనా..? అనంతరం 1961 జనాభా లెక్కల్లో కూడా ఇదే పంథాను కొనసాగించిన నెహ్రూ ప్రభుత్వం, కులగణనను కావాలంటే రాష్ట్రాలు సొంతంగా చేసుకోవచ్చని సూచించడంతో దేశంలో అప్పటి నుంచి కులాలవారీగా ఓబీసీ లెక్కలకు తెరపడింది.



ప్రతి పదేళ్లకు దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల సేకరణ సమయంలో కులగణన డిమాండ్లు వచ్చినా గత కాంగ్రెస్ ప్రభుత్వాలు 1971, 1981, 1991, 2001లో జనగణనలు కులరహిత లెక్కలతోనే చేపట్టాయి. 2011లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం జనగణనతో పాటు సామాజిక, ఆర్థిక, కుల వివరాలను సేకరించినా, అప్పుడు కేవలం జనాభా లెక్కలనే బహిరంగపరిచి మిగతా అంశాల గణాంకాలను దాచిపెట్టింది. 2011 జనగణన సమయంలో లోక్‌సభలో నాటి ప్రతిపక్ష బీజేపీ నాయకురాలు సుష్మాస్వరాజ్ జనాభా లెక్కల్లో భాగంగా కులగణన చేపట్టాలని మన్మోహన్ సింగ్ ప్రభుత్వాన్ని కోరగా, దీనికి సమాధానంగా అప్పటి హోంశాఖ మంత్రి చిదంబరం కులగణన నిర్వహించడం అసాధ్యమని చెప్పారు. దీనికి భిన్నంగా ఇప్పుడు పదేళ్లు అధికారానికి దూరం ఉన్న కాంగ్రెస్ కులగణనను అస్త్రంగా చేసుకోవాలని చూస్తోంది. అప్పుడు కుదరదని చెప్పిన చిదంబరం నేటికీ కాంగ్రెస్ కీలక నేతల్లో ఒకరు. అప్పుడు సాధ్యంకాదని చెప్పిన ఆ పార్టీ ఇప్పుడు దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని, తమ ఒత్తిడితో నరేంద్ర మోదీ కులగణనకు ఒప్పుకున్నారని ప్రగల్భాలు పలకడం వారి అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట.

మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో భారత రిజిస్ట్రార్ నేతృత్వంలో 2011లో దేశ వ్యాప్తంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక, కులగణన సర్వేలో దేశంలోని కులాలను, ఉపకులాలను, ఇతరులను 46,73,034 వర్గాలుగా విభజించి గందరగోళం సృష్టించారు. ఈ వివరాలపై అభిప్రాయాలు కోరుతూ 2014లో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఆ జాబితాలు పంపగా, వీటిలో 8,19,58,314 పొరపాట్లున్నట్లు పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి కేంద్రానికి సమాచారం అందింది. వీటిలో 6.7 కోట్ల పొరపాట్లను సరిచేసినా, మరో కోటికి పైగా అవకతవకలు అపరిష్కృతంగా మిగిలిపోయాయి. దీంతో స్వాతంత్ర్యం అనంతరం అనేక తర్జనభర్జనల తర్వాత తొలిసారిగా దేశవ్యాప్తంగా చేపట్టిన కులాల లెక్కలు కాగితాలకే పరిమితమయ్యాయి. తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కారు శాస్త్రీయంగా కులగణన చేపట్టిందని కోడై కూస్తున్న కాంగ్రెస్ బృందం ముందుగా గత యూపీఏ ప్రభుత్వం అశాస్త్రీయంగా కులాల లెక్కలు నిర్వహించిందని బహిరంగంగా ఒప్పుకోవాలి.

నరేంద్ర మోదీ ప్రభుత్వం 2014 నుంచి విజయవంతంగా కొనసాగుతున్న దశలో ఆయన ప్రత్యర్థులు కులగణనను ఒక పాచికగా చేసుకున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో కర్ణాటక ప్రభుత్వం, నితీష్ కుమార్ నేతృత్వంలో బిహార్ ప్రభుత్వం ఆయా రాష్ట్రాల్లో కులగణన చేశారు. కర్ణాటకలో 2015లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడితే అది అటకెక్కింది. సామాజిక కుల, ఆర్థిక, విద్యా అంశాల వివరాల సేకరణ కోసం 2014లో కమిషన్‌ను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏప్రిల్, 2015లో సర్వే ప్రారంభించింది. ఈ సర్వేపై అప్పుడు కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ఇప్పటిలానే హడావిడి చేసింది. క్షేత్రస్థాయిలో జూన్, 2015 నాటికి సర్వే పూర్తి కాగా, జులై , 2015 నాటికి డాటా ఎంట్రీ కూడా పూర్తయ్యింది. దీర్ఘకాలం తర్జనభర్జనల తర్వాత దాదాపు మూడు సంవత్సరాల తర్వాత మార్చి 2, 2018న కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించినా సిద్ధరామయ్య ప్రభుత్వం వివరాలను బయట పెట్టలేదు. మార్చి 27, 2018న రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడింది. ఈ ప్రక్రియ అంతా చూస్తే నాటకాలను రక్తి కట్టించడంలో కాంగ్రెస్‌కు ఎవరూ సాటి రారని చెప్పవచ్చు. సుదీర్ఘకాలంగా రాష్ట్రంలో చేపట్టిన సర్వే తప్పులు తడకలుగా ఉండడంతోనే నివేదిక వచ్చిన తర్వాత ఎన్నికల ప్రకటనకు 25 రోజుల సమయమున్నా బహిరంగపర్చలేదు. అనంతరం జరిగిన శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో కులగణన చేసిన కాంగ్రెస్‌ను కర్ణాటక ప్రజలు ఓడించారు.

2018 కర్ణాటక ఎన్నికల్లో పరాజయం పొందిన కాంగ్రెస్ జేడీ (ఎస్)తో చేతులు కలిపి మళ్లీ అధికారాన్ని పంచుకున్నా కులగణపై ప్రస్తావనే తేలేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నేతృత్వం వహించిన జేడీ(ఎస్) నేత, ముఖ్యమంత్రి కుమారస్వామి కూడా ఈ తేనెతుట్టెను కదపలేదు. అనంతరం రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాలతో ఏర్పడిన బీజేపీ ప్రభుత్వం లోపభూయిష్టంగా ఉన్న ఈ కులగణన నివేదికను తృణీకరించింది. 2023లో ఏర్పడిన సిద్ధరామయ్య ప్రభుత్వం 2015 కులగణన నివేదికను కేబినెట్‌లో ప్రవేశపెట్టినా దానిపై పార్టీలో విభేదాలు రావడంతో అటకెక్కించి, ఇప్పుడు రాష్ట్రంలో మళ్లీ తాజాగా కులగణన చేస్తామని ప్రకటించడం ఓట్ల రాజకీయమే. కర్ణాటకలో బలమైన లింగాయత్, వొక్కలింగాల సామాజిక వర్గాల నుండి 2015 కులగణన నివేదికపై తీవ్ర వ్యతిరేకత రావడంతో సిద్ధరామయ్య ప్రభుత్వం వెనకడుగు వేసింది. ఇప్పుడు తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన కులగణనను ఆదర్శంగా తీసుకోవాలని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఖర్గే, రాహుల్ గాంధీ తొలుత కర్ణాటక కులగణనలో తాము పూర్తిగా వైఫల్యం చెందామని ప్రకటిస్తే బాధ్యతాయుతంగా ఉండేది.

కర్ణాటక తర్వాత బిహార్‌లో కులగణన చేపట్టారు. ఆ రాష్ట్రంలో నితీశ్‌కుమార్ ప్రభుత్వం రెండు దశలలో కులగణన పూర్తి చేసింది. జనవరి, 2023లో సర్వే ప్రారంభించింది. మే, 2023లో ముగించింది. తొలుత సర్వేపై స్టే విధించిన రాష్ట్ర హైకోర్టు అనంతరం ఆగస్టు, 2024లో దానిని తొలగించింది. అక్టోబర్ 2, 2023న, గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం నివేదికను అధికారికంగా విడుదల చేసింది. ఈ గణాంకాల్లో రాష్ట్రాల్లోని కులాలను, ఉపకులాలను పరిగణనలోకి

తీసుకోవడంలో శాస్త్రీయత పాటించలేదని, పలు అవకతవకలు, గందరగోళం జరిగిందని, న్యాయ బద్ధంగా జరగలేదని అధికార జేడీ(యూ)లోని కొందరు నేతలతో పాటు బీజేపీ, కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలు ఆరోపించాయి. లెక్కల్లో పలు తప్పుడు తడకలున్నాయనే విమర్శలొచ్చాయి. మరోవైపు రాష్ట్రంలో కులగణన అధికార మార్పుకు కూడా కారణమైంది.

కాంగ్రెస్ పార్టీ భాగస్వామిగా ఉన్నప్పుడే బిహార్‌లో నితీశ్ కుమార్ ప్రభుత్వం కులగణన పూర్తి చేయగా, అందులో అనేక లోపాలున్నాయనే విమర్శలున్నాయి. ఇటు ఆ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో కూడా తొలుత చేసిన కులగణనపై విమర్శలు రావడంతో ఇప్పుడు మళ్లీ చేపడుతామని అంటున్నారు. కులగణనను శాస్త్రీయంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ పార్టీ తెలంగాణను నమూనాగా తీసుకోవాలని చెప్పడం హాస్యాస్పదం. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కులగణనలో కూడా అనేక లోపాలున్నాయనే వార్తలున్నాయి. విమర్శలను ఆధారాలతో తిప్పికొట్టాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రకటనలు చేయడానికే ప్రాధాన్యతనిస్తోంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో 2014లో కేసీఆర్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించినా, ఆ లెక్కలను అధికారికంగా విడుదల చేయలేదు. అయితే పలు అధ్యయనాలు, విశ్లేషణల ద్వారా వెలుగులోకి వచ్చిన గణాంకాల ప్రకారం రాష్ట్ర జనాభాలో బీసీ సామాజిక వర్గం 51 శాతంపైగా ఉన్నట్టు బయటపడింది. దీనికి ముస్లింలోని 10 శాతం బీసీలను కలుపుకుంటే రాష్ట్రంలో మొత్తం బీసీల జనాభా 61 శాతం. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన కులగణనలో బీసీలు 46.25 శాతం, ముస్లింలోని బీసీలు 10.08 శాతం కలుపుకొని మొత్తం బీసీల శాతం 56.33 శాతంగా తేల్చడంతో దుమారం రేగుతోంది. కాంగ్రెస్ చెబుతున్న 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకిస్తే అసలైన బడుగు, బలహీన సామాజిక వర్గాలకు కోతపడి వారికి 32 శాతమే లభించి నష్టం జరగడం ఖాయం. దీనిపై ప్రశ్నిస్తే ముస్లింలలో పేదలు లేరా అంటారు.

అన్ని వర్గాల్లోని పేదలకు నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇప్పటికే 10 శాతం ఈబీసీ కింద రిజర్వేషన్లను కల్పిస్తుందనేది గమనార్హం. ఇక త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం కులగణన, బీసీ రిజర్వేషన్ అంశాన్ని తెరపైకి తెచ్చిందనేది సుస్పష్టం. విద్య, ఉపాధి, స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ చట్టసభల్లో బిల్లును ఆమోదించిన రేవంత్ రెడ్డి సర్కార్ కేంద్ర ప్రభుత్వం బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించడం లేదనే సాకుతో రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. బిల్లులో పేర్కొన్న విద్య, ఉపాధి అంశాలు ఆర్డినెన్స్‌లో మాయం కావడమే కాంగ్రెస్ ఎన్నికల రాజకీయాలకు నిదర్శనం.

భారత తొలి ప్రధాని నెహ్రూ కులగణనను ఆపేశారు. తర్వాత ఆయన కుమార్తె ఇందిరా గాంధీ, అనంతరం ఆమె కుమారుడు రాజీవ్ గాంధీ కూడా దీనిపై ముందుకు సాగలేదు. ఇప్పుడు రాహుల్ గాంధీ దేశంలోని ఓబీసీ వర్గాలకు తానే న్యాయం కల్పిస్తున్నట్టు రోజుకో ప్రకటనతో రోజుకో కొత్త నాటకానికి తెరదీస్తుండటం కులగణన అంశంతో ఈ కుటుంబం దేశ ప్రజలను ఎంత వంచిస్తుందో అర్థమవుతోంది. కర్ణాటకలో పార్టీ చేపట్టిన కులగణనలో వైఫల్యం చెంది, ఇప్పుడు తెలంగాణను ఓ నమూనాగా తీసుకోవాలని డిమాండ్ చేయడం వారికే చెల్లింది. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని ఇప్పటికే నిర్ణయించిన నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఆ ఘనత దక్కుతుందనే అక్కసుతోనే తెలంగాణను ముందుకు తెచ్చి రాజకీయ పాచికను వేస్తోంది. మరోవైపు రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ ఎత్తేయాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ తాము అధికారంలో ఉన్నప్పుడు ఆ పని ఎందుకు చేయలేదో దేశ ప్రజలకు చెప్పాలి.

తెలంగాణ కులగణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ వేదికగా చేపట్టిన కార్యక్రమాలలో ఆ పార్టీ నేతలు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ, ఒకరిని ఒకరు పొగుడుకుంటూ బీజేపీ ప్రభుత్వంపై, మోదీపై విమర్శలు గుప్పించారు. ఒకరితో ఒకరు స్ఫూర్తి పొందామంటూ ప్రకటించుకున్నారు. అదే స్ఫూర్తి ప్రత్యర్థులను విమర్శించడంలో కూడా కొనసాగింది. 'మోదీకి సామర్థ్యం లేదని' రాహుల్ గాంధీ అంటే, 'నరేంద్ర మోదీ కన్వర్టెడ్ బీసీ' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమం పార్టీలో వారి వారి బలాలను నిరూపించుకునేందుకు కులగణనపై కాకి లెక్కల కబుర్లతో సాగిందే కానీ నిజంగా బడుగు, బలహీన వర్గాల వారి మీద ప్రేమతో మాత్రం కాదు. వారికి బడుగు, బలహీన వర్గాల సామాజిక న్యాయంపై ఏ మాత్రం విశ్వాసం, నిబద్ధత లేదని కులగణనపై దేశంలో జరిగిన చరిత్రే నిరూపిస్తుంది.

– శ్రీపాద

## వాస్తవమే జాగృతికి ఆధారం

**– జాగృతి పాఠకుల సమావేశంలో దుర్గారెడ్డి**



**నారాయణపేట :** జాగృతిలో ప్రచురింపబడే వార్తలు, వ్యాసాలు, రాజకీయ ఆధ్యాత్మిక, క్రీడా, సినిమా ఇలా అన్ని రంగాలకు సంబంధించిన అంశాలు పాఠకులను ఆకట్టుకుంటున్నాయనీ, బాలలు, మహిళలు పెద్దలు, అన్ని వయసుల వారు చదవగలిగే పత్రిక జాగృతి, నిజాలను ధైర్యంగా చూపించే పత్రిక జాగృతి అని నారాయణపేట జిల్లా కేంద్రంలో జులై 23న జరిగిన జాగృతి పాఠకుల సమావేశంలో పాఠకులు తమ అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ సమావేశానికి జాగృతి సహాయసంపాదకులు కుర్రా దుర్గారెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ జాగృతివారపత్రిక జాతీయవాద వార్తలను నిర్భయంగా ప్రజలకు తెలియజేయుటకు గత 77 సంవత్సరాలుగా కృషి చేస్తుందనీ, జాగృతిద్వారా ప్రేరణపొందిన ఎందరో ఈ దేశం కొరకు తమ జీవితాలను త్యాగం చేశారనీ, మరెందరో ఆదర్శనీయమైన జీవితాలను గడుపుతున్నారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నారాయణపేట నగర సంఘచాలక్ డాక్టర్ మదన్‌మోహన్ రెడ్డి , జిల్లా సహ కార్యవాహ మ్యాడం ప్రభాకర్, జిల్లా బౌద్ధిక్‌ప్రముఖ్ మరాఠి వెంకట్రాములుతో పాటు 46 మంది జాగృతి పాఠకులు హాజరయ్యారు. కుండపోత వర్షం పడుతున్నా కార్యక్రమం విజయవంతం కావడం విశేషం.

## కృషి పరాశరము: రెండో భాగం




# పంటలకు శాశ్వత మిత్రుడు

సంచార సంస్కృతి అంతరించింది. సాగు చేపట్టిన ప్రతీచోట ప్రజలు స్థిరపడటం ప్రారంభించారు. సేద్యం ప్రారంభించారు. కృషి అంటే సాగు చేసిన భూమి. సాగుతో పాటు నివాసాలను తీసుకు వచ్చినందువలన ఈ పదం అర్థం 'జనావాస భూమి'గా సూచిస్తారు. 'కృషి' అన్న పదం ఒకవైపు వ్యవసాయం మరోవైపు మానవ నాగరికతా చరిత్ర మధ్య పరస్పరం సంబంధాన్ని చూపుతుంది. పరాశర రుషి ప్రజాపతి బ్రహ్మకు నమస్కరించి వ్యవసాయ దారులకు ఉపయోగపడే 'కృషికర్మ' విశేషాలను తెలియ జేశాడు. ఇక్కడ పరాశరుడు బ్రహ్మను ఎంచుకోవడానికి కారణం– వ్యవసాయానికి ఆద్యుడు బ్రహ్మదేవుడని మార్కండేయ పురాణం చెబుతోంది.

**“ప్రజాపతిం నమస్కృత్య కృషి కర్మ వివేచనమ్**
**కృషకాణాం హితాయబ్రూతీ ఋషి పరాశరః”**

కృషి పరాశరంలో 243 శ్లోకాలున్నాయి. సృష్టి, ప్రభువు, సంతానోత్పత్తికి అధ్యక్షత వహించే దైవత్వం, ప్రారంభ పద్యంలో ప్రజాపతికి నమస్కారాలు. తరువాత రచయిత పేరును ఋషి పరాశరః అని గౌరవ ప్రదంగా ప్రస్తావించాడు. అలాగే “కృషి కర్మ వివేచనం” అని పేర్కొన్నాడు. రచన ఉద్దేశాన్ని “కృషికానం హితార్థాయ” రైతుల ఉపయోగం కోసం అంటూ రాశారు. వ్యవసాయ వృత్తిని కీర్తిస్తూ కొన్ని శ్లోకాలు ఉన్నాయి. నిజానికి వేదాలలోను, వేదాంగాలలోను సేద్యం గురించిన ప్రస్తావన విశేషంగానే ఉంటుంది. కానీ సేద్యం గురించి ప్రత్యేకంగా చర్చించిన పుస్తకం, సేద్యాన్ని ఒక శాస్త్రంగా ఆవిష్కరించినది కృషి పరాశరం. ప్రపంచంలోనే కృషి విజ్ఞానాన్ని అందించిన తొలి పుస్తకం ఇదేనన్న అభిప్రాయం ఉంది.

కృషి పరాశరము ఒక కీలక అంశం చర్చించిన అజరామర గ్రంథంగా నిలిచింది. మానవాళికీ, ప్రకృతికీ, సేద్యానికీ నడుమ ఉన్న బంధం గురించి ఈ గ్రంథం మన ముందు ఉంచుతుంది. నేల, నీరు, వాతావరణం, జీవవైవిధ్యం అనే అంశాల మధ్య ఉండవలసిన సమతౌల్యం గురించి పరాశరుడు గొప్ప శాస్త్ర దృష్టితో విశ్లేషించాడు. పర్యావరణ సమతుల్యం, మనిషి జోక్యం గురించి సరైన రీతిలో చెప్పాడు. భూసారాన్ని రక్షించడం ఎంత అవసరమో ప్రస్తావించాడు. నీటి వినియోగం, అందులో జాగ్రత్తలు, సేంద్రియ వ్యవసాయంతో జీవ వైవిధ్యాన్ని ఎలా కాపాడుకోవాలో ఆనాడే ఆవిష్కరించాడు. కంపోస్ట్, ఆఖరికి పంట మార్పిడి గురించి కూడా ఆనాటి పంథాలో వివరించడం కనిపిస్తుంది. వర్షపాతాన్ని బట్టి పంట ఎంపిక ఉంటుంది. ఏ పంటను ఎంచుకోవాలి? పంట వేసే విధానాలు, ఆయా కాలాలలో కనిపించే మార్పులు కూడా ఆయన వివరించాడు. ప్రాంతాన్ని బట్టి, అక్కడ నేల లక్షణాన్ని బట్టి పంట వేయాలని చెప్పడంతో పాటు ఏయే పంటలు వేయవచ్చునో కూడా సూచించాడు. పశు సంపదకీ, సేద్యానికీ ఉండే సహజ బంధాన్ని ఆయన వెల్లడించాడు. పశువుల ఎంపిక, వాటి పోషణ, రక్షణలతో పాటు పేడ వంటి పదార్థాలు పంటలకు ఎంత మేలు చేయగలవో వివరించాడు.

సేద్యానికి నేల తరువాత నీటి వనరు ప్రధానం. ఈ అంశాలకు పరాశరుడు సహజంగానే గొప్ప ప్రాధాన్యం ఇచ్చాడు. పొలాలకే కాదు, మానవాళికి కూడా వర్షమే జీవనాధారం అన్నాడాయన. వర్షంతో సస్యాలు పండుతాయి. జీవజాలం ప్రాణం నిలబడుతుంది. వర్షాలు ఇచ్చే మేఘాలను నాలుగు రకాలుగా విభజించాడు పరాశరుడు. అవి– ఆవర్త, సమవర్త, పస్కర, ద్రోణ. ఆవర్త రకం మేఘం వర్షం కొద్ది ప్రాంతానికి పరిమితం. సమవర్త అన్నిచోట్ల వర్షిస్తుంది.పస్కర పిసినారిది. ద్రోణ కుంభవృష్టిని ఇస్తుంది. కాలువలు, వర్షపు నీటి వినియోగం, బిందు సేద్యం తరహాలో జరిగే సేద్య విధానాన్ని కూడా పరాశరుడు తెలియచేశాడు. ఆయా ప్రదేశాలలో వాతావరణ పరిస్థితులను బట్టి నీటి వినియోగం ఉండాలంటాడు. నీటి దుబారాను బాగా తగ్గించే విధానాలను ఆచరించమని చెప్పాడు. వర్షపాతం గురించి పరాశరుడు విశేషమైన దృష్టిని ప్రదర్శించాడు. వర్షపాతం, దాన్ని కొలిచే పద్ధతులు వివరించాడు. పశువుల నిర్వహణ కోసం వివరణాత్మక సూచనలు చేశాడు. నాగలి, ఇతర పనిముట్లు వ్యవసాయంలో వీటి ప్రాధాన్యం గురించి వాస్తవంగా దశలవారీగా వివరిస్తాడు. విత్తనాల సేకరణ, దున్నడం, చదును చేయడం, విత్తడం, నీటి నిర్వహణ, కలుపు తీయడం, మొక్కల రక్షణలను వివరిస్తూ ముగింపులో పంట, పంటకోత పండుగ, ఆహార ధాన్యాల నూర్పిడి, కొలవడం, నిలవ చేయడం నాటి పద్ధతులు ఎలా ఉండాలో కళ్లకు కడతాడు పరాశరుడు. చివరి పద్యంలో సంపద దేవత లక్ష్మిని కీర్తిస్తాడు. రైతుల కోసం ఆమె ఆశీర్వాదం కోరుతూ సాగే ప్రార్థన అది.

వాతావరణ పరిస్థితులను జాగ్రత్తగా అధ్యయనం చేయడానికి కొన్ని సూత్రాలను నిర్దేశించాడు. వర్షాన్ని అంచనా వేయడానికి ఆయన అనేక పద్ధతులు, సిద్ధాంతాలను ముందుకు తెచ్చాడు. వర్షపాతాన్ని అంచనా వేయడానికి ఆయన ప్రధాన సాంకేతికత సూర్య చంద్రుల స్థానం ఆధారంగా నిర్మితమై ఉంటుంది.

పరాశరుడు వర్షపాతాన్ని కొలిచే ప్రాథమిక యూనిట్ “అధకం” (26వ శ్లో) ముప్పై యోజనాల లోతులో, వంద యోజనాల విస్తీర్ణంలో విస్తరించిన నీటిని నిర్వచించాడు. యోజన అంటే (వెడల్పు) 'ఒక

## విత్తడానికి వైశాఖ మంచిది

'కృషి పరాశరము'లో బాగా ఆకర్షించే అంశం– విత్తనాలు. విత్తనాల సేకరణ, పరిరక్షణ, విత్తడం అనే అంశాలను పరాశరుడు శాస్త్రీయంగా చర్చించాడు. విత్తన సేకరణ తప్పనిసరిగా మాఘ లేదా ఫాల్గుణ మాసాలలో చేయాలని సూచించాడు. మొదట వాటిని ఎండలో బాగా ఎండబెట్టాలన్నాడు. తరువాత పొల్లు పొట్టు తొలగించి, గడ్డి చుట్టలలో భద్రపరచాలి. విత్తనాలు అనేక రకాలు ఉంటాయి. ఒకదానిలో ఒకటి చేర్చకూడదని కచ్చితంగా చెబుతాడు పరాశరుడు. కలగూరగంప వంటి విత్తనాలతో దిగుబడి తగ్గుతుందని హెచ్చరించాడు. విత్తనాలలో గడ్డి పరకల ముక్కలు కూడా ఉండకూడదన్నాడు. దానితో కలుపు ఎక్కువ అయ్యే అవకాశం ఉందంటాడు. విత్తనాలకు మంట, నీరు తగలితే నిరుపయోగమవుతాయని తెలియ చేశాడు. విత్తడానికి ఎప్పుడూ వైశాఖమే ఉత్తమమైనదని సూచించాడు. ఆషాఢం వరకు ఆగవద్దన్నాడు.



విత్తడానికి శ్రావణం అసలే పనికిరాదని చెప్పాడు. శని, మంగళవారాలలో విత్తడానికి ప్రయత్నం చేయవద్దని, అప్పుడే మిడతల దండు నుంచి, ఎలుకల నుంచి పంటకు రక్షణ ఉంటుందని తెలియచేశాడు. విత్తనాలు వేసిన తరువాత చేనంతా సమంగా పరుచుకోవడానికి నిచ్చెన ఉపయోగించమన్నాడు. ఈ విధానం ఇప్పటికీ పశ్చిమ బెంగాల్‌లో కనిపిస్తుంది.



వేలు'. అదే శ్లోకంలో "విస్తిమ" అనే పదాన్ని వాడాడు. అంటే 'చదరపు' అని అర్థం చేసుకుంటే గేజ్‌ను నిర్ణయించడానికి కావలసిన మూడు కొలతలు (10×10×30 క్యూ, అంగుళాలు) మనకు లభిస్తాయి.

పరాశరుడు 'అధకం' మూడవ కోణాన్ని (లోతు)

# పరాశరుడు

8 అంగుళాలుగా తీసుకొని వివరించాడు.

1 ద్రోణం = 4 అధకాలు = 6.4 సెం.మీ. ఈ సూత్రం ప్రకారం పరాశర కొలత ఆధునిక యూనిట్లతో అనుసంధానించడానికి తోడ్పడుతుంది. వరాహ మిహిరుడు ప్రకారం 'అధక' అంటే 50 పలాసల నీటిని కలిగి ఉన్న ఒక విశాలమైన కుండ. కౌటిల్యుడు వర్షపు నీటిని కొలిచేందుకు 'ద్రోణం'ను యూనిట్ (4 కాలు) తీసుకుంటే, తన అర్థశాస్త్రంలో ఆ యూనిట్ ఎలా స్థిరంగా ఉందో వివరణ లేకుండా, ప్రాచీన భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో వార్షిక వర్షపాతాన్ని, పంపిణీని 'ధ్యానం' పరంగా చర్చించాడు.

ఆహారధాన్యాలు కొలిచే ఒక యూనిట్ 'అధక' (238 శ్లో) పన్నెండు మానవ వేళ్ల వెడల్పుగా నిర్వచించాడు. అయితే పాత్ర లోతును చెప్పలేదు. పన్నెండు వేళ్లు అంటే వృత్తాకార పాత్ర వ్యాసం లేదా ఆ కొలత చతురస్రాన్ని సూచిస్తుంది. ఇది పరాశరుని వర్షపాత సిద్ధాంతానికి ఆధారం. 'దండపతాక సిద్ధాంతం' బహిరంగ ప్రదేశంలో గట్టిగా నాటిన కర్రకు జెండాను కట్టడం ద్వారా ప్రతీ నెల గాలి కదలికల దిశను గమనించడం ద్వారా పౌష్య మాసం (జనవరి) నుండి రాబోయే నెలల్లో వర్షపాతాన్ని అంచనా వేయవచ్చును. కాలానుగుణ వర్షాలను ముందు నెలల్లో మేఘాలు, పొగమంచు, గాలివానలు, హిమపాతం, వడగళ్ల వాన, వేడి తరంగాలు, మెరుపులు మొదలైన వాటిని గుర్తించవచ్చును.

'మేష సంక్రమణ సిద్ధాంతము', నక్షత్రాలను నాలుగు భాగాలుగా విభజించి సూర్యుడు మేషరాశి లోనికి మారడాన్ని నమోదు చేయడం, సూర్యుడు 'విషువ'ను (భూమధ్యరేఖను) దాటే సమయాన్ని అంచనా వేయడానికి 'విశ్వ సంక్రాంతి సిద్ధాంతము', నిర్దిష్ట దినాలలో ఒక రాడ్ సహాయంతో నది ప్రవాహం స్థాయి, ఎదుగుదల, తగ్గుదలను ప్రవాహ దండ సిద్ధాంతం ద్వారా తెలుసుకోగలం. దీని ద్వారా ఆకస్మిక వర్షాలు, కరవు సూచనలను కూడా అంచనా వేయవచ్చును.

'వాహన విధాన సిద్ధాంతం'లో పశుసంరక్షణ అంశాన్ని క్రమపద్ధతిలో నిర్వహిస్తారు. గోశాలలో పరిశుభ్రమైన పరిస్థితులు కల్పించాలి, గోశాలల నిర్మాణం, పశువులకు ఉపయోగకరమైన పోషణ, ఆవుపేడను వినియోగించుకోవడం, నాగలి కాడికి కట్టాల్సిన ఎద్దుల సంఖ్య, వేడి ఇనుముతో ఆవులకు బ్రాండింగ్ చేయడం, పశువుల సుదూర కదలికలు అంశాలు చర్చించారు.

వ్యవసాయ పనిముట్లు వివరణ ముఖ్యంగా నాగలి, దాని వివిధ భాగాలు, వివరణాత్మక వర్ణన పరాశరుడు అందించాడు. నాగలిలోని వివిధ భాగాల కొలతలు (చేయి, వేలు, అరచేయి కొలతల ప్రమాణం) వాస్తవ ఆచరణలో ప్రతి రైతు తన సొంత యూనిట్‌ను ఉపయోగించేవారు. పనిముట్లు స్థానికంగా గ్రామంలోని వడ్రంగి లేదా కమ్మరి తయారు చేసినందున కొలత ప్రకారం తయారు చేయడం సాధ్యమైంది. ఏదైనా కావచ్చు, నాణ్యతకు ప్రాధాన్యం ఇచ్చారు.

'మాయికదాన విధానం' (182వ శ్లో) ఇది విత్తనాలు విత్తిన తరువాత నిర్వహించే వ్యవసాయ చర్య, విత్తనాలను సమానంగా కప్పటానికి తీసుకొనే చర్య. నేడు దానినే 'తొడుగు తోలడం'గా పిలుస్తున్నాం. వ్యవసాయం, ప్రకృతి మధ్య బంధం గురించి ప్రాచీనులు అనేక విషయాలను పద్యరూపంలో, శ్లోక రూపంలో పొందుపరిచి భవిష్యత్ తరాలవారికి అందించిన అద్భుత విజ్ఞాన కృషి సంపద. వ్యవసాయం భారతదేశానికి జీవగర్ర. దానిని సక్రమ శాస్త్ర విజ్ఞాన అనుభవాలతో, దృష్టితో చేయకపోతే రైతుకు గిట్టుబాటు కాదు. కృషి పరాశరములో ఆ మహాముని ఇచ్చిన సేద్య పోకడలు ఇవాళ్టికి అమలు చేయదగినవేనని పలువురు చెబుతున్నారు. అందుకే కొన్ని విశ్వవిద్యాలయాలలో ఆయన విగ్రహం ప్రతిష్ఠించి ఆయన సూత్రాలను నిరంతరం గుర్తు చేస్తున్నారు. వాతావరణం పరిరక్షణ, పశు సంపదకు గౌరవం, నీటి వాడకంలో మెలకువలు ఇవన్నీ ఆ ముని దాదాపు 1600 సంవత్సరాల క్రితం రాసి పెట్టాడు. వాటిని మనం అధ్యయనం చేయవలసి ఉంటుంది.

మనిషి నాగరికత దశలో అడుగు పెట్టడానికి ముందటి దశ వ్యవసాయం. నాగరికుడు అన్న బిరుదు మనిషికి ఇచ్చినది సేద్యం. కాబట్టి సేద్యం మానవ నాగరికత చరిత్రలో గొప్ప పరిణామం. అంతటి మలుపు ఇంకొకటి చూసే అవకాశం ఇంకా మనిషికి దక్కలేదు. అలాంటి సేద్యం గురించిన శాస్త్రాన్ని మనకు వందల ఏళ్ల క్రితం అందించినవాడు పరాశరుడు. భారతావని మొత్తం ప్రణమిల్లవలసిన రుషి.


**మూలం:**

1. వ్యవసాయ శాస్త్రము (మొదటి సంపుటి) కృషితత్వము: గోపేటి జోగిరాజు.
2. పరాశర ముని విరచిత కృషి పరాశరము : వాఖ్యాత డా॥ ఎమ్.విశ్వనాథరాజు (వ్యవసాయ విషయక జ్యోతిష గ్రంథము)
3. శ్రీ రెట్ట మత శాస్త్రము: అయ్యల భాస్కరుడు (పురాణం సూర్యనారాయణ తీర్థులు సంస్కరించారు)
4. మాండలిక వృత్తి పదకోశము: ఎడిటర్ భద్రిరాజు కృష్ణమూర్తి.
5. ఆసియన్ ఆగ్రి హిస్టరీ ఫౌండేషన్ – ఆగ్రి హిస్టరీ బులిటెన్– నెం.2


**(సమాప్తం)**




**డా. కాశింశెట్టి సత్యనారాయణ**

విశ్రాంత ఆచార్యుడు

# స్వతంత్రత.

జయము జయము భరతావని, సకల భువన పావనీ!
స్వేచ్ఛాప్రియ జనతా సంజీవనీ!
స్వతంత్రభారతి, స్వరాజ్యభారతి నమోస్తుతే
సువర్ణ భారతి, సుపర్వభారతి జయోస్తుతే
సత్య విభాసిని, నిత్య సువాసిని విశ్వపూజితే!
అదిగో మన జయపతాక, ప్రియపతాక
ధగధగమని నిగనిగమని ఎగురుతోంది గగనాన
మువ్వన్నెల సొంపులతో, ముద్దులొలికే వంపులతో!

భారతమాతకు జేజేలు పలుకుతున్నాం మనమంతా. ఇంత ఘన స్వతంత్రకు అక్షరయాత్ర సాగించిన వనితలు ఎందరెందరో! ఈ శుభ సందర్భంలో వారందరికీ వందనాలు.

దుర్గాబాయమ్మ – సమరయోధ.

వరలక్ష్మమ్మ – నారీ చైతన్య సాధకురాలు.

కమలావతి – స్వరాజ్య నిర్వచన కర్త.

అన్నపూర్ణ – సత్యాగ్రహ సమరాన ముందు వరస నేత.

దువ్వూరి సుబ్బమ్మ– ఉద్యమ వేళన చెరసాల పాలైన క్రియాశీలి.

కనకమ్మ– పోరాట పథంలో అగ్రస్థానాన నిలిచిన పడతి.

వీరు కొందరే. స్ఫూర్తిప్రదాతలు ఇంకెందరో!

వీరంతా భవ్యభారతికి అక్షరార్చన చేసినవారే. కావ్యకర్తలుగా, కార్యకర్తలుగా విశిష్టపాత్రను పరిపోషించిన నారీమణులే.

అది స్వాతంత్ర్య ఉద్యమ కాలం.

చైతన్యరథం సాగుతోంది. జనమనోరథం విస్తారమవుతోంది.

'మోగించు దిగంతాల జయభేరి' అంటోంది వనితాసాహితి. వీరదుందుభుల ధణంధణ. జాగృత కింకిణుల ఘణంఘణ.

ఆ సంవత్సరం 1940. అప్పట్లో ఓ పద్యకవిత కాంచనపల్లి కనకమ్మ మనోగతాన్ని ప్రభావంతంగా ఆవిష్కరించింది.

భరతఖండంబునందున ప్రజలు
బక్కచిక్కియుండగ
ఇట్లుండిరొక్కొ... ఇతర దేశములను
స్వతంత్రులై లేశమేని కొరత
లేకుండనున్నారొక అరయగ!

అదీ భావన! గుంటూరు ప్రాంతాన జనించారామె. తెలుగులో, సంస్కృతంలో దిట్ట. ఉద్యోగరీత్యా నెల్లూరు, మద్రాసు నగరాల్లో ఉన్నారు.

అతి పెద్ద విద్యా సంస్థల గురించి తెలుగు పుస్తకాలు రాశారు. ఎన్నెన్ని ప్రక్రియల్లోనో పటిమ కనబరిచారు. పాండవోదంతం అనే గద్యకావ్యం, హంస విజయం పేరిట నాటకం రచించారు.


దుర్గాబాయి


వరలక్ష్మమ్మ

ఆ రోజుల్లోనే ఆమె తెలుగు పాఠ్యగ్రంథ నిర్ణయ సమితిలో పనిచేశారు. అదీ మద్రాసు విశ్వవిద్యాలయంలో ఉండి. ప్రత్యేకించి భారత స్వాతంత్ర్య సాధనకు ఎంత చేయాలో అంతగానూ పరిశ్రమించారు. కవితా విశారద అనిపించుకున్నారు.

దువ్వూరి సుబ్బమ్మకు 'దేశబాంధవి' అనే పేరు ఉంది. ఉద్యమ నగారా మోగించి, ఊరూ వాడా ప్రతిధ్వనించేలా నినదించి, ఆఖరికి కారాగారవాసమూ చేసిన ధీరోదాత్త ఆమె.

సంపూర్ణ స్వాతంత్ర్యం కోరుకుని ఉద్యమించారు. మాటలతో పాటు పాటల్లోనూ మేటి. సభల్లో ఆమె పాడుతుంటే, శ్రోతలు ఉర్రూతలూగేవారు.

ఉన్నదున్నట్లు మాట్లాడటం ఆమె అలవాటు. 'రాజీ' అనేది ఆమె నిఘంటువులో లేని పదం!

ఒక సందర్భంలో నిర్బంధంలోని ఆమెను ఆంగ్లేయ అధికారులు మరింత బెదిరించారు. లేనిపోని ఆశపెట్టాలని వృథాయత్నాలు చేశారు.

'ఎందుకు ఇదంతా? నువ్వు స్త్రీవి. మమ్మల్ని ఎదిరించలేవు. మాతో వ్యవహారం ఎవరికైనా కష్టతరం! ఈ పోరాటాలూ, ఆందోళనలూ మానుకో. మమ్మల్ని క్షమాపణ కోరు. సురక్షితంగా బయటపడతావు' అనడంతో ఆ పరపాలకుల్ని దదదదలాడించారు సుబ్బమ్మ. అదరగొట్టారు మాటలతోనే!

'మీ నంగనాచితనం కట్టిపెట్టండి. ఏమనుకున్నారు భారత స్త్రీ అంటే? స్వాతంత్ర్యం అనేది మా అందరి హక్కు. మీరు దయతలచి ఇస్తే వచ్చేదికాదు... మేమంతా ఉద్యమించి సాధించుకునేది! క్షమ కోరడమా? అస్సలు జరగదు. నా కాలి గోరు కూడా మీ అదిరింపులకు దడవదు' అనడంతో మారు మాట్లాడలేక తోకముడిచారు ఆంగ్ల అధికారులు.

అదీ ఆమె ఘనచరిత.

మాగంటి అన్నపూర్ణాదేవి సమర రంగంలోనే కాక, సమాజ సేవలోనూ మిన్న. తెలుగునాటనే కాకుండా కోల్‌కతా ప్రాంతాన కూడా పేరొందిన మగువ. ఆమె ఉన్నత విద్యాభ్యాసానికి దోహదపడినవారు కోల్‌కతా నివాసులే! అందుకే ఆమె సహజ సిద్ధంగా తెలుగు, బెంగాలీలో సైతం

# .. నిబద్ధత

ప్రవీణత సంపాదించారు.

బెంగాలీ నుంచి ఈ తెలుగుభాషలోకి పుస్తకాలెన్నింటినో అనువదించారు. స్వాతంత్ర్యోద్యమ ప్రముఖులు అరవింద ఘోష్ రాసిన లేఖలను తెనిగించింది అన్నపూర్ణమ్మే!

అరవింద ఘోష్ జాతీయవాది. ఆధ్యాత్మిక విలువల పరంపరతో సమాజాన్ని ప్రభావితం

విఖ్యాతి అందుకుంది.

పులపర్తి కమలావతీదేవి 'గృహలక్ష్మి' స్వర్ణ కంకణ గ్రహీత. వీరభారత కథామంజరి పుస్తక రచయిత్రి.

జన జాగృతికి ప్రణాళికలనేకం రూపొందించి, ఆచరించి, సమీక్షించి, పర్యవేక్షించిన దక్షురాలు ఆమె.

ఇప్పటికి దరిదాపు శతాబ్ది కిందటి మాట. ఆనాడు రాజమహేంద్రవరాన సేవాసదనం అనే సంస్థ వార్షిక ఉత్సవసభ ఏర్పాటైంది. అధ్యక్షురాలు కమలావతే!

ఇంటా బయటా అంతగా శోభించిన ఆమె ప్రత్యక్షంగా, పరోక్షంగానూ ఉద్యమ సారథ్యం



కమలావతి



దువ్వూరి సుబ్బమ్మ

చేసిన ధీశక్తి. ప్రధానంగా వందేమాతరం గేయ అనువాదకులు. అదే వందేమాతరం పత్రికకు సంపాదకత్వం వహించినవారు.

హిందీ, గుజరాతీ, సంస్కృతంతోపాటు ప్రియభాష బెంగాలీలో ఆయనది అఖండ పాండిత్యం. ఆ దర్శనతత్వం విశిష్టం.

అటువంటి అరవిందుడి రచనలకు విస్తృత ప్రాచుర్యం కల్పించిన గొప్పదనం అన్నపూర్ణమ్మదే!

జాతి నేతల పర్యటన సమయంలో విరాళంగా తన మెడలోని గొలుసును ఇచ్చేశారు. చేతిగాజులనూ ఉద్యమ నిర్వహణకి సహకారంగా సమర్పించారు. ఆమె ఆదర్శనీయ.

***స్థాపించు స్వరాజ్య దీక్షా ధ్వజం***
***కలిగించు నవ్యభారత మహోదయం***
***నిండించు నీ అఖండ సంస్కృతి జగతి***
***పండించు ప్రజల హృదయాల ప్రగతి!***

అనేలా వనితోద్యమం రూపుదిద్దుకుంది.

వహించారు. ఆమెలోని దేశభక్తి తత్పరతకు 'విజయభాస్కర విజయం' నిదర్శనం. ఆ గ్రంథంలో అనేకానేక ప్రయోగాలు చేశారామె.

ఎన్ని రచనలు చేసినా, మరెన్ని కార్యక్రమాలు నిర్వహించినా, ఇంకెన్ని బాధ్యతలు నిర్వర్తించినా ఆ అన్నింటి మూలం స్వతంత్ర భారతికి నమస్సుమాలు అందించడమే!

మణిమేఖల కావ్యరచనలో సైతం కమలావతి నిబద్ధత ప్రతీ అక్షరానా ప్రత్యక్షమవుతుంటుంది.

'శారద రేఖలు' పుస్తకకర్త కనుపర్తి వరలక్ష్మమ్మ. మా ఊరు అనే శీర్షికతోనూ మాతృభూమి గురించిన అనురక్తిని కనబరచారు. వ్యాసాలెన్నింటినో వెలయించిన ప్రజ్ఞావతి ఆమె.

మహిళా మహోదయం, నమో ఆంధ్రమాతా పేరిట భక్తి తత్పరతను విపులీకరించారు. తన రచనలు చాలామటుకు తమిళ, కన్నడ భాషల్లో అనువాదమయ్యాయంటే, అదే విశిష్టత!

జీవితమంతా ఖద్దరు ధరించిన వనితామణి వరలక్ష్మమ్మ. విదేశీ వస్తు బహిష్కరణ లక్ష్యంగా ఒక కథ రాసి, అపార జనాదరణకు పాత్రురాలయ్యారు. ఓటు పురాణం అనే పుస్తకరచనా ఆమెదే.

ఆమె స్థాపించిన సంస్థ 'స్త్రీ హితైషిణీ మండలి'. మండలి కార్యక్రమాల్లో భాగంగా పలు ప్రాంతాలు సందర్శించారు. పలువురితో సంభాషించారు. అలనాడు ఆంధ్రమహిళా సభకు అధ్యక్షురాలూ ఆమే!

అప్పట్లోనే భారతి, వినోదిని వంటి పత్రికల్లో కనుపర్తి భావనలు వ్యక్తమై విస్తృత ప్రచారాన్ని సొంతం చేసుకున్నాయి. జాతీయోద్యమంలో అంతర్లీనంగా ఉన్న వనితా జాగృతిని ప్రత్యక్షం చేశారామె.

గుమ్మడిదల దుర్గాబాయమ్మ అందరికీ చిరపరిచిత దుర్గాబాయి దేశ్‌ముఖ్ నేతృత్వం వహించిన ఆంధ్రమహిళ పత్రికకు సంపాదకురాలు. మరెంతో విభిన్నత – ఆనాడు ఒక పత్రికలో వెలువడిన ఆమె కథాశీర్షిక. అది 'నే ధన్యనైతిని'. ఆమె మాదిరే వనితలెందరో ధన్యత అందుకోగలిగారంటే... అదంతా దుర్గాబాయి నిర్వహణ దక్షత!

ఆమెదంతా స్వయంకృషి. ఒక బోధనా సంస్థను స్థాపించి, అన్ని వయసులవారికీ నేర్పించారు. మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్ర పట్టాను సాధించారు. రచనల్లో, న్యాయవాదనల్లో ఘటికురాలు.

విద్యావికాసాలే స్వాతంత్ర్య ప్రాప్తికి కారణాలని ఆమె గట్టి నమ్మిక. ఆ కారణంగానే మహిళా విద్య గురించిన జాతీయ మండలికి మొదటి అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. అనురాగమయిగా ఎందరెందరి జీవితాల్లోనో వెలుగుపూలు పూయించారు. ఆ సేవా నిరతికి గుర్తింపుగానే, భారత కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తపాలా బిళ్ల!

తన ఆత్మకథలో దుర్గాబాయి అన్నట్లు 'స్వతంత్రత, నిబద్ధతలే దేశప్రగతిని, వనితల పురోగమన స్థాయిని నిర్ణయిస్తాయి'.



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్



## విద్యార్థినిపై మతమార్పిడి వల

క్రైస్తవ మిషనరీలు ఆసుపత్రులు నడుపుతాయి. విద్యా సంస్థలను నిర్వహిస్తాయి. ఇక్కడ మత ప్రచారం జరుగుతూ ఉంటుందన్నది జగమెరిగిన సత్యం. విద్యా సంస్థలలో క్రైస్తవం వైపు మొగ్గడానికి అనువైన మానసిక స్థితిని చిన్నారులలో తెచ్చే ప్రయత్నం కూడా ఏనాటి నుంచో జరుగుతున్నది. ఇందుకు తాజా ఉదాహరణ రాజస్థాన్‌లో జరిగింది. సికార్ జిల్లాకు చెందిన ఒక పెద్దాయన ఇచ్చిన పోలీస్ ఫిర్యాదు మేరకు ఈ విషయం బయటపడింది. ఆరో తరగతి చదువుతున్న తన మనుమరాలిని మతం మార్చడానికి సెయింట్ జేవియర్ స్కూల్ ఉపాధ్యాయుడు/ ఉపాధ్యాయురాలు ప్రయత్నించారని భన్వర్‌సింగ్ నీమ్ కా థాణా పోలీస్ స్టేషన్‌లో జూలై 24న ఫిర్యాదు చేశారు. ఆ టీచర్ హిందూ దేవీదేవతలను అసభ్య పదజాలంతో దూషిస్తే తన మనుమరాలు అభ్యంతరం చెప్పిందని, దీనితో ఆమెపై చేయి చేసుకున్నారని సింగ్ ఆరోపించారు. అయితే ఇదంతా అభూత కల్పన మాత్రమేనని, ఆ విద్యార్థిని హోమ్ వర్క్ చేసిందో లేదో తనిఖీ చేయడానికే ఆ టీచర్ పిలిచిందని ప్రిన్సిపాల్ వివరణ ఇచ్చింది. అంతేకాదు, హోంవర్క్ చేయనందుకు ఒకసారి విద్యార్థిని తల్లిని కూడా పిలిచామని, పిల్లను దారిలో పెట్టడానికి బెత్తం ఉపయోగించినా ఫరవాలేదని ఆమె చెప్పారని కూడా ప్రిన్సిపాల్ చెబుతోంది. ఆ విద్యార్థిని ఆ టీచర్ కొట్టిన మాట నిజం, ఈ ఉదంతం మీద రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు జరిపించాలని విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి అమితోశ్ పారిక్ కోరారు.

'ఆ దేశభక్తి ఏదో మీ సొంత దేశవాసుల ఎడల చూపించండి!' అని కర్రు కాల్చి వాత పెట్టినంత పని చేసింది బొంబాయి హైకోర్టు. జూలై 25న ఆ న్యాయస్థానం ఆదేశం బహుశా కోర్టుని ఆశ్రయించిన వారిని కంగు తినిపించి ఉంటుంది. కోర్టుకు వెళ్లినవారు ఎవరో కాదు, సీపీఐ(ఎం). హమాస్ మీద టన్నులు కొద్దీ సానుభూతి కురిపిస్తారు మార్క్సిస్టులు, వారి తైనాతీ మేధావులు. వియత్నాం మీద అమెరికా దాడికి నిరసనగా ఆ పార్టీ విద్యార్థి సంఘాలు రోజుల తరబడి కాలేజీలు, పాఠశాలలు మూయిస్తాయి. కానీ కశ్మీర్‌లో పండిత్‌ల ఊచకోత గురించి నోరు విప్పరు. ఇంకా ఇలాంటివి చాలా ఉన్నాయి. ఈ పార్టీ సంగతి, దేశంలో ఉదారవాదుల గురించి కోర్టు బాగా గ్రహించిందేమో చక్కని ఆదేశం ఇచ్చింది. అందులో చక్కనైన సందేశం కూడా ఉంది. గాజాలో జరుగుతున్న జన హననానికి నిరసనగా తాము ఆజాద్ మైదానంలో నిరసన ప్రదర్శన నిర్వహించదలిచామని, కానీ పోలీసులు అనుమతి నిరాకరించారని, కోర్టు వారు దయతో అనుమతి ఇప్పించాలని సీపీఎం కోరింది. ఈ పిటిషన్ అసలు విచారించ దగినదే కాదు అంటూ కొట్టి పారేసింది బార్ బెంచ్. ఈ పిటిషన్‌ను చూడబోతే సీపీఎం నిరసన కార్యక్రమం అనుమతి కోసం అభ్యర్థిస్తున్నట్టు లేదని, ఆల్ ఇండియా సాలిడారిటీ ఆర్గనైజేషన్ కోరిన అనుమతిని పోలీసులు నిరాకరించడాన్ని సవాలు చేస్తున్నట్టు మాత్రమే ఉందని కోర్టు వారు తేల్చారు. ఈ సందర్భంలో మొదట మన దేశ ప్రజల పట్ల మీ దేశభక్తిని ప్రదర్శించండి' అని హితవు కూడా పలికింది న్యాయస్థానం. ఇంతకీ గాజాలో జరుగుతున్న హత్యాకాండకు నిరసనగా ఒక నిరసన ప్రదర్శన నిర్వహించాలని సదరు ఆర్గనైజేషన్ జూన్ 17న బొంబాయి పోలీసులను కోరింది. వారు కుదరదని చెప్పారు. ఇందుకు కోర్టును ఆశ్రయించినది మాత్రం సీపీఎం. అసలు బొంబాయి పోలీసులు అనుమతి నిరాకరిస్తే అందుకు కోర్టుకు రావడానికి సీపీఎంకు ఎలాంటి అర్హత లేదని కూడా చీవాట్లు పెట్టింది. అనుమతి కోసం దరఖాస్తు చేసింది అదేదో ఆర్గనైజేషన్ అయితే మధ్యలో వీళ్లకెందుకు అన్నదే ఇక్కడ ప్రశ్న. నిరసన ప్రదర్శన కోసం అనుమతి కోరినది సీపీఎం కాదు కదా మరి! కొన్ని వేల మైళ్లకి అవతల ఎక్కడో ఉన్న ప్రాంతానికి సంబంధించిన సమస్య కంటే,



## ఐఎస్ఐలో కొత్త కోణం చూస్తారా!?

ఏ దేశంలో అయినా నిఘా సంస్థలు ఏం చేస్తాయి? సామాజిక, రాజకీయ విధ్వంసానికి జరుగుతున్న కుట్రలను పసిగట్టి ప్రభుత్వానికి నివేదిస్తాయి. ఏ దేశంలో అయినా సైనిక గూఢచారి వ్యవస్థలు ఏం చేస్తాయి? లోపలా బయటా దేశానికి వ్యతిరేకంగా జరిగే కుట్రలను కనుగొనే ప్రయత్నంలో ఉంటాయి. కానీ మన పొరుగు దేశం పాకిస్తాన్ ఇందుకు పూర్తి భిన్నం. ఈ మాట భారత్, లేదా మరొక దేశం ఏదీ అనడం లేదు. సాక్షాత్తు ఆ దేశంలోనే ఒక ముఖ్యమంత్రి విలేకరుల సమావేశం పెట్టి మరీ ఆరోపించాడు. దేశంలోనే అత్యున్నత నిఘా వ్యవస్థ ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ), మిలటరీ ఇంటెలిజెన్స్ ఖైబర్ ఫక్తుంఖ్వా ప్రాంతంలో ఉగ్రవాద కార్యకలాపాలను, హింసను ప్రేరేపిస్తున్నాయని అక్కడి ముఖ్యమంత్రి అలీ అమీన్ గండాపూర్ ఆరోపించాడు. పెషావర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమీన్ ఈ తీవ్ర ఆరోపణలు చేశాడు. తమ ప్రాంత పోలీసులు ప్రాణాలకు తెగించి ఉగ్రవాదులను అరెస్టు చేస్తున్నారని, తరువాత నిఘా సంస్థల అధికారుల ఒత్తిడి ఫలితంగా వారిని విడుదల చేయవలసి వస్తున్నదని అమీన్ బాహాటంగానే వెల్లడించాడు. ఖైబర్ ఫక్తుంఖ్వా అంటే సైనిక వ్యవహారాలకు, కేంద్రాలకు నిలయం. ఉగ్రవాద పీడ నుంచి విడిపించడానికి తమ ప్రాంతంలో ఎన్నో వ్యూహాలు, ప్రయత్నాలు చేశామని ఆయన చెప్పాడు. కానీ జాతీయ స్థాయి నిఘా వ్యవస్థలు ఆ ప్రయత్నాలను వమ్ము చేస్తున్నాయని విమర్శించాడు. పైగా మంచి తాలిబన్ అని ముద్ర వేసి మరీ ఉగ్రవాద మూకలను రక్షిస్తున్నా రని అసలు రహస్యం బట్టబయలు చేశాడు అమీన్. ఉగ్రవాదులను వారు మంచి తాలిబన్ అంటూ అక్కున చేర్చుకుని, యుద్ధాల కోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నారని నిఘా వ్యవస్థలను నేరుగానే విమర్శించారు. కానీ ఇలాంటి చర్యలు నిఘా వ్యవస్థలకూ, ప్రజానీకానికీ నడుమ అంతరాన్ని పెంచుతాయని వారు గుర్తించడం లేదని ఆరోపించారు. ఇదే తనకూ, వారి ప్రభుత్వానికి (కేంద్ర) మధ్య దూరం పెంచుతున్నదని అమీన్ విమర్శించారు. ఇలాంటి నీచ వ్యవహారాలు నడపడానికే నిఘా వ్యవస్థ మొగ్గు చూపుతున్నట్టుగా ఉందని, ఏదో ఒకనాడు ఉగ్రవాదులకి సైనిక దుస్తులు వేసినా ఆశ్చర్యపడవ సరం లేదని అన్నారు. అయితే ఇలాంటి ప్రేరేపిత హింసను ఖైబర్ ఫక్తుంఖ్వా

# 'గాజా గోల ఎందుకు? ఈ దేశం పట్టదేం మీకు?'



ఇక్కడ ఉన్న ప్రజల సమస్యల గురించి పట్టించుకోవచ్చు కదా అని కూడా జస్టిస్ రవీంద్ర ఘూఘే, జస్టిస్ గౌతమ్ అన్‌ఖడ్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది.

'మన దేశంలోనే పరిష్కరించవలసిన సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయి. వాటి గురించి మనకేం పట్టదు. ఇలా అంటున్నందుకు మీరే అనుకోవద్దు. మీది మరీ హ్రస్వదృష్టి. మీరు గాజా సమస్య వైపు చూస్తున్నారు. మన దేశంలో సమస్య ఎందుకు పట్టదు మీకు. దేశభక్తులుగా ఉండండి. గాజా గురించీ, పాలస్తీనా గురించీ మాట్లాడడం దేశభక్తి కాదు. మన దేశం గురించి, ఇక్కడి సమస్యలు గురించి మాట్లాడడండి. మీరు చెప్పే సిద్ధాంతాలను ఆచరణలో చూపండి' అని ఘూఘే వ్యాఖ్యానించారు. సీపీఎం స్థానిక సంస్థలు ఎదుర్కొంటున్న చెత్తాచెదారం సమస్య, కాలుష్యం, మురుగునీటి పారుదల, వరదలు వంటి అంశాలను పట్టించుకోవాలి అని కూడా గుర్తు చేశారు. మీ సంస్థ భారతదేశంలో రిజిస్టరయి ఉంది. ఇక్కడి సమస్యలు పట్టించుకుంటే మంచిది. వాటిని కేవలం ఉదాహరణగా చెప్పాం. కానీ మీరు ఆ సమస్యల గురించి నిరసనలు తెలియచేయడం లేదు. కానీ వేల మైళ్లకు అవతల ఉన్న ప్రాంతంలో జరిగిందాని గురించి నిరసన చేపట్టాలనుకున్నారు. అలాంటి వాటి గురించి ఆలోచించడానికి దేశంలో విదేశ వ్యవహారాల శాఖ ఉంది, మంత్రిత్వ శాఖ ఉంది అని గట్టిగానే వీపు వాయించింది. ఇవన్నీ 'లైవ్ లా'లో వెలువడినాయి. గాజా విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికీ, మీ ఆలోచనకీ మధ్య చాలా అంతరం ఉందని కోర్టు వారికి గుర్తు చేసిందని లైవ్ లా వ్యాఖ్యానించింది. పాలస్తీనాను సమర్థించినా, ఇజ్రాయెల్‌ను సమర్థించినా దానితో వచ్చే వివాదాలను మీరు చూసుకోవాలి. మీ ఆలోచన వల్ల దేశ విదేశాంగ విధానం మీద ఎలాంటి ప్రభావం పడుతుందో చూడాలి అని జస్టిస్ ఘూఘే హెచ్చరించారు. బొంబాయిలో తలపెట్టిన గాజా అనుకూల ప్రదర్శనను పోలీసులు ఏ కారణంతో నిరాకరించారో సీపీఎం తరపున హాజరైన న్యాయవాది మిహిర్ దేశాయ్ కోర్టుకు నివేదించారు. ఒకటి– అది భారత విదేశాంగ విధానానికి వ్యతిరేకం. రెండు– శాంతిభద్రతలకు చాలా సమస్య. అయినా నిర్దేశించిన ప్రదేశాలలో నిరసన తెలియచేసే హక్కు ప్రజలకు ఉందని, ఇందుకు విదేశాంగ విధానంతో నిమిత్తం లేదని సుప్రీంకోర్టు కూడా ఈ హక్కును కాపాడుతూ అనేక తీర్పులు ఇచ్చిందని మిహిర్ దేశాయ్ పేర్కొన్నారు. అయితే గాజా అనుకూల ప్రదర్శనకు అనుమతి ఇస్తే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని పోలీసు శాఖకు హెచ్చరికలు అందాయని కాబట్టి శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని ప్రభుత్వ న్యాయవాది వాదించారు.

---

ప్రాంత ప్రజల ఎంతో కాలం భరిస్తూ ఉండలేరని మాత్రం ముఖ్యమంత్రి హెచ్చరించాడు. ఐఎస్ఐ, మిలిటరీ ఇంటెలిజెన్స్ జోక్యంతో భద్రత పరిస్థితి దిగజారిపోతున్నదని కూడా ఆయన చెప్పాడు. ఈ ప్రాంత పోలీసులు ఉగ్రవాదు లను ఎప్పుడు బంధించినా ఐఎస్ఐ జోక్యం చేసుకుని విడిపిస్తున్నదని ఆరోపించాడు. ఖైబర్ ఫక్తుంఖ్వా ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పీటీఐ పరిపాలనలో ఉంది. ఈ ఒక్క ప్రాంతమే కాదు, ఇమ్రాన్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతి ప్రాంతానిది ఇదే సమస్య అని, వాటిని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తూ ఉంటుందని భారత అత్యున్నత నిఘా వ్యవస్థకు చెందిన ఒక అధికారి మన న్యూస్ చానల్‌లో వ్యాఖ్యానించారు కూడా. కేవలం ఆ పార్టీ నాయకులను పదవులను దించడానికే ఇలా చేస్తున్నారు. ఇలా ఉండగా, జైలులో ఉన్న ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్య పరిస్థితి దిగజారుతున్న దృష్ట్యా ఆయన సోదరి అంతర్జాతీయ కోర్టును ఆశ్రయించే పనిలో ఉన్నారు. ప్రస్తుతం పాకిస్తాన్‌లో నడుస్తున్నది ఆసిమ్ చట్టమని (మునీర్ ఆసీమ్, సర్వ సైన్యాధ్యక్షుడు) ఆమె ఆరోపించారు. ఈ తాజా పరిణామాలన్నీ చాలా అంశాలను ప్రపంచం ముందుకు తెచ్చాయని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రజా ప్రభుత్వాలకు, మిలటరీ ఇంటెలిజెన్స్‌కీ నడుమ పెరుగుతున్న విభేదాలకు ఆ పరిణామాలన్నీ నిదర్శనమని వారు అంటున్నారు. ఒక పక్క రాజకీయ అశాంతి, మరొక పక్క అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్న ఉగ్రవాద మూకలకు తోడు ఈ పరిస్థితులు కూడా తోడవుతున్నాయని విశ్లేషకుల అభిప్రాయం. కాబట్టి ఐఎస్ఐకి తన పర భేదం లేదు. ఎక్కడైనా చిచ్చు రేపుతుంది. జనాన్ని చంపుతూనే ఉంటుంది.



## మార్క్సిస్ట్ – ఇస్లామిస్ట్ సభ్యులకు మరణదండన

ముజాహుదీన్ ఇ ఖలక్ (ఎంఈకే) అనే ఒక ఇరాన్ ఉగ్రవాద సంస్థకు చెందిన ఇద్దరికి ఆ దేశం మరణదండన అమలు చేసింది. ఎంఈకే అనేది మార్క్సిస్ట్–ఇస్లామిస్ట్ శిబిరంలో భాగం. ఎంఈకేకి మరొక పేరు పీపుల్స్ ముజాహుదీన్. పౌరుల కోసం ఉద్దేశించిన మౌలిక వసతులను ధ్వంసం చేశారన్న ఆరోపణపై జూలై 27న ఆ ఇద్దరికి మరణదండన విధించారు. ఆ ఇద్దరి పేర్లు మెహిదీ హసానీ, బెహ్రూజీ ఎహసని ఇస్లాంలూ. ఈ ఇద్దరికి మరణదండన విధిస్తూ కింది కోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం కూడా ధ్రువీకరించింది. ఈ వార్తను మీజాన్ అనే పత్రిక వెలువరించింది. భగవంతుని వ్యతిరేకంగా యుద్ధం ప్రకటించినందుకు ఆ ఇద్దరికి కోర్టు మరణదండన విధించింది. మార్క్సిస్టు–ఇస్లామిస్ట్ సంస్థను 1960లో నాటి పాలకుడు షా మహమ్మద్ రెజా పహల్వీకి వ్యతిరేకంగా కొందరు విద్యార్థులు స్థాపించారు. 1979 నాటి ఇరాన్ విప్లవంలో కూడా ఈ సంస్థ అయతుల్లా రుహొల్లా ఖొమేనికి అనుకూలంగా పాల్గొన్నది.

## కథ

నిశ్శబ్దంలో ఊరంతా ఆదమరచి నిద్రపోతోంది. అమావాస్య కావడంతో, అక్కడొకటీ అక్కడొకటీ నక్షత్రాలు మాత్రం మిణుకు మిణుకుమంటూ చీకటిని పారదోలే ప్రయత్నం చేస్తున్నాయి.

ప్రభుత్వం పక్కా ఇళ్లు కట్టి ఎన్నాళ్లో అవలేదు. ఎక్కడికక్కడ పెచ్చులు ఊడిపోతూ, దీనంగా ఉన్నాయి.

అలాంటి ఓ ఇంట్లో, గౌరి పిల్లల మీద చెరో చెయ్యీ వేసి వెల్లకిలా పడుకుని, కిటికీ నుంచి కనబడుతున్న ఆకాశాన్ని చూస్తోంది.

'మావ ఇంకా రాలేదు. రాకపోడం తనకి కొత్త కాదు' కానీ సందేల జరిగింది పదే పదే గుర్తొచ్చి నిద్ర లేకుండా చేస్తోంది.

మావ..గంగులు మంచోడే. కష్టపడి సంపాదిస్తాడు. సంపాదించినది అట్టే కష్టపడకుండా ఏ రోజుదారోజే 'కల్లు దుకాణం కనకం' దగ్గర కరిగిస్తాడు.

చెప్పిచెప్పీ విసిగిపోయిన గౌరి, అతనినీ, అతని సంపాదననీ కల్లు దుకాణానికి వదిలేసి, పదిళ్లలో పని చేస్తూ, పిల్లలిద్దరినీ మున్సిపల్ బడిలో చదివిస్తూ, గుట్టుగా సంసారం లాక్కొస్తోంది.

పిల్లలిద్దరూ తల్లి కష్టాన్ని అర్థం చేసుకుని బుద్ధిగా చదువుకోవడం గౌరికి ఎనలేని సంతోషాన్ని, తృప్తినీ ఇస్తోంది.

'రోజులు ఈ మాత్రంగా గడచి, పిల్లలిద్దరూ బాగా సదువుకోని పైకొత్తే అంతే సాలు దేవుడా!' అనుకుంటూ నిబ్బరంగా ఉన్న గౌరికి ఉరుములేని పిడుగులా ఇప్పుడీ దురవస్థ.

'ఏటీ సంగతి?' ఆరా తీస్తే, తెల్సిన విషయానికి ఆమె గుండె నీరైపోయింది.

రెక్కాడితే కానీ, డొక్కాడని బతుకులు. ఆపైన



# మంచైతే ముప్పు

మీనాక్షి శ్రీనివాస్



మొగుడికున్న మాయదారి అలవాటు. అది తన ఒక్కదాని సమస్యే కాదు, కష్టం చేసుకు బ్రతికే సానామంది ఇళ్ళలో ఉన్న గొడవే.

ఏ మగాడూ కూలి డబ్బు పెళ్లాం దోసిట్లో పొయ్యడు. వాడి సంపాదన అంతా కల్లు దుకాణాలకే.

అయినా బాధపడకుండా ఎట్టానో నెట్టుకొచ్చేవాళ్లే ఎక్కువ.

కానీ ఈడికి ఏటుందని సెల్ ఫోన్లో అప్పులిచ్చారో, ఇప్పుడు ఆ అప్పు తీర్చమని ఇంటి మీద పడడం ఏటో! ఏటీ, అర్థంకాటం లేదు గౌరికి.

అసలు సెల్లు ఫోన్‌లో అప్పులీయడం ఏటో అర్థం అయి సావటం లేదు.

రాళ్లు కరిగేటంత దీనంగా కాళ్లావేళ్లా పడితే పది రూకలు అప్పు పుట్టని ఈ కాలంలో ఈ యిసిత్రం ఏటో! అప్పు సేసినోడినొదిలేసి ఇలా ఇంటి మీద పడడం ఏటో!

మొగుడు మొబైల్ లోన్ యాప్‌లో ఇరవైవేలు రుణం తీసుకున్నాడనీ, రెండు నెలలుగా దమ్మిడీ కట్టలేదనీ, ఇప్పుడు అసలూ, వడ్డీ కలిపి యాభైవేలు అయిందనీ, అప్పటికప్పుడు తీర్చకపోతే వల్లకాదని గొడవపెడితే ఇంటి కాగితాలు తమకిచ్చాడనీ, వెంటనే ఖాళీ చెయ్యమనీ ఇంటిమీదకొచ్చి అల్లరి పెట్టారు.

తల దాచుకుందుకు ఈ గూడుంది కనకే, మొగుడలా ఉన్నా, తిన్నా తినకపోయినా ఎట్టానో నెట్టుకొస్తోంది. ఇప్పుడు ఉన్న పళంగా ఇంట్లోంచి పొమ్మంటే, ఏటి దారి?

బగమంతుడా ఇప్పుడేటి సెయ్యాల?

అయినా ఇళ్లన్నీ బాంకి తనఖాలో ఉన్నాయి కదా, కాయితాలు యిళ్లకెట్టా ఇస్తాడు ఆ దొంగ సచ్చినోడు. ఆళ్లెట్టా తీసుకుంటారు?

ఏటో! ఎట్టాగో రోజులు నెట్టుకొస్తంటే, మద్దెలో ఈ గోలేంటో?' ఆలోచనలతోనే ఎప్పటికో నిద్రకొరిగింది గౌరి.

లిలిలి

"ఇదిగో! రేపటి లోగా ఆ అప్పు తీర్చకపోతే వాళ్లు నావే కాదు, మార్ఫింగ్ చేసి నీ న్యూడ్ ఫోటోలు కూడా నెట్ లోనూ, సోషల్ మీడియాలోనూ పెడతారు. ఇద్దరం సిగ్గుతో ఉరేసుకుని చావాలి.

ఏదో రకంగా తీర్చక తప్పదు. ఇంటిని అమ్మేద్దాం. బ్యాంక్ లోన్ పోగా వచ్చింది ఆ అప్పు తీర్చేద్దాం. నా మాట విను జానూ!" చాలా సేపటిగా అదే చెబుతున్నాడేమో, అసహనంగా అన్నాడు రవి.

"నీకసలు బుద్ధుందా! ఏమంత అవసరం వచ్చిందని అన్ని లక్షలు అప్పు చేసావ్? పైగా దాని కోసం ఆఫీస్ డబ్బు వాడేస్తావా! ఉద్యోగం పీకేసి, కేస్ పెట్టారా, అవన్నీ ఇప్పుడు చల్లగా చెబుతున్నావా! అసలు నీకు ఏం అవసరం వచ్చింది అన్ని లక్షలు అప్పు చేయడానికి? ముందు అది చెప్పు." కోపంతో భద్రకాళిలా ఊగిపోతోంది జాను.

"అరే! అదే మాట ఎన్నిసార్లు అంటావు? ఏదో పాపం అన్నీ వదిలేసుకు వచ్చావు. బాగా చూసుకుందాం, ఈ అరకొర సంపాదనతో ఎన్నాళ్లని, జాక్పాట్ కొట్టచ్చని ఆ బెట్టింగ్ కట్టాను. ఓడిపోయి, దానికోసం చేసిన అప్పు తీర్చాలని నిన్నడిగితే లేవన్నావ్. సర్లే నెమ్మదిగా తీర్చేయచ్చని, ఈజీగా వచ్చేస్తుంది కదా అని లోన్ యాప్ వాడాను.

వాళ్లు అంత తడిసి మోపెడయ్యేలా చేస్తారని కలగన్నానా?" నిర్లక్ష్యంగా అన్నాడు రవి.

"ఆ! ఇప్పుడు తీరిందిగా. గొప్పగా చూసుకోవడం కాదు, నే కొనుక్కున్న కొంప కూడా లేకుండా చేసేలా ఉన్నావు.

పైగా ఉద్యోగం పోయి ఇన్నాళ్లవుతుంటే, చల్లగా ఇప్పుడు చెబుతావా పీకల మీదకొచ్చాకా!

అయినా ఏ బాధ్యతా లేకుండా జులాయి వేషాలేసే నిన్ను ప్రేమ, ప్రేమ అంటూ పెళ్లాడడం నాదే తప్పు. నాకీ శాస్తి జరగాల్సినదే." ఒళ్లు తెలియని కోపంలో అరిచింది జానూ.

"నన్ను పెళ్లాడి నువ్వు తప్పు చేయడం కాదు, నీలాంటి రాక్షసిని చేసుకున్నందుకు నేను ఏడవాలి. నాకంటే ఈ కొంపా, డబ్బే ఎక్కువ అని తెలియక నిన్ను అడిగాను. ఇప్పుడు తెలిసిందిగా ఇంక నా చావు నే చస్తాను. ఉట్టి కట్టుకుని ఊరేగు." విసురుగా లేచాడు రవి.

"ఎక్కడికీ! ఆగు, ఏం చెయ్యాలో ఆలోచిద్దాం, ఇల్లు మాత్రం అమ్మను. ఈవేళ ఇల్లమ్ముతావు, రేపు నన్నే అమ్మేస్తావు. అసలు బెట్టింగ్ కట్టడం ఏమిటీ? కష్టపడి సంపాదించుకోవాలే కానీ ఇలా ఈజీ మనీ క్రేజ్ ఏమిటీ? కేరెక్టర్ లెస్" కసిగా అన్న మరుక్షణం జానూ రెండు చెంపలూ పేలిపోయాయి.

"యూ బిచ్! అంతమాట అంటావా! ఛ..వెధవ బతుకు, నా చావు నే ఛస్తా. నీ చావు నువ్ చావు." విసురుగా వెళ్లిపోయాడు రవి.

ఏడుస్తూ పడుకున్న జానూకు కాసేపటిలోనే ఒళ్లు తెలియని జ్వరం వచ్చేసింది.

చిన్నప్పటి నుండీ పద్ధతిగా పెరిగిన ఆమె ఇలాంటి వాడి వలలో ఎలా పడిందో! అదే కదా విధి విలాసం.

* * *

ఉదయం పిల్లలిద్దరూ లేచి, తాము తయారై బడికి వెడుతూ తల్లిని లేపారు.

'అయ్యయ్యో మొద్దు నిద్ర పోయానే' అనుకుంటూ ఆదరాబాదరా పిల్లలకింత రాత్రన్నంలో మజ్జిగ నీళ్లు పోసి కలిపి, నంజుకు చింత తొక్కేసి ఇచ్చి,

"అదేటిదమ్మా! పుటోలేటి? మీ పుటోలు ఆళ్ల దగ్గర ఎట్టుంటాయి?" అయోమ యంగా అడిగింది గౌరి.

"కర్మ! ఆ లోన్ యాప్‌లోకి వెళ్లీవెళ్లగానే, మన ఫోన్‌లో ఉన్న కాంటాక్ట్స్‌కు యాక్సెస్ అడుగుతుంది. తొందరలో వెనకా ముందూ ఆలోచించకుండా, చేతిలో పని కదా, నొక్కేస్తాం. దాంతో మనంతట మనమే మన జుట్టు తీసికెళ్లి వాళ్ల చేతిలో పెడతాం. జుట్టేమిటి నా తలకాయ్, మానం, మర్యాదా, సర్వస్వం వాళ్ల చేతుల్లో పెట్టినట్టే." కసిగా అంది.



తిన్నాకా బడికి పంపి తను పనిలోకెళ్ళింది.

'అయ్యయ్యో! తొమ్మిదవుతోంది. బ్యాంకి టైం అయిపోతోంది. ఆలీసానికి ఇప్పుడు ఏటంటందో! అసలికే ముక్కు మీదుంటది కోపం'.

"అమ్మా! "అంటూ తలుపు తోసింది. ఇల్లంతా ప్రశాంతంగా, ఏ అలికిడీ లేకుండా ఉంది.

'అదేటిదీ! ఈ పాటికి వంట గదిలో కిందా మీదా పడుతూండాలే!'

"అమ్మా!" మళ్లీ పిలిచింది.

"గౌరీ! " నీరసంగా వినబడింది మాట.

'అయ్యో తల్లీ! ఏటైందీ! ఇంకా నెగనేదా!' పడకగదిలోకి వెళ్లింది గౌరి.

"రాత్రి నుంచీ జ్వరం, లేవలేకపోతున్నా గౌరీ!' నీరసంగా అంది.

'అయ్యో! అయ్యగారేరి, మిమ్మల్నిలా ఒగ్గేసి ఆఫీస్ కెళ్లిపోయారా!' ఒంటి మీద చెయ్యేసి చూస్తూనే అదిరిపడింది.

"ఓలమ్మోలమ్మ అగ్గి నిప్పులా కాలిపోతుందే! అయ్యయ్యో, సెంపల మీద ఆ సారలేటీ! బుగ్గలు బూరెల్లా పొంగిపోయాయేటి! అయ్యగాని కొట్టాడా!' రోజూ తన్నులు తినే గౌరికి, చూడగానే అర్థమై పోయింది.

సిగ్గుతో తల తీసేసినట్లైంది జానూకు.

'అదేటమ్మా అయ్యగారికిగానీ తాగుడలవా టుందా!' అడగలేక అడిగింది గౌరి.

గౌరి అలా అడుగుతుంటే అప్పటిదాకా అణిచి పెట్టుకున్న దుఃఖం లావాలా పొంగింది.

'పెళ్లాన్ని కొట్టడానికి మొగాడికి తాగుడొక్కటే కాదు, సవాలక్ష కారణాలు. అందులోనూ సంపాదించే పెళ్లాముంటే, సంపాదన లేని...' ఆపై చెప్పలేక చేతుల్లో ముఖం దాచుకుని భోరుమంది.

'అదేటమ్మా! అయ్యగారి ఉద్యోగం..." ఆపై అడగలేకపోయింది.

"పోయింది. పీకేసారు. మొబైల్లో వస్తున్న లోన్ యాప్‌లలో సులువుగా దొరుకుతోంది కదాని.

ఇప్పుడవి తడిసి మోపుడయ్యేసరికి, తీర్చమని ఒత్తిడి చేస్తే ఆఫీస్ డబ్బు వాడేసాడు. వాళ్లూరు కుంటారా! ఉద్యోగం పీకేసారు.

చాలదన్నట్టు ఇప్పుడు ఆ యాప్ నిర్వాహకులు వెంటనే అప్పు తీర్చకపోతే మా ఇద్దరివీ న్యూడ్ ఫోటోలు సోషల్ మీడియాలో పెడతాం, మా కాంటాక్ట్‌లో ఉన్న అన్ని నంబర్లకీ పంపుతాం' అంటూ నిన్న రాత్రి మా ఫోన్స్‌కు ఆఖరి వార్నింగ్ ఇచ్చారు." జలజలా కంట నీరు కారిపోతుండగా అంది.

"అదేటిదమ్మా! పుటోలేటి? మీ పుటోలు ఆళ్ల దగ్గర ఎట్టుంటాయి?" అయోమ యంగా అడిగింది గౌరి.

"కర్మ! ఆ లోన్ యాప్‌లోకి వెళ్లీవెళ్లగానే, మన ఫోన్‌లో ఉన్న కాంటాక్ట్స్‌కు యాక్సెస్ అడుగుతుంది. తొందరలో వెనకా ముందూ ఆలోచించకుండా, చేతిలో పని కదా, నొక్కేస్తాం. దాంతో మనంతట మనమే మన జుట్టు తీసికెళ్లి వాళ్ల చేతిలో పెడతాం.

జుట్టేమిటి నా తలకాయ్, మానం, మర్యాదా, సర్వస్వం వాళ్ల చేతుల్లో పెట్టినట్టే." కసిగా అంది.

"పోనీ ఎట్టుకోనీండి, ఏటవుద్ది, మహా అయితే ఈళ్లు మాకు బాకీ పడ్డారు!' అంటారు అంతేగా!" ఊరడింపుగా అంది గౌరి.

ఒక్కసారిగా భోరుమంది జానూ.

"ఫోటోలంటే మామూలు ఫోటోలు కాదే. గుడ్డలూడదీసి పెడతారు. అది చావుతో సమానం. అందుకే కదా ఆ ఊబిలో దిగినవాళ్లు బయటపడలేక ప్రాణాలు వదిలేస్తున్నారు. అయినా! ఇద్దరం సంపాదించుకుంటున్నాం. చాలదా! ఖర్మ కాకపోతే! తాగుడే కాదు, మితి మీరితే ఏదైనా వ్యసనమే"మళ్లీ భోరుమంది.

'అయ్యయ్యో! అందుకే కాబోలు మా మావ సచ్చినోడు ఇంటి కాగితాలు వొవులుకో ఇచ్చేసి, ఆ అప్పు మాఫీ సెయ్యమంట.

ఐనా, వెంటబడి అప్పులిచ్చి, అలా రుబాబు సేయడాకి ఆల్లకి మనసెట్టా ఒప్పుద్దో!

మరేటి సెయ్యడం? ఏదోటి సేసి ఆ అప్పు తీర్చేయండమ్మా! నేకుంటే సిగ్గు పోద్ది." గాభరాగా అంది గౌరి.

"అదే కదా బాధ, ఒళ్లు పై తెలియకుండా అప్పు చేసింది వాళ్లు. ఇప్పుడు డబ్బుతో పాటు పోయేది మన పరువు. ఇంటిని అమ్మేద్దామని నిన్నంతా వేధించాడు, కాదనడంతో నన్ను కొట్టి వెళ్లిపోయాడు."

"ఇదంతా చేచేతులా చేసుకున్నదే. ప్రేమ... ప్రేమ అంటూ ఇంట్లో వాళ్లు వద్దంటున్నా వినకుండా పెళ్లి చేసుకున్నందుకు అనుభవిస్తున్నాను." ఆ క్షణంలో గౌరి పనమ్మాయి అని కానీ, తన బాధ పంచుకునే స్థాయి కానీ, తన కష్టాలను తీర్చే శక్తి కానీ ఆమెకు లేవనీ గుర్తు రాలేదు.

గౌరి తన బాధను పంచుకునే ఆత్మీయురాలిలా కనబడింది.

"అయ్యో తల్లీ! మిమ్మల్నీ ఆ పురుగే కుట్టిందా! నానింకా సదువూ, సందే లేక మా మావే అమాయ కంగా దాని పాల పడ్డాడనుకున్నా! రేతిరి, అప్పిచ్చి నోళ్లు మా ఇంటి మీద పడ్డారమ్మా!

ఈ దొంగ సచ్చినోడు డబ్బు లేదని, ఇంటి కాయితాలేవో ఇచ్చాడనీ, యెంటనే ఇల్లు కాళీ సేయమంటా ఒకటే అల్లరి పెట్టారమ్మా! రేతిరంతా కంటి మీద కునుకు లేదు తల్లీ!

అమ్మా! అసలికే మీరే కట్టంలో ఉన్నారు గానీ, మరి నాకు మీరు తప్ప ఎవులున్నారు?



అందుకే అడగతున్నా, ఇళ్లన్నీ బ్యాంకిల్లో లోన్లున్నై కదా, మరి ఆళ్లకెట్టా తాకట్టెడతాడు! అసలు సెల్లుద్దా!" అమాయకంగానూ, ఆశగానూ అడిగింది.

"శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలనీ' ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లలో చాలామటుక్కి అలా చేతులు మారిపోయినవే గౌరీ. కాగితాలు బ్యాంక్‌లోనే ఉంటాయి.

అటు బ్యాంక్ కిస్తా కట్టరు, ఇటు ఇళ్లనీ నిలుపుకోరు, ఇలా అప్పులు తీర్చడానికో, సొమ్ము కోసమో దొంగదారిలో అమ్మేస్తారు. వాటికి పత్రాలూ, గత్రా ఏం ఉండవు.

ఏమిటో! అప్పు తీర్చే తాహతు ఉందా, లేదా అని కూడా చూడకుండా అత్యధిక వడ్డీతో ఇలా లోన్ యాప్ అంటూ అప్పులిచ్చేయడం, తీర్చమని ఒత్తిడి తేవడం.

వాళ్లది వ్యాపారం, వీళ్లది వ్యామోహం.

సాంకేతికత మంచికి కంటే చెడుకే ఎక్కువ ఉపయోగపడుతోంది.

మరిప్పుడు ఏం చేస్తావు? అవునూ ఇల్లు నీ పేర్నుందా? మీ ఆయన పేర్న ఉందా!" కళ్లు తుడుచుకుంటూ అడిగింది తాత్కాలికంగా తన బాధ మరచిపోయి.

"నా పేర్నే! ఆడికేటుంది? తాడూ, బొంగరం లేవ్?" నిరసనగా అంది గౌరి.

"సరే! ముందు నాక్కాస్త కాఫీ కలిపియ్యి, నువ్వు కూడా తాగు.

ఈలోపల పోలీస్ ఇనస్పెక్టర్ ఒకరు తెలుసు, మా ఖాతాదారుడే.

బ్యాంకుకు ఫోన్ చేసి ఆయన నంబర్ తీసుకుని, మాట్లాడి, ఎక్కడ ఫిర్యాదు చేయాలో అడుగుతాను. కట్టుకున్నాకా తప్పదు కదా!" నీరసంగా అంది.

'ఏటో సదువునేక నాకూ తిప్పలే, సదూకుని, సంపాదిత్తా కూడా మీకూ తిప్పలే. అందుకే అన్నారు కాదేటి 'ఆడదై పుట్టే కన్నా, అడివిలో మానై పుడితే మంచిదని' గొణుక్కుంటూ వంటింట్లోకెళ్లింది గౌరి.

'ఏమిటో! ఉన్నదానితో సర్దుకు ప్రశాంతంగా బతకడం చేతగాక, అవసరమా, అనవసరమా అన్న యోచన లేకుండా పెరిగిపోతున్న వస్తు వ్యామోహం, వ్యసనాలు, అందిన చోటల్లా అప్పులూ, తీర్చలేక తిప్పలూ. బతికే ధైర్యం లేని వాళ్లు చావు దారి పడుతుంటే, కొందరు ఇంట్లో వాళ్లని చంపుతున్నారు.' తనలో తనే అనుకుంటూ బ్యాంకుకు ఫోన్ చేసింది.

మేనేజర్ ఇచ్చిన నంబర్ తీసుకుని, జ్వరం అనీ, తగ్గేదాకా రాలేననీ, మెయిల్ పెడతానని, ధన్య వాదాలు చెప్పి ఫోన్ పెట్టేసింది.

ఆ ఇనస్పెక్టర్ తను ఫలానా అని చెప్పగానే గుర్తుపట్టి బాగానే మాట్లాడాడు.

'ఈ మధ్య ఇలాంటి కేసులు ఎక్కువైపోయాయనీ, వాటిని సైబర్ క్రైం వాళ్లకు ఫిర్యాదు ఇవ్వాలని' చెప్పాడు.



**ఆ ఇనస్పెక్టర్ తను ఫలానా అని చెప్పగానే గుర్తుపట్టి బాగానే మాట్లాడాడు.'ఈ మధ్య ఇలాంటి కేసులు ఎక్కువైపోయాయనీ, వాటిని సైబర్ క్రైం వాళ్లకు ఫిర్యాదు ఇవ్వాలని' చెప్పాడు.'మన ఊళ్లో లేదు కనక, హెల్ప్ లైన్ కానీ, ఆన్ లైన్‌లో కానీ ఫిర్యాదు చేయండి' అంటూ వివరాలు ఇచ్చాడు.రవి ఆ రోజంతా ఇంటికి రాలేదు. మర్నాడు మధ్యాహ్నం అవుతుండగా కాళ్లీడ్చుకుంటూ వచ్చాడు.**

'మన ఊళ్లో లేదు కనక, హెల్ప్ లైన్ కానీ, ఆన్ లైన్‌లో కానీ ఫిర్యాదు చేయండి' అంటూ వివరాలు ఇచ్చాడు.

రవి ఆ రోజంతా ఇంటికి రాలేదు. మర్నాడు మధ్యాహ్నం అవుతుండగా కాళ్లీడ్చుకుంటూ వచ్చాడు.

* * *

గౌరి మావనీ, తన భర్తనీ కూర్చోబెట్టి ఆన్ లైన్‌లో ఫిర్యాదు నమోదు చేయించింది.

'సూక్ష్మ రుణాలంటూ, సింపుల్ ప్రాసెస్' అంటూ ఇచ్చే ఏ రుణాలయినా అది ఊబేననీ, డెట్ ట్రాప్ మాత్రమే కాదు డెత్ ట్రాప్ కూడా" అంటూ వాళ్లకు వివరంగా చెప్పిన ఆమె మాటలు అక్షర సత్యాలు.

అలాంటి తప్పు మరోసారి చెయ్యద్దు అని గట్టిగా చెప్పింది.

'తెలిసో తెలియకో ఇరుక్కుపోయాకా అప్పు చేసింది ఎవరైనా, ఆ ఫలితం, ప్రభావం మాత్రం మొత్తం కుటుంబం మీదనే పడుతుంది' అన్న విషయం మనసుకు నచ్చ చెప్పుకుంటూ, మేనేజర్‌తో మాట్లాడి రిపేర్స్, రిన్నొవేషన్ అన్నట్టుగా కొత్త రుణం తీసుకుని ఆ యాప్ లోన్ తనది మాత్రమే కాక గౌరిది కూడా మొత్తం కట్టేసి, విముక్తి కలిగించింది.

మొబైల్, సమాచార సాధనంగా మాత్రమే ఉపయోగించుకుంటే, అందం, ఆనందం.

అంతే కానీ మొబైల్ చేతిలో ఉంటే యావత్ ప్రపంచం చేతిలో ఉన్నట్టే అని మురిసి, భ్రమసి హెచ్చులకు పోతే పరిస్థితి ఇలాగే ఉంటుంది.

ప్రతీ దానికీ ప్రభుత్వాలనే బాధ్యులను చేయడం కూడా తప్పే, 'నిప్పు ముట్టుకుంటే కాలుతుంది' అని ఒకరు చెప్పక్కరలేదు కదా. ఓ పక్క లోన్ యాప్‌ల గురించి, కష్ట నష్టాల గురించి వార్తా కథనాలు కుప్ప తెప్పలుగా వస్తున్నా, లక్ష్య పెట్టక, అర్థం చేసుకోక అగ్నికి ఆకర్షితమయ్యే శలభాల్లా ఆ ఉచ్చులో పడడం ఎందుకూ, ఆత్మార్పణలెందుకు?

ఇప్పటికే ఎన్నో లోన్ యాప్‌లను ప్రభుత్వం నిషేధించినా, రోజురోజుకూ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటిని నిషేధించడం అలవి కాని పని.

'అప్పు కాదది ముంచెత్తే ముప్పు' వాటికి దూరంగా ఉండడం తక్షణ కర్తవ్యం', అంటూ ఎలుగెత్తి చాటుతూ, 'తమ కష్టం మరొకరు పడకుండా చేయాలనుకున్నారు ఆ 'రుణోపహతులు'.

వచ్చేవారం కథ..

**ఇరుగు ఇగరరాదు**

**- పి.వి.ఆర్. శివకుమార్**





# పత్రికలు, పుస్తకాలకు పెరిగిన ఆదరణ

దేశంలో పుస్తకాలను చదివేవారి సంఖ్య 65 శాతం వరకూ తగ్గిపోయిందని, ప్రింట్ మీడియా లేదా వార్తాపత్రికలకు కాలం చెల్లిందని జరుగుతున్న ప్రచారాల్లో ఏ మాత్రం వాస్తవం లేదని ఈ మధ్య కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి. టీవీ ఛానల్స్, వెబ్ పేపర్లు, డిజిటల్ మాధ్యమాలు పోటా పోటీగా పెరుగుతున్న మాట నిజమే కానీ, వాటివల్ల వార్తాపత్రికలకు వచ్చిన ఇబ్బందేమీ లేదని కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రచురణల విభాగం గత జూన్‌లో ఒక సమగ్ర అధ్యయనం ద్వారా వెల్లడించింది. ఈ సర్వేలో అనేక ఆశ్చర్యకర విశేషాలు వెల్లడయ్యాయి. దేశంలో వార్తాపత్రికల సంఖ్య పెరుగుతోందే తప్ప తగ్గడం లేదని, పాఠకుల సంఖ్య నిలకడగా సాగిపోతోందని ఈ సర్వేలో తేలడం చిన్న,



మధ్యతరహా వార్తాపత్రికలకు నిజంగా ఊపిరి తీసుకునే వార్తే. ఈ అధ్యయన ఫలితాలను కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక హ్యాండ్ బుక్ రూపంలో ప్రచురించింది.

వార్తాపత్రికలు, సమాచార సాధనాలు, పుస్తక ప్రచురణ వంటి విషయాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోవడానికి, విధానాలు రూపొందించడానికి ఉపయోగపడే ఈ హ్యాండ్‌బుక్‌లో సామాజిక ధోరణులు, పాఠకుల తీరుతెన్నులు, మార్కెటింగ్ పద్ధతులు, ఆదాయ వనరులు, అభివృద్ధి అవకాశాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పట్ల ప్రజలు, పార్టీల అభిప్రాయాలు కూడా ప్రతిఫలించాయి. ఉత్తరోత్రా ప్రభుత్వం తగిన విధానాలను రూపొందించడానికే కాక, వార్తా పత్రికలు తదితర సమాచార సాధనాలపై పెట్టు బడులు పెట్టే వారికి కూడా ఇది మార్గదర్శకంగా ఉంటుంది. ఇందులో గణాంకాలకు, అభిప్రాయాలకు, అవకాశాలకు కూడా అత్యధికంగా ప్రాధాన్యం ఇచ్చినందువల్ల ఈ హ్యాండ్‌బుక్‌లోని అంశాలన్నీ ఆచరణ యోగ్యంగానూ, ఆమోదయోగ్యంగానూ ఉంటాయని కేంద్ర మంత్రిత్వశాఖ అభిప్రాయ పడుతోంది.

**అభివృద్ధికి అవకాశాలు**

దేశంలో వార్తాపత్రికలు, ఇతర సమాచార సాధనాల సంఖ్య 2021 తర్వాత సుమారు 4.99 శాతం పెరిగిందని, ఈ రెండు మూడేళ్ల కాలంలో కొత్తగా 53 వేలకు పైగా చిన్నతరహా, మధ్యతరహా వార్తాపత్రికలు ప్రారంభమయ్యాయని అది తెలిపింది. ఇక యూట్యూబ్ ఛానల్స్, టీవీ ఛానల్స్ సంఖ్య కూడా దాదాపు 45 శాతం పెరిగినందువల్ల ఈ రెండు మూడేళ్ల కాలంలో 44 వేల మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు లభించాయని అది పేర్కొంది. సమాచార రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (పి.ఆర్.జి.ఐ) సంస్థలో నమోదైన సమాచార సాధనాలను బట్టి ఈ సర్వే దేశంలో మీడియా విషయంలో ఒక అంచనాకు వచ్చింది. 1957లో 5,932 ఉన్న సమాచార, ప్రసార సాధనాలు, పత్రికల సంఖ్య 2024-25 నాటికి 1,54,523కి పెరిగింది. అంటే, ఏడాదికి 4.99 శాతం చొప్పున ఇవి పెరగడమే తప్ప తగ్గడం లేదు. గ్రంథ ప్రచురణ కూడా బాగా అనుకూలంగానే పురోగతి చెందుతోంది. నిజానికి, 2020 ముందునాటి పరిస్థితితో పోలిస్తే ఆ తరువాత గ్రంథ ప్రచురణ కార్యకలాపాలు సుమారు 21 శాతం వృద్ధి చెందాయి. ప్రభుత్వాలు ప్రచురించే గ్రంథాల విక్రయాలు కూడా ఆరు శాతం కన్నా పెరిగినట్టు కేంద్ర ప్రభుత్వ ప్రచురణల విభాగం తన నివేదికలో ప్రకటించింది. బాల సాహిత్యం, దేశ చరిత్ర, స్వాతంత్ర్య పోరాటం, సైన్స్, పర్యావరణం, జీవిత కథలు, ఆత్మకథలకు దేశంలో బాగా డిమాండ్ ఉన్నట్టు ఈ సర్వేలో గుర్తించారు.

దేశవ్యాప్తంగా దాదాపు రెండేళ్ల పాటు లక్షలాది మందిని కలిసి, గ్రామాల్లో కూడా విస్తృతంగా పర్యటించి, ఎంతో పకడ్బందీగా జరిపిన సర్వేలో అనేక ఆశ్చర్యకరమైన విషయాలు వెల్లడయ్యాయి. దూరదర్శన్ ఉచితంగా ఇచ్చే డిష్‌లు ఇరవై ఏళ్ల క్రితం, అంటే 2004లో దేశవ్యాప్తంగా 33 మాత్రమే ఉండేవి. ఇప్పుడవి 381కి చేరుకున్నాయి. దీనివల్ల దేశంలోని మారుమూల ప్రాంతాలకు కూడా దూరదర్శన్ కార్యక్రమాలు చేరుతున్నాయి. 2025 మార్చి నాటికి 100 శాతం గ్రామాలకు దూరదర్శన్ కార్యక్రమాలే కాక ఆకాశవాణి కార్యక్రమాలు కూడా చేరుతున్నట్టు ఈ సర్వేలో వెల్లడయింది. ఇక 2000లో 198 ఉన్న ఆకాశవాణి కేంద్రాలు 2025 నాటికి 591కి చేరుకున్నట్టు కూడా అది తెలిపింది.

**మీడియా రంగంలో అగ్రగామి**

మొత్తం మీద ప్రచురణలు, సమాచార సాధనాలు, వార్తాపత్రికలు, డిజిటల్ పత్రికల సంఖ్య కొద్దో గొప్పో పెరగడమే తప్ప తగ్గడమంటూ లేదని ప్రచురణల విభాగం అధ్యయనంలో వెల్లడైంది. 2004 నుంచి 2025 వరకూ సుమారు 25 లక్షల మంది కొత్తగా ఈ ఆధునిక మీడియా రంగంలో ప్రవేశించారని,ఈ రంగం ప్రపంచంలోనే అగ్రగామి రంగంగా మారిందని అది తెలిపింది. ఈ రంగం వల్ల అనేక విధాలుగా 35,000 కోట్ల డాలర్ల ఆదాయం ఉత్పత్తి అవుతోందని, 2030 నాటికి ఇది ఒక ట్రిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశం కూడా ఉందని అతి తెలియజేసింది. పబ్లికేషన్స్ డివిజన్‌కు చెందిన నివేదికను కొద్ది రోజుల క్రితం ముంబైలో జరిగిన 'వేవ్' కార్యక్రమంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సహాయమంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ విడుదల చేశారు. జూలై 23న ఆయన లోక్‌సభలో మాట్లాడుతూ, 2014-15 వరకూ 1.25 లక్షల ప్రచురణలు నమోదు కాగా, 2024-25 నాటికి ఆ సంఖ్య 1.55 లక్షలకు పెరిగిందని తెలిపారు. దేశంలో ప్రచురణలు, పత్రికల రంగం ఎంతో చైతన్యవంతంగా, క్రియాశీలంగా పని చేస్తోందని, ఇటీవలి కాలంలో మీడియా రంగం అనేక విధాలుగా కొత్త పుంతలు తొక్కుతోందని కూడా ఆయన తెలిపారు. 2015 వరకూ 821గా ఉన్న ప్రైవేట్ శాటిలైట్ టీవీ ఛానల్స్ సంఖ్య 2025 నాటికి 908కి చేరుకుందని వెల్లడించారు. సమాచార సాధనాలకు పెరుగుతున్న ఆదరణను గమనించిన కేంద్ర ప్రభుత్వం దూరదర్శన్, ఆకాశవాణిలను ఆధునికం చేయడానికి, విస్తరించడానికి 'బ్రాడ్ కాస్టింగ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ నెట్‌వర్క్ డెవలప్‌మెంట్ (బి.ఐ.ఎన్.డి) పేరుతో ఒక కొత్త పథకానికి రూప కల్పన చేసింది. ఈ పథకం మీద 2026 వరకూ రూ.2539.61 కోట్లు ఖర్చు పెడుతోంది. మరో అయిదేళ్లకాలంలో ఇతర టీవీ ఛానల్స్, వార్తా పత్రికలు, డిజిటల్ పత్రికలతో సమానంగా దూర దర్శన్, ఆకాశవాణి కూడా ఆకాశమే హద్దుగా అభి వృద్ధి చెందబోతున్నట్టు డాక్టర్ మురుగన్ తెలిపారు. ప్రభుత్వ మీడియాకే కాక, ప్రైవేట్ మీడియాకు కూడా ఈ మంత్రిత్వ శాఖ సర్వే విశేషాలు ఒక శుభవార్తే.



**జి.రాజశుక**
సీనియర్ జర్నలిస్ట్

దశాబ్దాల తరబడి నిస్తేజంగా, నిస్సత్తువగా మారిపోయిన భారత క్రీడావ్యవస్థ సమూల ప్రక్షాళనకు నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం నడుం బిగించింది. పలు విప్లవాత్మక సంస్కరణలతో క్రీడావ్యవస్థలో ఉత్తేజాన్ని నింపడానికి జాతీయ క్రీడాపాలనా బిల్లును సిద్ధం చేసింది.




# క్రీడావ్యవస్థ ప్రక్షాళనకు బిల్లు...!

భారత క్రీడారంగంలో గత దశాబ్దకాలంగా విప్లవాత్మక నిర్ణయాలతో ఉత్తేజాన్ని నింపిన నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆశించిన ఫలితాలను సాధించ గలిగింది. కాగా, 2036 ఒలింపిక్స్ నిర్వహించా లంటే ముందుగా దేశ క్రీడావ్యవస్థ సమూల ప్రక్షాళన అనివార్యమని ప్రభుత్వం భావించింది. జాతీయ క్రీడా వ్యవస్థలో సంవత్సరాల తరబడి పేరుకుపోయిన వైకల్యాలు, మాలిన్యాన్ని తొలగించాలని కేంద్ర క్రీడామంత్రిత్వశాఖ నిర్ణయించింది. పట్టిపీడిస్తున్న ఈ రుగ్మతల నిర్మూలనకు, సరికొత్త శక్తిని నింపేందుకు పలు రకాల సంస్కరణలతో కూడిన జాతీయ క్రీడా పాలన బిల్లు అనివార్యమని ఆ శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెల్చి చెప్పారు. జాతీయ క్రీడాసమాఖ్యల పనితీరు మెరుగుపరచడం కోసమే బిల్లును తెచ్చినట్లు లోక్ సభలో ప్రకటించారు.

**ఏమిటీ...ఈ క్రీడాపాలనా బిల్లు....**

దేశంలో గల ఎన్నో రకాల క్రీడల అభివృద్ధి కోసం క్రీడా సంఘాలు ఏర్పాటయ్యాయి. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయుల్లోని వివిధ క్రీడల సంఘాలు, సమాఖ్యలు, గత ఏడున్నర దశాబ్దాలుగా కేంద్ర క్రీడామంత్రిత్వశాఖ నిధులతో జాతీయ ఒలింపిక్స్ సంఘం నేతృత్వంలో పనిచేస్తూ వచ్చాయి. అయితే..క్రీడల అభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి పాటుపడాల్సిన ఆ సంఘాలు, సమాఖ్యలు అవినీతి, ఆశ్రితపక్షపాతం, ముఠాతగాదాలతో కునారిల్లు తున్నాయి. ఏ క్రీడా సంఘాన్ని చూసినా ఏమున్నది గర్వకారణం అనుకొనే పరిస్థితులను సృష్టించాయి. దీనికితోడు అవి రాజకీయ నాయకుల జేబు సంస్థలుగా కూడా మారిపోడంతో నిత్యం వివాదాలు, కోర్టు తగాదాలతో క్రీడాప్రగతి కుంటుపడే ప్రమాదం దాపురించింది.

ఈ పరిస్థితిని నివారించాలంటే సమర్థవంతమైన క్రీడాపాలనా అవశ్యమని కేంద్రప్రభుత్వం భావించింది. క్రీడాపాలనలో పారదర్శకత, జవాబు దారీతనం తీసుకురావడమే లక్ష్యంగా 'జాతీయ క్రీడాపాలన బిల్లు'ను తీసుకువచ్చింది.

దేశంలోని క్రీడాసంఘాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురావడం కోసం జాతీయ క్రీడాబోర్డును ఏర్పాటు చేస్తారు. అపరిమిత, విశేష అధికారాలు కలిగిన ఈ బోర్డు నేతృత్వంలోనే జాతీయ క్రీడాసంఘాలన్నీ పనిచేయాల్సి ఉంటుంది. కేంద్ర క్రీడామంత్రిత్వశాఖ నుంచి నిధులు, గ్రాంట్లు అందాలంటే వివిధ క్రీడాసంఘాలు క్రీడాబోర్డు గుర్తింపు పొందడం తప్పని సరి.

**జాతీయక్రీడాబోర్డు లక్ష్యాలు...**

క్రీడాసంఘాల నేతల పదవీకాలం, వివాదాల పరిష్కారం కోసం క్రీడా ట్రిబ్యునల్ ఏర్పాటు, క్రీడాపాలనలో క్రీడాకారులనూ భాగస్వాములు చేయటం, క్రీడాసంఘాల ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడటం ఈ బిల్లులోని ప్రధాన అంశాలు. ఈ బిల్లు ప్రకారం, క్రీడాసంఘాల కార్యకలాపాలన్నీ సమాచార హక్కు చట్టం పరిధిలోకి రానున్నాయి. స్వతంత్ర వ్యవస్థతో వేలకోట్ల రూపాయలు ఆర్జిస్తున్న భారత క్రికెట్ నియంత్రణ మండలి సైతం జాతీయ క్రీడాబోర్డు పరిధిలోకి రానుంది.

మొత్తం 15 మంది సభ్యులతో జాతీయ క్రీడాబోర్డును ఏర్పాటు చేస్తారు. చైర్మన్ సహా మొత్తం బోర్డు సభ్యులను కేంద్రప్రభుత్వమే నియమించనుంది. ఇందులో విధిగా నలుగురు మహిళలు, ఇద్దరు అగ్రశ్రేణి క్రీడాకారులు ఉంటారు. కేబినెట్ కార్యదర్శి లేదా క్రీడాశాఖ కార్యదర్శి ఈ బోర్డుకు నేతృత్వం వహిస్తారు. భారత క్రీడాప్రాధికార సంస్థ డైరెక్టర్ జనరల్‌తో పాటు ఇద్దరు క్రీడాపాలకులకు కూడా బోర్డులో చోటు కల్పిస్తారు.

**ఎన్నికల వ్యవస్థలో సమూలమార్పులు..**

క్రీడాసంఘాల అధినేతలుగా కొందరే దశాబ్దాల పాటు కొనసాగే సంస్కృతికి ముగింపు పలకనున్నారు. జాతీయ క్రీడాబోర్డు సలహా మేరకు జాతీయ క్రీడాసంఘాల ఎన్నికల ప్యానెల్‌ను కేంద్రప్రభుత్వమే ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం విశ్రాంత సభ్యుడు, లేదా రాష్ట్ర ఎన్నికల సంఘం విశ్రాంత ప్రధాన అధికారులు ఈ ప్యానెల్‌లో సభ్యులుగా ఉండేలా చర్యలు తీసుకొంటారు.

ఈ బిల్లు ప్రకారం వివిధ క్రీడాసంఘాల కార్యవర్గ సభ్యుల పదవీకాలం గరిష్ఠంగా 12 సంవత్సరాలు ఉంటుంది. అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారులు వరుసగా మూడు పర్యాయాలు మాత్రమే ఎన్నికయ్యే అవకాశం ఉంటుంది. వయో పరిమితిని 70 సంవత్సరాలుగా నిర్ణయించారు. సంబంధిత క్రీడ అంతర్జాతీయ క్రీడా సంఘం నిబంధనలు అనుమతిస్తే 75 సంవత్సరాల వయసు వరకూ పదవీకాలం కొనసాగే అవకాశం ఉంది.

క్రీడాసంఘాలు, సమాఖ్యల వివాదాల పరిష్కారం కోసం నేషనల్ స్పోర్ట్స్ ట్రిబ్యునల్‌ను ముగ్గురు సభ్యులతో ఏర్పాటు చేస్తారు. సుప్రీకోర్టు సిట్టింగ్ లేదా మాజీ ప్రధాన న్యాయమూర్తి లేదా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ ట్రిబ్యునల్‌కు చైర్మన్‌గా ఉంటారు. సివిల్ కోర్టుకు ఉండే అధికారాలన్నీ ఈ ట్రిబ్యునల్‌కు ఉంటాయి.

కేంద్రప్రభుత్వం ముందు చూపుతో రూపొం దించిన ఈ క్రీడాపాలన బిల్లుతో భారత క్రీడావ్యవస్థ ప్రక్షాళన సమూలంగా జరుగుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.



కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

మన భారతీయ దేవాలయాలు, వాటిలోని శిల్పసంపద ప్రపంచాన్ని ఆశ్చర్య పరుస్తున్నదనీ, భారతీయుల సంస్కృతి, సంప్రదాయం, జీవనాలకు ఆటపట్టు దేవాలయమేనని బృహత్ ద్విసహస్రావ ధాని పద్మశ్రీ గ్రహీత మాడుగుల నాగఫణిశర్మ అన్నారు. ఏఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సప్తసింధు-2025 పేరిట హైదరాబాద్ టి-హబ్‌లో ఇటీవల అంతర్ కళాశాల విద్యార్థుల కోసం నిర్వహించిన ఆలయ నమూనాల రూపకల్పన పోటీలు-ప్రదర్శనకు ఆయన గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. మన కళలైన శిల్పం, చిత్రలేఖనం, సంగీతం, సాహిత్యం, నాట్యం అంతర్లీనంగా ఆధ్యాత్మికతత్వంతో ఉంటాయని, ఇవి లేకుండా భారతీయ విద్యలేవీ లేవని నాగఫణిశర్మ స్పష్టం చేశారు. ఎంతో ప్రాచీనమైన మన సంస్కృతిలో అడుగడుగునా సంప్రదాయం నిబిడీకృతమై ఉందన్నారు. ఇంత విశేషమైన, విలక్షణమైన కార్యక్రమంలో యువతకు భాగస్వామ్యం కల్పించడం గొప్ప పని అని కొనియాడారు.

# 'భారతీయతకు ఆటప

సప్తసింధు ఆలయ నమూనాల రూపకల్పన పోటీలలో పలు కళాశాలల నుంచి విద్యార్థి బృందాలు పాల్గొన్నాయి. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి సంస్థ (YTDA) సలహాదారు, సీనియర్ స్థపతి డాక్టర్ ఎస్ సుందరరాజన్, మంథా అసోసియేట్స్ ఎండీ రమేశ్ మంథా, సమతామూర్తి (ముచ్చింతల్) రామానుజుల విగ్రహ ప్రధాన స్థపతి డిఎన్వి ప్రసాద్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

కర్ణాటక రాష్ట్రం, శృంగేరి శ్రీ విద్యాశంకర ఆలయ నమూనాను రూపొందించిన జోగినపల్లి భాస్కర్ రావు (JBR) ఆర్కిటెక్చర్ కళాశాల విద్యార్థి బృందం మొదటి బహుమతిగా రూ.50 వేలు గెల్చుకుంది.

గుజరాత్ రాష్ట్రం మొతేరాలోని సూర్యదేవాలయం నమూనాను తయారు చేసిన శ్రీ వేంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విద్యార్థి బృందం రెండవ బహుమతిగా రూ.30 వేలు గెల్చుకుంది.

తెలంగాణలోని సుప్రసిద్ధ రామప్ప ఆలయ నమూనాను ప్రదర్శించిన హైదరాబాద్ జేఎన్ఎఫ్ఏయూ విద్యార్థి బృందం మూడవ బహుమతిగా రూ.20 వేలు గెల్చుకుంది.

బహుమతి ప్రదానం సందర్భంగా స్థపతి శ్రీ డిఎన్వి ప్రసాద్ మాట్లాడుతూ ఈ పోటీల్లో బహుమతులు పొందినవారు మాత్రమే గాక ఇందులో పాల్గొన్న విద్యార్థులందరూ విజేతలేనంటూ అందరినీ అభినందించారు. కేవలం కొలమానాల మేరకు విజేతలను నిర్ణయించడం జరిగింది తప్ప నిజానికి ఆలయ నమూనాల రూపకల్పనలో విద్యార్థులంతా అద్భుతమైన ప్రతిభను కనబరిచారని మెచ్చుకున్నారు. ఈ పోటీల్లో పాల్గొనడమే విద్యార్థులందరి విజయ మన్నారు. దేవాలయ నిర్మాణ శాస్త్రం లుప్తమైపోతున్న తరుణంలో సప్తసింధు కార్యక్రమం ద్వారా ఏఈ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయ మన్నారు. భారతీయ కళలు, శాస్త్రాలంటేనే చిన్నచూపు ఉన్న ఒకనాటి పరిస్థితులు గత పదేళ్ల కాలంలో మారాయన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుందరరాజన్ స్థపతి, రమేశ్ మంథాల ప్రత్యేకతలను సభకు తెలిపారు.

ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తెలంగాణ బీసీ కమిషన్ పూర్వ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తమ ప్రసంగంలో పురాతన భారతీయ ఆలయ వైభవాన్ని, శిల్పకళా సంపదను టీ-హబ్‌కు తీసుకువచ్చారని ప్రశంసించారు. దేవాలయాల ద్వారా నాటి శిల్పులు ప్రదర్శించిన



ప్రథమ బహుమతి
శ్రీ విద్యాశంకర దేవాలయం-శృంగేరి (కర్నాటక)



ద్వితీయ బహుమతి
శ్రీ సూర్య దేవాలయం-మొతేరా (గుజరాత్)



కళా నైపుణ్యాన్ని, భారతీయ కళలు, శాస్త్రాల విశిష్టతను తెలియజేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న ఆర్కిటెక్చర్ విద్యార్థులను అభినందించారు.

సోషల్ మీడియా ప్రముఖుడు సురేష్ కొచ్చాటిల్ ప్రసంగిస్తూ దేశంలోని వివిధ ఆలయాల సంప్రదాయాలు, ప్రత్యేకతలను వివరించారు. మన దేశంలోని ఆలయాలను సందర్శించేందుకు ఒక జీవితకాలం సరిపోదన్నారు. ఇస్లామిక్ విధ్వంసాలలో దెబ్బతిన్న హిందూ ఆలయాలను పునరుద్ధరిస్తున్న పురావస్తు శాస్త్రవేత్త కేకే మహ్మద్ తమ పూర్వికులు చేసిన పాపాలకు తాను ప్రాయశ్చిత్తం చేసుకుంటున్నానని చేసిన వ్యాఖ్యలను సురేశ్ గుర్తు చేశారు. హైదర్ అలీ, టిప్పు సుల్తాన్ హయాంలో జరిగిన ఆలయ విధ్వంసం, నేటి కాలంలో జరుగుతున్న ఆలయ భూముల కబ్జా గురించి అప్రమత్తం చేశారు.



ప్రసంగిస్తున్న నాగఫణి శర్మ

# ట్టు ఆలయం'



నమూనాలను వీక్షిస్తున్న సందర్శకులు

ఆలయాల పునరుద్ధరణ ఉద్యమకారిణి, విశ్వ హిందూ రక్షా పరిషత్ జాతీయ మహిళా అధ్యక్షురాలు యమునా పాఠక్ మాట్లాడుతూ అద్భుతమైన కట్టడాలతో విలసిల్లుతున్న మన భాగ్యనగర (హైదరాబాద్) చరిత్రను కేవలం 400 సంవత్సరాలకు పరిమితం చెయ్యడం సరికాదని, ఈ నగరానికి వేల ఏళ్ల ఘన చరిత్ర ఉన్నదని, అందుకు నిదర్శనంగా ఎన్నో ఆనవాళ్లు మనకు మిగిలి ఉన్నాయని చెప్పారు.

సామాజిక కార్యకర్త, పర్వతారోహకురాలు, ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హైస్కూల్ ప్రిన్సిపాల్ రేఖారావు మాట్లాడుతూ దేశంలో మన ఆలయాలలో శాస్త్రసాంకేతిక విజ్ఞానం సమ్మిళితమై ఉందన్నారు. తాను సందర్శించిన పలు ఆలయాల ప్రత్యేకతలను, ప్రత్యేకించి జమ్ము-కశ్మీర్ ప్రాంతంలోని మందిరాల సాంకేతిక విశేషాలు, ప్రత్యేకతలను తెలియజేశారు.

ఆధ్యాత్మిక ప్రవచకురాలు డాక్టర్ అనంతలక్ష్మి, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ సునీతా రెడ్డి, వ్యాపారవేత్త-సామాజిక కార్యకర్త అగ్నికాంత్ పాండే, కాలమిస్ట్-టీవీ ప్యానలిస్ట్ పేకేటి ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారతీయ ఆలయాల వైభవంపై చరిత్రకారుడు, రచయిత సురేంద్ర నాథ్ బొప్పరాజు ప్రదర్శించిన స్లయిడ్ షో విశేషంగా ఆకట్టు కుంది. భారతీయ దేవాలయాల్లోని సాంకేతిక, కళా నైపుణ్యాలను ఆనాటి శిల్పుల ప్రజ్ఞను ఇందులో వివరించారు.

కార్యక్రమ నిర్వాహకుడు, ఏఈ ఫౌండేషన్ డైరక్టర్ సంగీతా మిశ్రా మాట్లాడుతూ, తమ సంస్థ విద్యార్థులు, మహిళలు, భారతీయ వారసత్వ సంపద-సంస్కృతి పరిరక్షణ కోసం పనిచేస్తున్నా మన్నారు. ఆర్కిటెక్చర్ అంటే వంతెనలు, విమానాశ్రయాలు, భవనాలు వంటివాటిని నిర్మించడం మాత్రమే కాదని, భారతీయ నిర్మాణ రంగానికి వేల ఏళ్ల చరిత్ర ఉందన్నారు. ఆ వైభవాన్ని ముందుకు తెచ్చేందుకే విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించామన్నారు. విద్యార్థులు రూపొందించిన ఈ ఆలయ నమూనాలను 10 రోజుల పాటు టీ-హబ్‌లో ప్రదర్శిస్తారని తెలిపారు.

సప్తసింధు-2025 నిర్వహణలో తమకు తోడుగా నిలిచిన బృహత్, నెక్స్ వేవ్, వర్మ ఫౌండేషన్ సంస్థలకు నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు



తృతీయ బహుమతి
శ్రీ రామలింగేశ్వరాలయం- రామప్ప (తెలంగాణ)

(మరికొన్ని చిత్రాలు 51లో)

**జి. శ్రీనివాస కుమార్**
డిజిటల్ ఎడిటర్, జాగృతి




భక్తాగ్రేసరులు

# ముత్తుస్వామి దీక్షితార్



సంగీత త్రయంలో ఒకరు ముత్తుస్వామి దీక్షితార్. నాద బ్రహ్మోపాసకులు. ప్రతి ఉత్సవం, సంగీత కచేరీల ఆరంభంలో ఆలపించే గణేశ్ స్తుతి 'వాతాపి గణపతిం భజే..' కృతి కర్త. ఈ కీర్తనకు రాగం (హంసధ్వని) సృష్టికర్త వారి తండ్రి గారు రామస్వామి దీక్షితార్. ముత్తుస్వామి ఒకనాడు కాశీలో గురువు చిదంబరనాథ యోగితో గంగా స్నానానికి నదిలో దిగగా గాజులు గలగలలాడుతున్న రెండు చేతులు సంస్కృతంలో శ్రీరామ అని రాసి ఉన్న దివ్యవీణను బహూకరించాయట. 'గంగాదేవే దీనిని బహూకరించడం వల్ల ప్రసిద్ధ వైణికుడివే గాక వాగ్గేయకారుడివి అవుతావు' అని గురువు ఆశీర్వదించారు. ఒకసారి తిరువాయూర్‌లో అక్షయలింగేశ్వరాలయ దర్శనానికి వెళ్లినప్పుడు సమయం మించిపోవడంతో ఆలయ తలుపులు మూసివేశారు. స్వామి దర్శనానికి ఎంత బతిమిలాడినా అర్చకులు కరుణించక పోవడంతో 'అక్షయ లింగవిభో' అని కీర్తన ఆలపించేసరికి ఆలయ తలుపులు తెరచుకున్నాయట.

కథ

# తుంటరి కోతి



ఒక అడవిలో తుంటరి కోతి, జంతువులను ఆటపట్టిస్తూ ఇబ్బందులకు గురిచేస్తుండేది. దాని చేష్టలు రోజు రోజుకు ఎక్కువైపోతున్నాయి. పాముల వద్దకు వెళ్లి 'నీకు ఆహారం చూపిస్తాను' అని కప్పల గుంపు వద్దకు తీసుకెళ్లేది. పామును చూసి కప్పలు ప్రాణభయంతో పరుగులు పెడుతుంటే చూసి ఆనందించేది.

పాము పడుకుని ఉన్నప్పుడు చీమలను పెద్ద ఆకులో తీసుకుని వెళ్లి పాము పుట్టలో వదిలేసేది. చీమలు కుట్టి పాము విల విల్లాడుతూ పారిపోతుంటే అది చూసి కోతి ఆనందించేది. జింకలను అనవసరంగా భయపెట్టి పరుగులు పెట్టించేది. గాడిద కళ్లల్లో మట్టి కొట్టి హింసించేది.

ఆ కోతి అల్లరి చేష్టలకు విసిగిపోయిన మరో కోతి దానికి సరైన బుద్ధి చెప్పాలనుకుంది.

ఒకరోజు ఆ తుంటరి కోతి పిల్ల కనిపించకుండా పోయింది. ఎంత వెతికిన పిల్ల కోతి కనిపించకపోవటంతో అది తిండి, నిద్ర లేక నీరసించిపోసాగింది. అప్పుడు మంచి కోతి ఆ కోతి పిల్లను తీసుకుని వస్తుంది. పిల్లను చూసిన వెంటనే తల్లి కోతి ప్రేమతో గుండెలకు హత్తుకుని 'నీకు నా పిల్ల ఎక్కడ కనిపించింది?'

## పద్యం

బంగారు కుదువ బెట్టకు
సంగరమున బాఱిపోకు,సరసుడవైనన్
అంగడి వెచ్చము లాడకు
వెంగలితో జెలిమి వలదు వినరా సుమతీ

భావం : బంగారం తాకట్టు పెట్టవద్దు. యుద్ధంలో పారిపోవద్దు, మర్యాద తెలిసిన వాడవైతే దుకాణంలో సరకులను అరువుగా తీసుకోవద్దు. యుక్తాయుక్త జ్ఞానం లేనివానితో స్నేహం చేయవద్దు.

## శ్లోకం

సంగచ్ఛధ్వం సంవదధ్వం
సంవోమనాంసి జానతామ్
దేవాభాగం యథాపూర్వే
సంజానానా ఉపాసతే !!

భావం : మనమందరం కలసి నడుద్దాం. కలసి మాట్లాడుకుందాం. మనసులను ఒకటిగా చేసుకుందాం. మన పూర్వికులు ఇలా వ్యవహరిస్తూ తమ కర్తవ్యాలను నిర్వర్తించి, దేవతలుగా కీర్తిని అందుకున్నారు.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| క్యూబా | కింగ్‌స్టన్ |
| జమైకా | హవానా |
| కెనడా | బెర్లిన్ |
| జర్మనీ | ఏథెన్స్ |
| గ్రీస్ | ఒట్టావా |

జవాబులు : క్యూబా–హవానా, జమైకా–కింగ్‌స్టన్, కెనడా–ఒట్టావా, జర్మనీ–బెర్లిన్, గ్రీస్–ఏథెన్స్.

నిర్వహణ : నయనశ్రీ

## శాస్త్రవేత్తలు



## డాక్టర్ అదితి పంత్

మన దేశానికి చెందిన ప్రముఖ మహిళా శాస్త్రవేత్త. 1943 జూలై 5న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జన్మించారు. ఈమె సముద్రశాస్త్రంపై అనేక పరిశోధనలు చేస్తున్నారు. 1983లో అంటార్కిటికాను సందర్శించిన మొదటి మహిళగా గుర్తింపు పొందారు. ప్రస్తుతం అక్కడే సముద్ర, భూగర్భ శాస్త్రాల గురించి అధ్యయనం చేస్తున్నారు.

## జనరల్ నాలెడ్జ్

1. అమెరికా మొట్టమొదటి అధ్యక్షుడు ఎవరు?
2. కోణార్క్ సూర్యదేవాలయాన్ని నిర్మించినది ఎవరు?
3. 'నైటింగేల్ ఆఫ్ ఇండియా' అని ఎవరిని పిలుస్తారు?

జవాబులు: 1. జార్జ్ వాషింగ్టన్; 2. నరసింహదేవుడు; 3. సరోజినీ నాయుడు.



అని అడిగింది. 'నేనే దాచి పెట్టాను' అని సమాధానం ఇచ్చింది మంచి కోతి.

'అలా ఎందుకు చేశావు, నా పిల్ల కనిపించకపోవడంతో ఎంత భయపడ్డానో, ఆందోళన చెందానో తెలుసా?' అని కోపంతో అడిగింది.

'ఎదుటివారిని ఏడిపిస్తూ నువ్వు వినోదం పొందుతున్నావు కదా! మరి ఆ జంతువులు ఎంత బాధ, భయాందోళనలు చెందుతున్నాయో తెలుసా?' అని అర్థమయ్యేలా చెప్పింది.

దీంతో ఆ తుంటరి కోతికి బుద్ధి వచ్చింది. అప్పటి నుంచి సాటి జంతువులతో కలిసి మెలసి ఉండసాగింది. ★

## మెదడుకు మేత

చారెడు కుండలో
మానెడు పగడాలు,
నేను ఎవరిని?

జవాబు : దానిమ్మ పండు.

## మంచిమాట

ప్రశంసలకు మరీ ఎక్కువగా పొంగిపోవడమంటే.. విమర్శ నిన్ను అంత తీవ్రంగానూ బాధ పెట్టగలదని అర్థం.




# వారఫలాలు

04-10 ఆగస్ట్ 2025



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ఎంతోకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు తీరే సమయం. కొత్త కాంట్రాక్టులు లభిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు. అందరికీ మీ సలహాలు సంతృప్తినిస్తాయి. వ్యాపారులకు పెట్టుబడులతో పాటు లాభాలకు లోటురాదు. ఉద్యోగులు కొత్త బాధ్యతలను చేపడతారు. పరిశోధకులు, వైద్యులకు మరింత అనుకూలసమయం.. 4,5 తేదీల్లో దూరప్రయాణాలు. చికాకులు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

విద్యార్థులు, నిరుద్యోగులకు కొత్త అవకాశాలు. ప్రముఖుల నుంచి పిలుపు రావచ్చు. కాంట్రాక్టర్లకు శుభవార్తలు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆదాయం ఆశాజనకం. ఉద్యోగులకు ఏ బాధ్యత అప్పగించినా సమర్థత నిరూపించుకుంటారు. పారిశ్రామికవేత్తలు సంస్థలను వికేంద్రీకరిస్తారు. క్రీడాకారులు, కళాకారులకు ఆహ్వానాలు. 6,7 తేదీల్లో ఖర్చులు. శ్రీమహావిష్ణుధ్యానం మంచిది.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

సన్నిహితుల నుంచి ముఖ్య సమాచారం. రావలసిన డబ్బు అందుతాయి. ఆరోగ్యం గతం కంటే మెరుగు. ఉద్యోగులు విధి నిర్వహణలో మీ సేవలకు గుర్తింపు. వ్యాపారాలలో ఆశించిన విధంగా పెట్టుబడులు. రాజకీయవర్గాలకు సన్మానాలు, సత్కారాలు. రచయితలు, క్రీడాకారుల ఆశలు ఫలిస్తాయి. 8,9 తేదీలలో వృథా ఖర్చులు. ఇంటాబయటా సమస్యలు. పంచముఖ ఆంజనేయస్వామిని పూజించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ఇంటినిర్మాణాలు చేపట్టేందుకు ప్రణాళిక. సొమ్ము సకాలంలో అందుతుంది. కుటుంబంలో సంతోష కరమైన వాతావరణం. వేడుకలు, ధార్మిక కార్యక్రమాలు చేపడతారు. వ్యాపారాలలో మరింత లాభాల కోసం యత్నిస్తారు. విస్తరణలో విజయం సాధిస్తారు. ఉద్యోగాలలో కోరుకున్న కొత్త హోదాలు. పారిశ్రామికవేత్తలకు ఆహ్వానాలు. వైద్యులు, క్రీడాకారులకు శుభవర్త మానాలు. 9,10 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. శ్రీ శివ ప్రార్థన మంచిది.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

కాంట్రాక్టులు దక్కుతాయి వాహనాలు, భూములు కొనుగోలు. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడతారు. వివాహాది వేడుకలపై నిర్వహణపై దృష్టి. ఆరోగ్య సమస్యలు తీరతాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగాలలో సమస్యలు, ఒత్తిడులు తగ్గుతాయి. రాజకీయవేత్తలకు కొత్త అవకాశాలు. 5,6 తేదీలలో ఖర్చులు పెరుగుతాయి. అనారోగ్యం. శ్రీదక్షిణామూర్తి ప్రార్థన మంచిది.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

ఆర్థిక ఇబ్బందులు చాలావరకూ తీరతాయి. కుటుంబంలో ఆహ్లాదకరమైన వాతావరణం. కొత్త పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగాలలో కోరుకున్న మార్పులు. పైస్థాయి అధికారుల ప్రశంసలు. కళాకారులకు మంచి గుర్తింపు, రచయితలు, పరి శోధకులకు సత్కారాలు. 8,9 తేదీల్లో కుటుంబంలో చికాకులు. శ్రీవేంకటేశ్వరస్తుతి మంచిది.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

కార్యక్రమాలు నెమ్మదిగా సాగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు ఉంటాయి. దేవాలయ దర్శనాలు. రావలసిన సొమ్ము అందక మానసిక ఆందోళన. వ్యాపారాలలో కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులు కొంత శ్రమపడాల్సిన సమయం. పారిశ్రామికవేత్తలకు విదేశీ పర్యటనలలో మార్పులు. రచయితలు, వైద్యుల సేవలు గుర్తింపు. 9,10 తేదీలలో అనుకోని ప్రయాణాలు. దేవీస్తుతి మంచిది.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. దైవ దర్శనాలు. బంధువుల నుంచి శుభవార్తలు. ఇంటి నిర్మాణంలో పురోగతి. వ్యాపారులు సత్తా చాటుకుని లాభాల బాటలో. ఉద్యోగులకు విధి నిర్వహణలో అవాంతరాలు తొలగుతాయి. రాజకీయవేత్తలకు నూతనోత్సాహం. కళాకారులు, రచయితల సేవలకు గుర్తింపు. 7,8 తేదీల్లో ఖర్చులు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

స్నేహితులతో వివాదాల పరిష్కారం. వేడుకలు నిర్వహణపై కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. నిరుద్యోగులు ఊహించని ఉద్యోగాలు సాధిస్తారు. రావలసిన డబ్బు చేతికందు అవసరాలు తీరతాయి. వ్యాపారులు విస్తరణయత్నాలు ముమ్మరం చేస్తారు. క్రీడాకారులు, పరిశోధకుల శ్రమ ఫలిస్తుంది. 4,5 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శివపంచాక్షరి పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. ఆస్తి వివాదాలు తీరి కొంత లబ్ధి చేకూరుతుంది. రావలసిన బాకీలు వసూలు. చిన్ననాటి విషయాలు గుర్తుకువస్తాయి. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు . వ్యాపారులకు అనుకున్న లాభాలు. క్రీడాకారులు, పరిశోధకులు నైపుణ్యాన్ని చాటుకుంటారు. 8,9 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. ఒప్పందాలు వాయిదా వేస్తారు. అనారోగ్య సూచనలు. గణేశ్ స్తోత్రాలు పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ప్రముఖులతో పరిచయాలు కొంత ఊరట నిస్తుంది. వాహనాలు, స్థలాలు కొంటారు. విద్యార్థుల శ్రమ ఫలిస్తుంది. ఉద్యోగులు పైస్థాయి అధికారుల ప్రశంసలు అందుకుంటారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు ఉత్సాహవంతంగా ఉంటుంది. రచయితల యత్నాలు సఫలం. 7,8 తేదీల్లో వృథా ఖర్చులు. ఆరోగ్యసమస్యలు. తులసీదాస శ్రీగణేశ స్తుతి చేయండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

కుటుంబంలోని అందర్నీ మెప్పించి నిర్ణయాలు తీసుకుంటారు. వ్యాపారాలలో లాభాల బాటలో సాగుతారు. నూతన పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగాలలో బాధ్యతలు కొంత తగ్గి ఉపశమనం పొందుతారు. రాజకీయవేత్తలు, కళాకారులకు ఆహ్వానాలు అందుతాయి. క్రీడాకారుల ఆశలు నెరవేరతాయి. 5,6 తేదీల్లో వృథా ఖర్చులు. వ్యయ ప్రయాసలు. దూరప్రయాణాలు. శ్రీ నృసింహధ్యానం మంచిది.

# పదరసం-525

## ఆధారాలు

**అడ్డం**

1. పండ్లు రుచి చూచి ఇచ్చిన రామభక్తురాలు (3)
3. జంధ్యాల పాపయ్య శాస్త్రి కలం పేరు (4)
7. సముద్రం (3)
8. క్షీరసాగర మథనంలో కవ్వమైన పర్వతం (3)
10. జింక, లేడి (3)
12. చెయ్యి (2)
13. గుర్రం (3)
14. సంవత్సరం... (2)
15. చంద్రుడు, రాజు.. అటు నుంచి (2)
18. దేశంలో పెద్ద నది (2)
19. వస్త్రం (2)
20. ప్రసవం (3)
22. కెరటాలు... అలలు (4)
25. ఒక రాశి.... కుదుతుంది (2)
27. దుఃఖం, విచారం (2)
29. రుతువులు ఎన్ని? (2)
30. కార్చిచ్చు (4)
32. సత్యం (2)
33. పుత్రిక (3)
34. శరీరం (2)
35. ఇక వద్దు (2)
36. సంతోషం, సంపద (2)

**నిలువు**

2. చార్‌ధామ్‌లో ఒకటి...రేగు చెట్టు (3)
3. కోలాహలం, అలజడి (4)
4. రక్తం (3)
5. సంపన్నులు (4)
6. రహస్య/భూమార్గం (3)
9. వెల, భూమి (2)
10. పరమశివుడే (3)
11. రాజమహిషి.. కింద నుంచి (2)
14. సంసారాన్ని దీనితో పోలుస్తారు (3)
16. మరునాడు (2)
17. పచ్చిది కాదు... ఫలం (2)
18. గాంధారి కళ్లకు కట్టుకున్నవి (3)
19. పొలాలు (2)
21. అంగదుడి పినతల్లి (2)
23. అంతర్జాతీయ బహుమతి పొందిన పాలగుమ్మి కథ (4)
24. తెర, పరదా (4)
25. రథం (2)
26. కృష్ణాగ్రజుడి ఆయుధం (2)
28. కొలమానం, ఏనుగు (2)
29. లక్ష్యం, ఉద్దేశ్యం (3)
30. వితరణశీలురు (3)
31. కన్ను (3)

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | ■ | 3 | 4 | | 5 | ■ | 6 |
| ■ | | ■ | 7 | | | ■ | 8 | 9 | |
| 10 | | 11 | ■ | 12 | | ■ | 13 | | |
| | ■ | | ■ | | ■ | 14 | | ■ | ■ |
| 15 | 16 | ■ | 17 | ■ | 18 | | ■ | 19 | |
| ■ | 20 | 21 | | ■ | 22 | | 23 | | ■ |
| 24 | ■ | | ■ | 25 | | ■ | | ■ | 26 |
| 27 | 28 | ■ | 29 | | ■ | 30 | | 31 | |
| 32 | | ■ | | ■ | ■ | 33 | | | ■ |
| | ■ | 34 | | ■ | 35 | | ■ | 36 | |

### పదరసం - 524 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 వ | 2 రూ | ధి | 3 ని | ■ | 4 బా | వి | ■ | 5 దీ | పం 6 |
| ■ | పా | ■ | 7 పే | 8 మ | న | ■ | 9 తి | వి | చ |
| ■ | యి | ■ | 10 ద | న్ను | ■ | 11 క | న్నె | ■ | దా |
| 12 హ్ | ■ | 13 ఆ | న | ■ | 14 ప | చ్చ | ■ | 15 దా | ర |
| లా | ■ | లు | ■ | 16 గో | ■ | 17 పం | 18 ది | రి | ■ |
| 19 హ | ను | మ | ■ | 20 దా | 21 వా | ■ | తి | ■ | 22 దు |
| లం | ■ | గ | ■ | 23 వ | ర్త | 24 కం | ■ | 25 బు | గ్గి |
| ■ | 26 ప | లు | ■ | రి | ■ | 27 ద | ర్భ | ■ | రా |
| 28 రా | సి | ■ | 29 చే | ■ | 30 పై | కం | ■ | 31 శి | ల |
| 32 కు | డి | ■ | 33 వ | గ | రు | ■ | 34 త | ల్పం | ■ |

సినిమా



ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన 'హరిహర వీరమల్లు' సినిమా జులై 24న జనం ముందుకు వచ్చింది. ఇప్పటికే పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన ఈ సినిమా ఎట్టకేలకు విడుదలైందని అభిమానులు ఆనందపడ్డారు. సాధారణ జనం ఈ సినిమాలోని గ్రాఫిక్స్ ఆశించిన స్థాయిలో లేవని పెదవి విరిచారు. సమయాభావం వల్ల అనుకున్న రీతితో ద్వితీయార్థంలోని సన్నివేశాలను తీర్చదిద్దలేదని వివరణ ఇచ్చిన చిత్ర బృందం రెండు రోజులకే మెరుగైన విజువల్స్‌తో వాటిని సరిచేసింది. ఇప్పుడీ సినిమా చూసిన వారు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# హైందవ ధర్మ రక్షకుడి కథ 'హరిహర వీరమల్లు'

ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ఛావా' సినిమా విడుదలై, విజయపథంలో సాగినప్పుడు సోషల్ మీడియాలో కమ్యూనిస్టులు, హిందూ వ్యతిరేకులు తమ అక్కసునంతా వెళ్లగక్కారు. వారంతా ఇప్పుడు కూడా 'హరిహర వీరమల్లు' పై విష ప్రచారాన్ని మొదలు పెట్టారు. చరిత్రకు మసిపూసి మారేడుకాయ చేశారని, ఔరంగజేబును క్రూరుడిగా చూపించడం కోసమే 'హరిహర వీరమల్లు' తీశారని శోకాలు పెడుతున్నారు. ఇంతకూ 'హరిహర వీరమల్లు' లో ఏముంది!?

సినిమా ప్రారంభంలోనే ఇదో కల్పిత గాథ అని మేకర్స్ స్పష్టం చేశారు. 17వ శతాబ్దం నేపథ్యంలో ఈ సినిమా సాగుతుంది. కృష్ణానదిలో కొట్టుకు పోతున్న ఓ పసికందుకు గ్రద్ద తన రెక్కలతో నీడనిచ్చి, ఆ బిడ్డ సురక్షితంగా గట్టుకు చేరేలా చేస్తుంది. అక్కడి ప్రజలు ఆ బిడ్డను శివాలయంలోని పూజారికి అప్ప గిస్తారు. హరిహరుల ఆశీస్సులు పొందిన ఈ బిడ్డకు హరిహర వీరమల్లు అని నామకరణం చేస్తాడు పూజారి. అక్కడే పెరిగి పెద్దయిన ఈ కుర్రాడు అక్రమార్కుల పట్ల సింహస్వప్నంగా మారతాడు. కొల్లూరులో దొరికే వజ్రాలను బ్రిటీషర్స్ తమ దేశానికి తరలిస్తుంటే అడ్డుకుంటాడు. అలానే నిజాం నవాబు సామంతులు బీద ప్రజలను హింసిస్తుంటే వారితో పోరాడతాడు. వీరమల్లు ధైర్య సాహసాలకు మురిసిపోయిన చిన్న దొర... నిజాం నవాబును ఎదుర్కోవడానికి అతన్ని పావుగా వాడుకోవాలని చూస్తాడు. ఆ తర్వాత నిజాం నవాబు సైతం వీరమల్లుతో ఓ ఒప్పందం పెట్టుకుని మొఘల్ చక్రవర్తి సింహాసనం మీద ఉన్న కోహినూర్ వజ్రాన్ని తెచ్చి ఇవ్వమని కోరతాడు. కోహినూర్‌ను తిరిగి మన ప్రాంతానికి తీసుకు వస్తే ఆత్మగౌరవం దక్కుతుందని భావించిన వీరమల్లు అందుకు అంగీకరిస్తాడు.

హిందువుగా జీవించాలంటే జిజియా పన్ను కట్టాలంటూ ఈ దేశ ప్రజలను పీడిస్తున్న క్రూర ఔరంగజేబుతో ఢీ కొట్టడానికి వీరమల్లు సిద్ధపడతాడు. ఢిల్లీ ప్రయాణంలో ఎదురైన అవాంతరాలను అధిగమించి... మొఘల్ సామ్రాజ్యపు నడిబొడ్డుపై కాలు పెట్టడంతో 'హరిహర వీరమల్లు' మొదటి భాగానికి శుభం కార్డు పడుతుంది. అయితే హరిహర వీరమల్లు ఢిల్లీ ప్రయాణం వెనుక అసలు కథ వేరే ఉంటుంది. హిందూ ధర్మాన్ని కాలరాయాలనే తలంపుతో వేదాంత పండితులను, ధర్మ పరిరక్షకులను ఔరంగజేబు మూకలు చెరబట్టి ఢిల్లీకి తరలిస్తాయి. వారిని విడిపించడం నిజానికి వీరమల్లు అసలు కర్తవ్యం. ఆ విషయంలో అతను ఎలా విజయాన్ని సాధించడన్నది రెండో భాగంలో చూడాల్సి ఉంటుంది.

ఈ అంశమే హిందుత్వ వ్యతిరేకులకు కంటగింపుగా మారింది. జనసేన పార్టీ పెట్టిన కొత్తలో తమతో చేతులు కలిపిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు బీజేపీ పంచన చేరడం, హిందుత్వ విధానాన్ని భుజానికెత్తుకోవడాన్ని వారు సహించలేకపోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా ఇతర రాష్ట్రాలలోనూ ధర్మ ప్రచారం చేయడం వారికి కంటగింపుగా ఉంది. 'హరిహర వీరమల్లు' సినిమా రాబిన్ హుడ్ తరహాలో పెద్దలను దోచుకుని, లేనివారికి పెట్టే కథే అయితే వారికి ఇబ్బంది ఉండకపోను. కానీ ఇందులో వీరమల్లుది... హిందూ కంటకుడైన ఔరంగజేబు మదమణిచే పాత్ర. సాధారణ ముస్లింలకు సాయం చేస్తూనే, వారి ఆశీస్సులు తీసుకుని ముందుకు సాగే పాత్ర. ఇదే సమయంలో హిందు ధర్మం గొప్పతనాన్ని వెండితెరపై ఆవిష్కరించారు. ఔరంగజేబు మతోన్మా దాన్ని ప్రేక్షకుడి కళ్లకు కట్టినట్టు చూపించారు. దీన్ని వారు తట్టుకోలేకుండా ఉన్నారు. హరిహర వీరమల్లు అనే చారిత్రక పురుషుడి జీవితాన్ని తప్పుగా వెండితెరపై చూపించారని, అతని సమయంలో చార్మినార్ లేదని వాపోతున్నారు. దర్శక నిర్మాతలు 'వీరమల్లు కల్పిత పాత్ర' అని, 'అప్పటి కాలమాన పరిస్థితుల్లో ఈ యోధుడు ఎలా స్పందించాడు, ఎలా వ్యవహరించాడు అనేదే తాము తెర మీద చూపించాం' అని స్పష్టం చేసిన తర్వాత కూడా ఇలా వంకలు పెట్టడం చూస్తే నవ్వు వస్తుంది. పైకి చెప్పుకోలేని ఏదో బాధతో సదరు కమ్యూనిస్టులు, హిందు వ్యతిరేకులు బాధపడుతున్నారనే విషయం అర్థమౌతుంది.

సినిమా విషయానికి వస్తే... దాదాపు నాలుగైదేళ్ల పాటు దీని నిర్మాణం సాగింది. ఇది మొదలైన తర్వాత రెండుసార్లు కొవిడ్ వచ్చింది. దాన్ని తట్టుకుని ముందుకు వెళుతున్న సమయంలో ఎన్నికలు రావడం, పవన్ కళ్యాణ్ ప్రచారంలో బిజీ కావడంతో సినిమా షూటింగ్ ఆగిపోయింది. దాంతో దర్శకుడు క్రిష్ సైతం ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నారు. తప్పని పరిస్థితుల్లో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మాత ఎ. ఎం. రత్నం కొడుకు జ్యోతికృష్ణ భుజానికెత్తుకున్నారు. పవన్ డిప్యూటీ సీఎం అయిన తర్వాత, తన బాబాయ్ ఎ. దయాకరరావు సహకారంతో ఎట్టకేలకు దీన్ని పూర్తి చేసి జనం ముందుకు తీసుకొచ్చారు. సినిమాను రెండు భాగాలుగా తీసుకు రావాలనుకోవడంతో కొన్ని మార్పులు చేర్పులు జరిగాయి. దాంతో ముందు అనుకున్న కథ కాస్త అటూ ఇటూ వెళ్లి ఉండొచ్చు. అయితే ఈ తరానికి అప్పటి మొఘల్ చక్రవర్తుల దారుణ మారణకాండను తెలియచెప్పాలని చేసిన ప్రయత్నాన్ని అభినందించాలి. ఈ సినిమా ఇవాళ ఈ స్థాయిలో ఉండటానికి పవన్ కళ్యాణ్ అంకిత భావంతో పాటు కీరవాణి అసాధారణ ప్రతిభ కూడా కారణం. తన నేపథ్య సంగీతంలో 'హరిహర వీరమల్లు'ను ఆయన మరోస్థాయికి తీసుకెళ్లారు. టెక్నికల్‌గా సినిమా పూర్తి స్థాయిలో గొప్పగా లేకపోయినా... చూసిన వారిని నిరుత్సాహపర్చదని చెప్పొచ్చు.

– **అరుణ**, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్



శ్రీ విద్యాశంకర దేవాలయం-శృంగేరి



శ్రీ వడక్కునాథన్ దేవాలయం-కేరళ




అయోధ్య రామ మందిరం




జోగులాంబ దేవాలయం - అలంపూర్





ఎల్లోరాగుహలు శివ మందిరం




చెన్నకేశవ దేవాలయం - బేలూరు





బృహదీశ్వరాలయం-తంజావూరు, తమిళనాడు



మీనాక్షి దేవాలయం - మధురై

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 41


# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.300/-



వెల : ₹.100/-



వెల : ₹.400/-



వెల : ₹.200/-



వెల : ₹.150/-



వెల : ₹.499/-



వెల : ₹.140/-



వెల : ₹.250/-


వెల : ₹.300/-



వెల : ₹.100/-



వెల : ₹.499/-



వెల:₹.49/-



వెల :₹.450/-



వెల : ₹.499/-



వెల : ₹.125/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!
సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138
వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722.

Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyd-01